# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

13.11.2025 గురువారం Thursday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 140 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789




## భారత్‌కు మద్దతుగా ఇజ్రాయిల్

- ఢిల్లీ పేలుడు ఘటనపై అవసరమైన సాయం చేస్తామన్న ప్రధాని నెతన్యాహు

02



## స్టార్టప్‌లు పెట్టేవారికి ప్రోత్సాహం

- యువత కొత్త ఆలోచనలతో రావాలి
- మంత్రి శ్రీధర్‌బాబు పిలుపు

02

## పార్లమెంటరీ స్థాయీ కమిటీ సమావేశం

ఎర్రకోట పేలుళ్లపై చర్చకు తిరస్కరణ



02



## మేడారంలో మంత్రుల పర్యటన

- పనులను పర్యవేక్షించిన మంత్రులు
- భక్తులకు ఇబ్బంది లేకుండా సకాలంలో పూర్తికి చర్యలు

**ములుగు, నవంబర్ 12:** మేడారంలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పదికోట్ల మంది భక్తులు వచ్చినా దర్శనానికి ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని తెలిపారు. మేడారంలో తెలంగాణ మంత్రులు పర్యటించారు. బుధవారం మంత్రులు పొంగులేటి, సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్

మిగతా 2 లో

## కాళేశ్వరంపై విచారణ జనవరికి వాయిదా

2 లో

### శాస్త్రీయ, సాంకేతిక విధానంలో కాళేశ్వరం

# పునరుద్ధరణ

సరి చేసేందుకు ప్రభుత్వం చర్యలు

20 రోజుల్లో పనులు ప్రారంభం

- సీడబ్ల్యూసీ, సీసీడబ్ల్యూపీఆర్‌ఎస్ పర్యవేక్షణ
- నివేదికల ఆధారంగా ముందుకు వెళ్తాం
- మరమ్మతు ఖర్చుల బాధ్యత కాంట్రాక్టర్లదే!
- సచివాలయంలో అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష




"తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణ, సాంకేతిక సమీక్షలు వేగవంతం అవుతున్నాయి. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ బారేజీలు, మేడిగడ్డ, అన్నారం, సుందిల్లా పై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. ఈ క్రమంలో నీటివనరుల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు."

**హైదరాబాద్, నవంబర్ 12:** కాళేశ్వరం పునరుద్ధరణపై శాస్త్రీయ విధానంలో చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. అయితే ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కసరత్తు జరుగుతోందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పునరుద్ధరణకు శాస్త్రీయ, సాంకేతిక విధానంలో కసరత్తు జరుగుతోందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఆనకట్టల పునరుద్ధరణ సహా నీటిపారుదలశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై

మిగతా 2 లో



## నటుడు నాగార్జునపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నా

లెంపలు వేసుకున్న కొండా సురేఖ

02



## వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం

రాష్ట్రవ్యాప్తంగా 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్

- రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు
- రవాణాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్ష

02

## వేములవాడలో దర్శనాలు నిలిపివేత

02



## బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందే

- ఇరు పార్టీల పాలనలో నల్లగొండకు అన్యాయం
- కృష్ణాజలాలు అందించడంలో రెండు ప్రభుత్వాలు విఫలం
- ఆస్పత్రిలో కనీస వసతులు కల్పించలేక పోయారు
- జాగృతి జనం బాటలో కవిత ఘాటు విమర్శలు

03





## పేలుళ్లతో బీజేపీకి ఏం సంబంధం!

మెదక్ ఎంపీ రఘునందన్

03



## ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి ప్రధాని మోదీ

- ఢిల్లీ పేలుడు బాధితులకు పరామర్శ
- బాధితులతో నేరుగా మాట్లాడిన ప్రధాని
- ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో ఆరా

ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం పరామర్శించారు. రెండ్రోజుల భూటాన్ పర్యటన ముగించుకుని వచ్చిన ప్రధాని ఆ వెంటనే లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి వెళ్లారు. బాధితులతో నేరుగా మాట్లాడి త్వరగా కోలుకోవాలని అభిలషించారు.

3



## ఆత్మాహుతి దాడిలో మరో కారు

గుర్తించిన కారు కోసం గాలింపు

4

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# శాస్త్రీయ, సాంకేతిక విధానంలో కాళేశ్వరం పునరుద్ధరణ

మొదటి పేజీ తరువాయి

ఉన్నతాధికారులు, ఇంజనీర్లతో మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. బిఆర్ఎస్ హయాంలో భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. మేడిగడ్డ ఆనకట్ట దెబ్బతినడానికి.. అన్నారం, సుందిళ్ల ఆనకట్టలో లీకేజీలకు గల కారణాలు, వైఫల్యాలను విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, జ్యుడీషియల్ కమిషన్ నివేదికలు పేర్కొన్నాయని తెలిపారు. డిజైన్లు – నిర్మాణం – నిర్వహణలో లోపాలు, సరైన నమూనా అధ్యయనాలు లేకపోవడాన్ని ఎన్డీఎస్ఏ నివేదిక ప్రధానంగా ప్రస్తావించిందని.. ఆర్థికపరమైన అవకతవకలు, ప్రణాళికాలోపాలను జ్యుడీషియల్ కమిషన్ పేర్కొందని తెలిపారు. అవకతవకలు, నిర్లక్ష్యం వహించినందుకు కొందరు అధికారులు, ఏజెన్సీలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫారసు చేసిందని మంత్రి పేర్కొన్నారు. రాజకీయపరంగా, ఇంజనీర్ల స్థాయిలోనూ లోపాలు ఉన్నాయన్న మంత్రి.. ఆనకట్టలను సాంకేతిక విధానంలో సరిచేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సీడీఓ లోపాలను కూడా విచారణ సంస్థలు ఎత్తిచూపినందున నైపుణ్యం కలిగిన సాంకేతిక సంస్థలు, కన్సల్టెంట్ల సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కన్సల్టెన్సీ సేవల కోసం పలు సంస్థలు ముందుకొచ్చాయని, 3 తుదిదశకు అర్హత సాధించాయన్న మంత్రి.. ఐఐటీ లాంటి సంస్థలతో



కలిసి పనిచేసే వాటికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సీడబ్ల్యూపీఆర్ఎస్ అవసరమైన పరీక్షలు చేస్తోందని, వరద ఉధృతి తగ్గిన వెంటనే మరో 15, 20 రోజుల్లో జియోఫిజికల్, హైడ్రాలిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.

## వేములవాడలో దర్శనాలు నిలిపివేత



**వేములవాడ, నవంబర్ 12:** ఆలయ విస్తరణ పనులు కొనసాగుతుండడంతో వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో భక్తుల దర్శనాలను నిలిపివేశారు. ఆలయ అధికారులు ముందస్తు ప్రకటన లేకుండా దర్శనాలు నిలిపివేయడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయం ఎదుట స్వామివారి దర్శనం కోసం బుధవారం తెల్లవారుజామున భ క్తులు నిరీక్షించారు. ఆలయ ప్రధాన గేటుకు కూడా అధికారులు తాళం వేయడంతో భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన గేటు నుంచి ఆలయం లోపలికి వెళ్లకుండా అడ్డంగా రేకులు ఏర్పాటు చేశారు అధికారులు. ఈ నేపథ్యంలో భక్తులు ఆలయం ఎదుట ఆందోళనకు దిగారు. అయితే, రాజన్న ఆలయం ఎదుట ప్రచార రథంపై స్వామివారి దర్శనం కల్పించారు. ఎల్ఈడీ తెరపై స్వామివారి దర్శనం భక్తులకు కల్పించేలా ఏర్పాట్లు చేశారు. ఆలయ విస్తరణలో భాగంగా ఇప్పటికే భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనాలు కల్పిస్తున్నారు రాజరాజేశ్వరస్వామి స్వామి ఆలయ అధికారులు. ఎంతో దూరం నుంచి వచ్చి స్వామివారికి మొక్కు చెల్లిందమని వస్తే ఆలయ అధికారులు ఇలా చేయడం భావ్యం కాదని భక్తులు మండిపడుతున్నారు. ఇంత చలిలోనూ స్వామివారి దర్శనం కోసం వేచి చూస్తున్నామని.. అయినా అధికారులు కనికరించడం లేదని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పాడి కౌశిక్ రెడ్డిపై పోలీస్ కేసు

**హైదరాబాద్, నవంబర్12 :** హైదరాబాద్ మధురానగర్ పీఎస్‌లో పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం ఎన్నికల సందర్భంగా యూసఫ్‌గూడ వద్ద కౌశిక్ రెడ్డి హల్చల్ చేశారు. తన అనుచరులతో కలిసి మహమ్మద్ ఫంక్షన్ హాల్లోకి కౌశిక్ రెడ్డి దూసుకెళ్లారు. పోలీసులు వద్దని చెప్పినా వినకుండా కౌశిక్ రెడ్డి లోపలికి నెట్టుకెళ్లారు. దీంతో ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారంటూ కౌశిక్ పై కేసు నమోదయింది. ట్రేస్ పాస్‌తో పాటు న్యూసెన్స్ కేసును కూడా మధురానగర్ పోలీసులు నమోదు చేశారు.

## కాళేశ్వరంపై విచారణ జనవరికి వాయిదా

**హైదరాబాద్, నవంబర్ 12:** కాళేశ్వరం కమిషన్‌పై విచారణను హైకోర్టు జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు మరో 3 వారాలు గడువు ఇచ్చింది. కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు, స్మితా సబర్వాల్, ఎస్కే జోషికి 3 వారాల గడువు ఇచ్చిన ఉన్నత న్యాయస్థానం.. అప్పటివరకు మధ్యంతర ఉత్తర్వులు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాళేశ్వరం కమిషన్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని గతంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇకపోతే ఈ వ్యవహారంలో ప్రభుత్వం సిబిఐ విచారణకు ఆదేశించింది. అయితే ఇంతవరకు సిబిఐ రంగంలోకి దిగలేదు. దీనిపై ఇటీవలే సిఎం రేవంత్ రెడ్డి కూడా విమర్శలు సంధించారు.

## నటుడు నాగార్జునపై వ్యాఖ్యలు
## వెనక్కి తీసుకుంటున్నా

**లెంపలు వేసుకున్న కొండా సురేఖ**

**హైదరాబాద్, నవంబర్ 12:** ప్రముఖ నటుడు నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలను మంత్రి కొండా సురేఖ వెనక్కి తీసుకున్నారు. తాను చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానన్నారు. ఈ మేరకు ఆమె ఓ పోస్టు పెట్టారు. నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు–ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా అని పేర్కొన్నారు. అయితే ఈ వ్యవహారంలో ఇప్పటికే నాగార్జున పరువనష్టం కేసు వేశారు.

## ఢిల్లీ పేలుడు ఘటనపై ఇజ్రాయిల్ బాసట



**న్యూఢిల్లీ, నవంబర్ 12:** ఢిల్లీ కారు బాంబ్ బ్లాస్ట్ దేశాన్ని మరోసారి కలవరపెట్టిన సందర్భంగా ఇజ్రాయిల్ భారత్‌కు మద్దతు తెలిపింది. ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ ఈ ఘటనపై స్పందించారు. బాధిత కుటుంబాలకు తన సంతాపాన్ని తెలియజేశారు. ' మా ప్రియమైన మిత్రుడు నరేంద్రమోడీకి, భారతదేశంలో ధైర్యవంతులైన ప్రజలకు.. నేను, ఇజ్రాయిల్ ప్రజలు, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. ఈ విషాద సమయంలో ఇజ్రాయిల్ మీతో బలంగా నిలుస్తుంది' అని ఎక్స్‌లో ట్వీట్ చేశారు. భారత్, ఇజ్రాయిల్ పురాతనమైన నాగరికతలు అయినప్పటికీ, అవి ఒకే రకమైన కఠిన పరీక్ష అయిన ఉగ్రవాదంతో బాధపడుతున్నాయి, రెండు దేశాలు ఉగ్రవాదానికి ఎప్పటికీ లొంగిపోవని నెతన్యాహూ అన్నారు. భారత్, ఇజ్రాయిల్ శాశ్వత సత్యాలపై నిలబడే పురాతన నాగరికతలు, దాడులు మన నగరాలను తాకవచ్చు కానీ, మన ఆత్మలను ఎప్పటికీ కదిలించలేవు, మన దేశాలు వెలుగులు మన శత్రువుల చీకటిని అధిగమిస్తాయి అని ఆయన అన్నారు. ఈ దాడిలో పాకిస్తాన్ ఉగ్ర సంస్థ జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ఢిల్లీ మాత్రమే కాకుండా గురుగ్రామ్, ఫరీదాబాద్ వంటి ఢిల్లీ చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో కూడా దాడులు చేయాలని ఈ ఉగ్ర డాక్టర్లు ఎ÷–లాన్ చేశారు. ఆత్మాహుతికి పాల్పడిన వ్యక్తిని డాక్టర్ ఉమర్ నబీ అని భావిస్తున్నారు. ఇప్పటికే మరో ముగ్గురు డాక్టర్లు షహీన్ సయీద్, ముజ్మిల్ షకీల్ గనాలే, అదీల్ రాథర్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. నెతన్యాహుకు ముందు ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి గిడియన్ సార్ కూడా భారత్ దేశానికి సంఘీభావం తెలిపారు. ఢిల్లీ కారు బాంబ్ బ్లాస్ట్‌లో చనిపోయిన అమాయక బాధిత కుటుంబాలకు ఇజ్రాయిల్ తరుపున సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కాంక్షించారు. భారతదేశంలో ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ కూడా ఈ దాడిని 'హృదయ విదారకమైంది'గా అభివర్ణించారు.

## వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం

**రాష్ట్రవ్యాప్తంగా 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్**
**రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు**
**రవాణాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్ష**



**హైదరాబాద్,నవంబర్12:** వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయిలో 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్, రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో రవాణాశాఖ ఉన్నతాధికారుల తో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా నిరంతరం ఉండేలా ఎ÷–లాన్ ఆఫ్ యాక్షన్ చేపడుతున్నట్లు వివరించారు. అందులోభాగంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించడానికి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్, పెనాల్టీతో పాటు ఆయా వాహనాలను స్వాధీనం చేసుకుంటామని వివరించారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు వివిధ ప్రాంతాల నుంచి సమాచారం అందుతుందని చెప్పారు. శాండ్, ÷÷–ల యాష్, స్టోన్, బిల్డింగ్ మెటీరియల్స్ తరలించే వాహనాలను ప్రత్యేకంగా తనిఖీలు చేపడతామన్నారు. అందుకోసం డీటీసీ, ఎంవీఐ, ఏఎంవీఐలతో కూడిన బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అయితే ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు, వ్యవసాయ ట్రాక్టర్ల వారిని వేధించవద్దని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పొన్నం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఫిట్‌నెస్ గడువు ముగిసిన వాహనాలు, ఓవర్ స్పీడ్ వాహనాలతోపాటు సీసీ బస్సులు సీజ్ చేయాలని స్పష్టం చేశారు. జేటీసీ, డీటీసీలు ప్రతి వారం రెండుసార్లు అంతర్రాష్ట్ర సీసీ బస్సులను తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. టిప్పర్లు, ట్రాలీలు టార్పాలిన్‌తో కప్పకుండా వస్తే చర్యలు తీసుకోవాలన్నారు. గత వారం చేవెళ్ల ప్రమాదం తర్వాత 2,576 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వాటిలో 352 లారీలు, 43 బస్సులు ఉన్నాయని వివరించారు. ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్లు వేగవంతం చేయాలని.. సిబ్బందికి శిక్షణ బాట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలకు ఉపాధి అవకాశాల కోసం మహిళా ఆటోలకు అనుమతులు మంజూరు చేయాలని మంత్రులను ఆదేశించారు. రోడ్ సేఫ్టీ మంత్ సందర్భంగా అవగాహన కార్యక్రమాలు, వ్యాస రచన పోటీలు, చిల్డ్రన్ అవేర్‌నెస్ పార్క్‌ల వద్ద చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు.

## పార్లమెంటరీ స్థాయీ కమిటీ సమావేశం

**ఎర్రకోట పేలుళ్లపై చర్చకు తిరస్కరణ**

**న్యూఢిల్లీ, నవంబర్ 12:** ఎర్రకోట సమీపంలో పేలుడు అంశం బుధవారం జరిగిన హోం వ్యవహారాలపై పార్లమెంటరీ స్థాయీ కమిటీ సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. అయితే దీనిపై చర్చించేందుకు చైర్‌పర్సన్ నిరాకరించారు. విశ్వసనీయ వర్గాల కథనం ప్రకారం, ఢిల్లీ పేలుడు ఘటనలో 12 మంది మృతి చెందిన అంశాన్ని లేవనెత్తేందుకు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ ఒకరు ప్రయత్నించారు. ఇంటెలిజెన్స్ వైఫల్యంపై ఆందోళన వ్యక్తం చేసారు. అయితే అంశంపై చర్చ చేపట్టేందుకు కమిటీ చైర్‌పర్సన్ రాధా మోహన్ దాస్ నిరాకరించారు. దీనిపై సుమోటో ప్రకటన చేసేందుకు కూడా నిరాకరించారు. విపత్తు నిర్వహణ ఎజెండాపై పార్లమెంటరీ కమిటీ బుధవారంనాడు సమావేశమైంది. దీనిపై తమ అభిప్రాయాలు చెప్పేందుకు హోం మంత్రిత్వ శాఖ, నేషనల్ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజిమెంట్ , నేషనల్ డిజాస్టర్ రెస్పాన్ ఫోర్స్, ÷ర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ క్యాంప్, హోం గార్డ్స్ డీజీలు హాజరయ్యారు.

## ఢిల్లీ పేలుళ్ల వెనక జైషే మహ్మద్ ప్రమేయం

**న్యూఢిల్లీ,నవంబర్12 :** ఢిల్లీలో బాంబు పేలుడు ఘటనతో యావద్దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ దాడి వెనుక పాక్ ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్టు వెల్లడవుతుండటంతో మరోసారి జైషే ఉగ్రవాది మసూద్ అజార్ పేరు తెరపైకి వచ్చింది. ఐఎస్ఐ నిధులతో ఉగ్రవాదాన్ని నడిపిస్తున్న అజార్‌కు 26/11 ముంబై దాడుల నుంచి తాజాగా ఢిల్లీ బ్లాస్ట్ వరకూ ప్రమేయం ఉందని నిఘా సంస్థలు బలంగా నమ్ముతున్నాయి. పాక్ గడ్డపై అజార్ లేదని ఆ దేశం బుకాయిస్తున్నప్పటికీ ఇస్లామాబాద్ అండదండలతో అతను స్వేచ్ఛగా పాక్ గడ్డపై ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్నాడు. ఇప్పుడు ఎర్రకోట వద్ద జరిగిన 10/11 బ్లాస్ట్‌లో ఆయన ప్రమేయంపై మరోసారి అనుమానాలు బలపడుతున్నాయి. తాజాగా ఢిల్లీ పేలుళ్ల ఘటనలో పలువురిని అరెస్టు చేయడంతో జైషే ప్రమేయం మరోసారి బయటకు వచ్చింది. జైషే లింక్స్‌పై ఇటీవల ఫరీదాబాద్‌లో అరెస్టయిన మెడికల్ కాలేజీ డాక్టర్ షహీన్ సయీద్ ఇండియాలో జమాత్ ఉల్–మోయినాత్ యూనిట్ చీఫ్‌గా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది.

## స్టార్టప్‌లు పెట్టేవారికి ప్రోత్సాహం

**యువత కొత్త ఆలోచనలతో రావాలి • మంత్రి శ్రీధర్‌బాబు పిలుపు**



**హైదరాబాద్, నవంబర్ 12:** యువత సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలని మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని అన్నారు. ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. రాయదుర్గం టీ హబ్‌లో నిర్వహించిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సాహసాలు చేసినప్పుడే విజయం దక్కుతుందని పేర్కొన్నారు. ఉన్నత స్థానానికి చేరుకోవాలనే లక్ష్యం పెట్టుకుని ఆ దిశగా కష్టపడాలన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కొత్త విధానం తెచ్చినట్లు వివరించారు. వీటి ద్వారా స్వం శక్తులుగా ఎదగాలన్నారు. అంకుర పరిశ్రమలు రూ.వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలి. స్టార్టప్‌లకు సాయం చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. ఇతర దేశాల్లోని అవకాశాల కోసం చూడవద్దు. ఇతర దేశాలు మనపై ఆధారపడే స్థితిక మనం ఎదగాలని శ్రీధర్‌బాబు అన్నారు.



## మేడారంలో మంత్రుల పర్యటన

**పనులను పర్యవేక్షించిన మంత్రులు**

**భక్తులకు ఇబ్బంది లేకుండా సకాలంలో పూర్తికి చర్యలు**

**ములుగు, నవంబర్ 12:** మేడారంలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పదికోట్ల మంది భక్తులు వచ్చినా దర్శనానికి ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని తెలిపారు. మేడారంలో తెలంగాణ మంత్రులు పర్యటించారు. బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ మేడారం చేరుకుని... అక్కడి పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆపై వనదేవతలను దర్శించుకున్నారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. ఆదివాసీల మనోభావాలను గౌరవిస్తూ పనులు చేస్తున్నామని... ఆదివాసీ పూజారుల ఆలోచనతోనే పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. గతంలో మేడారంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాక మేడారం అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని.. దీనిపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలిసి ప్రధాన మంత్రిని నరేంద్ర మోడీని ఒప్పించాలని మంత్రి సీతక్క కోరారు. మేడారం మహాజాతర నాటికి పనులు పూర్తవుతాయని.. జాతర నాటికి పనులు పూర్తి చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. మేడారం అంటే తమ బంధం, భక్తి, భావోద్వేగం, బాధ్యత అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. మేడారంలో పది తరాలకు సరిపడ అభివృద్ధి చేస్తామన్నారు. దీక్షతో, బాధ్యతతో జాతరనాటికి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దేవుడిపై రాజకీయాలు చేయొద్దని హితవుపలికారు. గతంలో వేసిన షెడ్లను తొలగించి పక్కకు పెట్టామన్నారు. మేడారంలో ఎలాంటి ప్రతిమలు లేకపోయినా కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారన్నారు. సమ్మక్క – సారలమ్మ ఆదివాసీల అస్థిత్వానికి సంకేతమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం 13 నవంబర్ 2025 కరీంనగర్


# బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందే

- ఇరు పార్టీల పాలనలో నల్లగొండకు అన్యాయం
- కృష్ణాజలాలు అందించడంలో రెండు ప్రభుత్వాలు విఫలం
- ఆస్పత్రిలో కనీస వసతులు కల్పించలేక పోయారు
- జాగృతి జనం బాటలో కవిత ఘాటు విమర్శలు



**నల్లగొండ, నవంబర్ 12:** తెలంగాణ వచ్చాక కూడా నల్ల గొండ జిల్లాకు కృష్ణా జలాలు అందలేదని నల్లగొండ జి ల్లా కేంద్రంలో కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నల్లగొండ జిల్లాకు సాగునీరు అందించడంలో విఫలం అయ్యాయి. ప్రభుత్వాలను అడిగేందుకు, నిలదీసేందుకే జాగృతి జనం బాట చేపట్టా మన్నారు. జాగృతి జనం బాట'లో భాగంగా నల్లగొండ జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో తన ఫ్లెక్సీలను తొలగించడంపై స్పందించారు. ఫ్లెక్సీలు తొలగించడానికి కవిత తప్పు పట్టారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పెద్ద మంత్రి అనుకున్నా అని విమర్శించారు. ప్రజా సమస్యలు ప్రస్తావిస్తే.. ఫ్లెక్సీలు తొలగిస్తారా? అం టూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను తాను ప్రస్తావిస్తున్నా అని, చేతనైతే ప్రభుత్వం సమస్యలను త్వర గా పరిష్కరించాలన్నారు. నల్లగొండకు కల్వకుంట్ల కవిత రానున్న నేపథ్యంలో ఆమె అభిమానులు కటౌట్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కటౌట్‌లు, ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించింది? 'సుంకిశాల లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎస్ఎల్‌బీసీ ఘటనపై విచారణ జరగాలి. నాగార్జునసాగర్ ఎడమ కాలువను రాష్ట్ర ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకోవాలి. కృష్ణా జలాలను నల్లగొండకు తీసుకురాకపోతే.. భూ నిర్వసితులతో ముఖ్య మంత్రి ఇల్లు ముట్టడిస్తాం' అని అన్నారు. 'బీఆర్ఎస్‌ను తిట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయినా కూడా కాంగ్రెస్ అదే నిర్లక్ష్యం చేస్తుంది. సీఎం ఆదేశాలను కలెక్టర్‌లు పట్టించుకోవడం లేదు. మా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఎపిడ్యూరల్ మెడిసీన్ అందివ్వకపోవడం బాధ అనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎపిడ్యూరల్ మెడిసీన్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూములను స్వాధీనం చేసుకోవాలి. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఎప్పుడు అందుబాటులోకి తీసుకువస్తారో సీఎం చెప్పాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని కవిత విమర్శించారు.గత 12 ఏళ్లలో పూర్తి స్థాయిలో జిల్లాకు కృష్ణా జలాలు అందాయో లేదో ఆలోచించాలని అన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట అనలేదని.. ప్రాజెక్టుల పరిశీలనలో తాము వెళ్తే నిర్వాసితులు కన్నీరు పెడుతున్నారన్నారు. ఇదేనా బంగారు తెలంగాణ అని ప్రశ్నించారు. నల్గొండ జీజీహెచ్ మెటర్నిటీ వార్డులో కనీస వసతులు లేవన్నారు. ఐసీయూలో ఒక్కో బెడ్‌కు ఇద్దరిని పడుకోబెడుతున్నారని తెలిపారు. ప్రసవ సమయంలో ఇచ్చే ఎపిడ్యూరల్ మందు లేకపోవడం బాధాకరమని కవిత అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఎప్పుడు పూర్తి అవుతుందని ప్రశ్నించారు. భూదాన్ భూములు ఎందుకు వెనక్కి తీసుకోలేదని నిలదీశారు. నాగార్జున సాగర్ రైట్ బ్యాంక్ ఏపీ చేతిలో ఉందని.. లెఫ్ట్ బ్యాంక్ పూర్తిగా సెంట్రల్ చేతులో పెట్టారన్నారు. సామాజిక తెలంగాణ రావాల్సి ఉందని... అందుకోసం తెలంగాణ జాగృతి పోరాడుతుందని స్పష్టం చేశారు. 20 శాతం తేమ ఉన్నా పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులు పెడుతోన్న నిబంధనలను సడలించాలన్నారు. కాగా.. నల్గొండ పట్టణంలో పర్యటించిన కవిత.. .జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అయితే కవిత పర్యటన నేపథ్యంలో నల్గొండలో హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను జాగృతి నాయకులు ఏర్పాటు చేశారు. కానీ రాత్రికి రాత్రే హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు తొలగించారు. దీనిపై కవిత స్పందిస్తూ.. నల్గొండలో కోమటిరెడ్డికి తనకు పంచాయతీ లేదని.. కానీ తన ఫ్లెక్సీలు తొలగించారని మండిపడ్డారు. అరెస్టు చేసిన జాగృతి నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై స్పందించేందుకు నల్గొండ వచ్చానని... పాలిటిక్స్ చేసేటప్పుడు గట్టి వాళ్లనే జాగృతి పోటీలో నిలబెడుతోందని అన్నారు. జాగృతి నాయకులతో పెట్టుకున్నోళ్లు బాగుపడలేదని కవిత వ్యాఖ్యలు చేశారు.

# హైదరాబాద్‌లో పోలీసుల తనిఖీలు

- రద్దీ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సోదాలు
- పేలుడు ఘటనతో దేశవ్యాప్తంగా పోలీసులు అప్రమత్తం



**హైదరాబాద్, నవంబర్ 12:** దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు పేలుడు ఘటనతో దేశవ్యాప్తంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. బుధవారం దేశంలోని ఐదు ప్రధాన నగరాల్లోని ఎయిర్ పోర్టులను పేల్చి వేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. ఆ జాబితాలో హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ సైతం ఉంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగర పోలీసులు అలర్ట్ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మహానగరంలోని వివిధ ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. అందులో భాగంగా బస్ స్టాప్‌లు, దేవాలయాలు, షాపింగ్ మాల్స్‌లో తనిఖీలు చేపట్టారు. రద్దీ ప్రాంతాల్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఇక బాలా నగర్ పీఎస్ పరిధిలోని పలు షాపింగ్ మాల్స్, టెంపుల్స్, బస్ స్టాప్‌లలోనూ పోలీసులు తనిఖీలు చేపట్టారు.అలాగే పబ్లిక్ ప్లేసెస్ వద్ద బాంబ్ స్క్వాడ్‌తో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. దీంతో రహదారులపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రద్దీ వేళ.. ఈ సోదాల కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, తిరువనంతపురం ఎయిర్‌పోర్ట్‌లు పేల్చేస్తామంటూ ఇండిగో ఎయిర్ లైన్స్ కార్యాలయానికి ఈ మెయిల్ అందింది. ఈ ఎయిర్ లైన్స్ అధికారులు వెంటనే ఎయిర్ పోర్ట్ ఉన్నతాధికారులతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఐదు ఎయిర్‌పోర్ట్‌ల్లో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టాయి. ఆ క్రమంలో ఆయా ఎయిర్ పోర్టుల్లోని ప్రయాణికులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. అయితే సోమవారం అంటే.. ఢిల్లీలోని ఎర్రకోట వద్ద కారు బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 12 మంది మరణించారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. చాలా కాలం తర్వాత బాంబు పేలుడు సంభవించడం.. అదికూడా న్యూఢిల్లీలో కావడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే అప్రమత్తమైంది. ఈ బాంబు పేలుడు వెనుక ఎవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు జరుగుతుంది. అలాగే ఈ పేలుడు ఘటనలో అనుమానిత కారును ఫరీదాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఖండవాలి గ్రామం వద్ద పార్క్ చేసిన కారును గుర్తించారు. అనుమానిత కారు నెంబర్ ఆఒ 10 అఐ 0458గా గుర్తించారు. డాక్టర్ ఉమర్ పేరుపై ఈ ఎకో స్పోర్ట్స్ కారు రిజిస్టర్ అయినట్లు పోలీసులు కనుగొన్నారు. ఈ బాంబు పేలుడు ఘటనపై దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు.

# సీఐడీ విచారణకు ప్రకాశ్ రాజ్ హాజరు

**బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని పిలుపు**




**హైదరాబాద్, నవంబర్ 12:** బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన కేసులో సీఐడీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే హీరో విజయ్ దేవర కొండను విచారించిన సీఐడీ.. బుధవారం మరో నటుడు ప్రకాశ్ రాజ్ ను ప్రశ్నించింది. ప్రకాశ్ రాజ్ రెండోసారి బెట్టింగ్ యాప్స్ కేసులో సీఐడీ ముందుకు విచారణకు వచ్చాడు. ఇందులో సీఐడీ అనేక ప్రశ్నలు వేసింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కంటెంట్ ఎలా వచ్చింది, డబ్బులు ఎవరు ఇచ్చారు, ఎలా ఇచ్చారు, వాటిని ఏం చేశారు అనే కోణంలో అధికారులు ప్రశ్నించారు. దీనిపై ప్రకాశ్ రాజ్ స్పందిస్తూ.. తాను 2016లో జంగిల్ రమ్మీ యాప్‌ను ప్రమోట్ చేశానని.. 2017లో బెట్టింగ్ యాప్స్ నిషేధిస్తూ చట్టం తెచ్చిన తర్వాత ప్రమోట్ చేయడం ఆపేశానంటూ తెలిపాడు. బెట్టింగ్ యాప్స్ వల్ల ఇంత మంది ఎఫెక్ట్ అవుతారని అప్పుడు తనకు అవగాహన లేక చేశానని.. తెలిసిన తర్వాత ఎవరూ వాటి జోలికి వెళ్లొద్దని జూనియర్లకు చెబుతున్నట్లు ప్రకాశ్ రాజ్ వెల్లడించాడు. విచారణ అనంతరం ప్రకాశ్ రాజ్ మీడియాతో మాట్లాడారు. తెలిసి చేసినా.. తెలియక చేసినా తప్పే కాబట్టి దీనిపై నేను క్షమాపణ కోరుతున్నా. సిట్ అధికారులకు దీనికి సంబంధించిన పూర్తి వివరాలు, డాక్యుమెంట్స్, బ్యాంకు లావాదేవీలు అందజేశా. ఎంతోమంది యువత బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా నష్టపోతున్నారు. వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు చేయనని ప్రకాశ్ రాజ్ తెలిపారు. బెట్టింగ్ యాప్‌లకు సినీతారలు, సెలబ్రిటీలు ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు ఠాణాల్లో కేసులు నమోదవడంతో వాటి విచారణకు సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్‌తోపాటు సినీనటులు రాణా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు. త్వరలోనే మంచు లక్ష్మి, రానా కూడా సీఐడీ విచారణకు రాబోతున్నట్టు తెలుస్తోంది.

# కేబినేట్ సమావేశం 15కు వాయిదా

**హైదరాబాద్, నవంబర్ 12:** బుధవారం జరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం మళ్లీ వాయిదా పడింది. ఈ నెల 15వ తేదీకి వాయిదా పడింది. శనివారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఈ మంత్రివర్గ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. వాస్తవానికి తెలంగాణ కేబినెట్ సమావేశం ఈ నెల 7వ తేదీన జరగాల్సి ఉండే. కానీ సమావేశాన్ని 12వ తేదీకి వాయిదా వేశారు. మళ్లీ ఇవాళ వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఫలితం తేలిన మరుసటి రోజున కేబినెట్ సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం.

# ఎల్ఎల్ఎం కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు

**హైదరాబాద్,నవంబర్12:** రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఎల్ఎం కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లకు అధికారులు గైడ్‌లైన్స్ విడుదల చేశారు. కన్వీనర్ కోటాలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోని వారు సైతం స్పాట్ అడ్మిషన్లు పొందవచ్చని చెప్పారు. స్పాట్ అడ్మిషన్లు పూర్తిగా మెరిట్ ఆధారంగానే నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కళాశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లకు సంబంధించిన నోటిఫికేషన్‌ను గురువారం విడుదల చేస్తామన్నారు. కాలేజ్ లింక్ ద్వారా స్పాట్ రిజిస్ట్రేషన్లను 17వ తేదీ వరకు చేసుకోవాలని సూచించారు. స్పాట్ అడ్మిషన్ల కేటాయింపును 18న విడుదల చేస్తామని, 19వ తేదీ మధ్యాహ్నం పన్నెండుగంటల్లోపు సంబంధిత కళాశాలల్లో సీట్లు పొందిన అభ్యర్థులు రిపోర్ట్ చేయాలని పేర్కొన్నారు.



# బాంబు పేలుళ్లపై విమర్శలు అర్థరహితం

**పేలుళ్లతో బీజేపీకీ ఏం సంబంధం.. ● మెదక్ ఎంపీ రఘునందన్ రావు**

## సోషల్ మీడియా విమర్శలపై ఆగ్రహం

**సంగారెడ్డి, నవంబర్ 12:** ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల ఘటనని పలువురు ప్రముఖులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి పలువురు సోషల్ మీడియా వేదికగా మద్దతు తెలుపుతున్నారు. అయితే పేలుళ్ల ఘటనలో ఎవరున్నా వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్రంగా హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మొత్తం 12 మంది చనిపోయారు. అయితే, ఢిల్లీ బాంబు పేలుళ్ల ఘటనపై బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో బీజేపీ ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా బుధవారం సంగారెడ్డిలోని ఐబీ నుంచి కలెక్టరేట్ వరకు 'సర్దార్ – ఏక్తా' పాదయాత్ర జరిగింది. ఈ పాదయాత్రలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడారు. బాంబు పేలుళ్లతో బీజేపీకీ ఏం సంబంధమని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికలు వస్తే బ్లాస్టులు జరుగుతున్నాయని కొంతమంది సోషల్ మీడియాలో నీచంగా మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకంటే దేశద్రోహం ఇంకొక్కటి ఉండదని స్పష్టం చేశారు. పేలుళ్లకు కారణమైన వారి వెనుక బీజేపీ హస్తం ఉందని ఎవరైతే నీచంగా మాట్లాడుతున్నారో.. ఈ విషయాన్ని వారి విజ్ఞతకే వది లేస్తున్నామని హితవు పలికారు. అలాంటి వ్యక్తులను ఎవరూ సమర్థించవద్దని సూచించారు. చేతిలో ఫోన్ ఉందని కొంతమంది ఇష్టం వచ్చినట్లుగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. బాంబులు పేల్చాలని ఓ వర్గం వాళ్లు కుట్ర పన్నారని రఘునందన్‌రావు ఆరోపించారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో సీఐఎస్ఎఫ్ తనిఖీలు

**3కోట్ల ఎలక్ట్రానిక్ పరికరాలు పట్టివేత**

**హైదరాబాద్,నవంబర్12:** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఎలక్ట్రానిక్ పరికరాలు పట్టుబడటం కలకలం రేపింది. అబుదాబీ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద సుమారు రూ. 3 కోట్ల విలువైన వస్తువులను సెంట్రల్ ఇండిస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిత్యం ప్రయాణీకులతో రద్దీగా ఉండే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అబుదాబీ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించడంతో సీఐఎస్ఎఫ్ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి లగేజీ బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేయగా, పెద్ద సంఖ్యలో డ్రోన్లు, ఎలక్ట్రానిక్ స్మార్ట్ వాచ్‌లు, ఖరీదైన ఐఫోన్లు బయటపడ్డాయి. స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ వస్తువుల విలువ సుమారు రూ. 3 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. నిందితులను సూర్య ప్రకాశ్, మహమ్మద్ జాంగిర్‌గా గుర్తించారు. ఇంత పెద్ద ఎత్తున ఎలక్ట్రానిక్ పరికరాలను ఎలాంటి పత్రాలు లేకుండా ఎందుకు తరలిస్తున్నారనే కోణంలో విమానాశ్రయ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ వస్తువులను ఎక్కడికి తరలించడానికి ప్రయత్నించారు దీని వెనుక ఎవరైనా ఉన్నారా ? అనే వివరాలను రాబట్టే పనిలో అధికారులు దర్యాప్తు చేపట్టారు.

# దొంగతనం చేస్తూ పట్టుబడ్డ బీటెక్ విద్యార్థి

**సూర్యాపేట, నవంబర్ 12:** ఏపీకి చెందిన ఓ యువకుడు ఈజీ మనీ కోసం తెలంగాణలో చోరీలు చేస్తూ పట్టుబడ్డాడు. అయితే నిందితుడు పోటీ పరీక్షలు రాసినా.. ఉద్యోగం రాకపోవడంతో.. జల్సాలకు అలవాటు పడి చోరీలు చేస్తున్నాడు. సూర్యాపేట జిల్లాలోని వేపల సింగారంలో చోరీ చేసి పారిపోతుండగా.. పోలీసులు పట్టుకున్నారు. ప్రస్తుతం నిందితుడిని పీఎస్‌కు తరలించారు. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన పెనుగొండ మల్లికార్జున్ రెడ్డి బీటెక్ పూర్తి చేశాడు. కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ అయినప్పటికి ఉద్యోగం రాలేదు. దీంతో జల్సాలు, ఈజీ మనీ కోసం చోరీలు చేస్తున్నాడు. అయితే దొంగతనం చేసిన సొమ్ముతో బెట్టింగ్ ఆడి.. డబ్బులు పోగొట్టుకునే వాడు. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం వేపలసింగారంలో దొంగతనానికి పాల్పడ్డాడు. గ్రామంలోని ముడెం గోపిరెడ్డి ఇంటికి తాళం వేసి వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన మల్లికార్జున్ రెడ్డి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు, రూ. 90 వేల నగదు దొంగిలించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న హుజూర్‌నగర్ పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. చోరీ చేసిన సొమ్మును అమ్మేందుకు వెళుతుండగా.. అక్కడే వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించాడు. దీంతో మల్లికార్జున్ రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించారు. గతంలో ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని ప్రొద్దుటూరు, సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అమినాబాద్‌లో తాళాలు వేసిన ఇళ్లను టా÷–గ్గ÷ట్ చేసి నగదు, బంగారాన్ని దొంగిలించినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం నిందితుడి నుంచి 51.78 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 2,85,000 నగదు, బైక్, ఫోన్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఢిల్లీ చేరుకున్న ప్రధాని మోడీ

**ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ**







**న్యూఢిల్లీ, నవంబర్ 12:** ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడు పరామర్శించారు. రెండ్రోజుల భూటాన్ పర్యటన ముగించుకుని వచ్చిన ప్రధాని ఆ వెంటనే లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి వెళ్లారు. బాధితులతో నేరుగా మాట్లాడి త్వరగా కోలుకోవాలని అభిలషించారు. వైద్యులు, అధికారులతో మాట్లాడారు. బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని రాక కోసం ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద మీడియా వేచి ఉండటంతో ఆయన ఆసుపత్రిలో వెనుక వైపునున్న ప్రత్యేక గేటు ద్వారా లోపలకు వెళ్లారు. ఢిల్లీలో పేలుడుకు బాధ్యులైన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని, వారిని చట్టం ముందు ఉంచుతామని పేలుడు ఘటన అనంతరం మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుడు దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో ఆసపత్రికి చేరుకున్న వెంటనే చికిత్స పొందుతున్న వారిని నేరుగా పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు.



**సంపాదకీయం**

# ఉగ్రమూకల ఏరివేత తక్షణ కర్తవ్యం!

ఉగ్రవాదులను అణచివేయడంలో కఠినంగా వ్యవహరించాల్సిందే. అలాంటి వారిని ఏరిపారేయాల్సిందే. ఇంతకాలం పాక్ నుంచి ఉగ్రవాదులు వచ్చి దాడులు చేస్తూ ఉండేవారు. సరిహద్దుగుండా వచ్చి దాడులకు తెగించేవారు. తాజాగా ఢిల్లీ ఎర్రకోట ఘటనతో ఇక్కడి వారినే ఎంపిక చేసుకుని శిక్షణ ఇస్తున్నట్లుగా తేలిపోయింది. ఇలాంటి ఉగ్రవాద సంస్థలను గుర్తించి వాటిని లేపేయాలి. అలాగే ఇక్కడ ఉగ్రవాదులుగా తయారవుతున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని ఖండఖండాలుగా నరికి కాకులకు గద్దలకు వేయాలి. అమయాకుల ప్రాణాలు తీస్తున్న వారు ఎవరైనా నడిరోడ్డుపై ఉరితీయాల్సిందే. ఎందుకంటే ఎర్రకోట పేలుడు ఘటనతో పాటు, ఫరీదాబాద్ వ్యవహారంలో మనదేశానికి చెందిన వారే ఉండడం, అందులో ఓ లేడీ డాక్టర్ కూడా ఉండడం ఆందోళన కలిగించే విషయం. పాక్‌లోని ఉగ్రమూకలకు నాయకత్వం వహిస్తున్న వారు ఇక్కడి వారిని ఇస్లామిక్ టెర్రరిజంలోకి లాగి విధ్వంస రచన చేస్తున్నారు. ఇలాంటి వారిని గుర్తించి అంతమొందించాల్సిందే. ఇక్కడ చట్టం ముందు నిలబెడతామంటే కదురదు. ఇలాంటి వారికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి వెనువెంటనే ఉరితీతలు అమలు చేయాలి. అప్పుడే ఉగ్రమూకల్లో చేరాలనుకునే వారికి భయం కలుగుతుంది. పహల్గామ్ హత్యాకాండ తరవాత పాక్‌పై దాడి చేసి ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసినా వారిలో మార్పు కానరావడం లేదు. సరికదా మరింతగా రెచ్చి పోతున్నారనడానికి తాజా ఎర్రకోట పేలుడు ఘటనను చూడాలి. ఢిల్లీలో చోటుచేసుకున్న ఈ దురాగతం వెనుక కశ్మీర్ నుంచి వచ్చిన ఉగ్రవాదుల హస్తం ఉన్నదని తేలింది. ఈ ఉగ్రవాద సంఘటన సాయంత్రం జరిగితే ఆ సమయానికి కొద్ది గంటలముందే ఢిల్లీ సరిహద్దుల్లోని ఫరీదాబాద్‌లో రెండు ఇళ్లపై భద్రతాబలగాలు దాడి చేసి అక్కడ 2900 కిలోల పేలుడు సామగ్రి, రైఫిళ్లు, పిస్టళ్లు స్వాధీనం చేసుకున్నాయి. ఈ రెండు సంఘటనల వెనుక పాకిస్థాన్‌లో ఉన్న అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలు జైషే మహమ్మద్, అన్సర్ ఘజ్వవత్ ఉల్ హింద్ ప్రమేయం ఉన్నదని తేలింది. అయితే ఇందులో కశ్మీర్‌కు చెందిన విద్యాధికులైన వైద్యులు ఉగ్రవాదులుగా ప్రత్యక్షమయ్యారని హోంశాఖ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే విషయం. ఈ క్రమంలో ఆపరేషన్ కగార్ లాంటిదే కశ్మీర్‌లో చేపట్టాలి. నిరంతరం అక్కడ ఇల్లిల్లూ గాలించాలి. నిఘా పెంచాలి. 1999లో భారత విమానం హైజాక్‌కు గురైన తర్వాత భారత్ విడుదల చేసిన ఉగ్రవాది మసూద్ అజర్ స్థాపించిన సంస్థే జైషే మహమ్మద్ ద్వారా మసూద్ అజర్ పాకిస్థాన్ నుంచి భారత్ వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తూనే ఉన్నాడు. 2001లో పార్లమెంటు పైన, 2019లో పుల్వామాలో సైనికులు ప్రయాణిస్తున్న బస్సుపైన దాడుల వెనుక మసూద్ హస్తం ఉన్నది. అతడి ఉగ్రవాద చర్యల పాక్ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోంది. ఇప్పుడు ఆయన సోదరి సదియా సైతం మహిళా విభాగాన్ని నెలకొల్పి ఉగ్రవాద మహిళలను మన దేశంలో ప్రవేశపెట్టిందని వార్తలు వస్తున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణ మనవద్ద ఓ మహిళా డాక్టర్ పట్టుబడడమే. అంతేగాకుండా ఉగ్రవా చర్యలకు ఆమె విరాళాలు సేకరించడం కూడా ఆందోళన కలిగిస్తోంది. పహల్గామ్ సంఘటన తర్వాత కూడా జమ్మూ కశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగుతున్నాయనడానికి తాజా ఘటనే నిదర్శనం. కాశ్మీర్ నుంచి ఉగ్రవాదులు పేలుడు సామగ్రిని భారీ ఎత్తున సరఫరా చేయగలుగుతున్నారని ఎర్రకోట, ఫరీదాబాద్ సంఘటనలు నిరూపిస్తున్నాయి. ఢిల్లీ, ముంబై, గుజరాత్‌తో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. అప్రమత్తంగా ఉండాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సందేశం పంపారు. దేశ వ్యాప్తంగా అనేక రైల్వే స్టేషన్లలో తనిఖీలు కూడా ప్రారంభ మయ్యాయి. మన భద్రతా దళాలు గతంలో కంటే ఎక్కువగా గూఢచార సమాచారం సేకరించి అనేక మంది ఉగ్రవాదులను హతమార్చి, ఎన్నో దాడులు చేస్తూనే ఉన్నాయి. అయినా ఉగ్రమూకులు చెలరేగిపోతూనే ఉన్నాయి. ఈ ఘటన తరవాత ఎవర్నీ వదిలి పెట్టబోమని భూటాన్ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి మోడీ ప్రకటించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అత్యసవర సమీక్షలు చేసి గట్టిగానే హెచ్చరికలు చేశారు. మంగళవారం ఉదయం నుంచి అమిత్ షా, ఎన్ఐఏ అధికారులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సమావేశాలు నిర్వహించారు. ఉగ్రవాద దాడుల్లో సైనికులు, ప్రజలు మరణించినప్పుడల్లా ఇలాంటి భద్రతా సమావేశాలు జరుగుతూనే ఉంటాయి. ఉగ్రవాదుల్ని వదిలిపెట్టబోమని మన నేతలు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంటారు. అయితే భారత్‌లో పాక్ ఉగ్రవాదానికి అడ్డుకట్ట వేయడంలో ఎలాంటి మీనమేషాలు లెక్కించరాదని ప్రజలు కోరుకుంటున్నారు. పాక్‌పై గతంలో ఆపరేషన్ సిందూర్ అర్ధంతరంగా నిలిపి వేయడంపైనా ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. పహల్గామ్ సంఘటన తర్వాత భారత పాకిస్తాన్‌ల మధ్య నాలుగు రోజుల పాటు యుద్ధం లాంటి దాడి జరిగింది. యుద్ధం తీవ్రమవుతున్న దశలో అనూహ్యం గా కాల్పుల విరమణ జరిగింది. కాల్పుల విరమణ తర్వాత ప్రధాని మోదీ దేశ ప్రజలనుద్దేశించి అత్యంత కీలకమైన ప్రకటన ఒకటి చేశారు. 'భారతదేశం తన సైనిక చర్యను కేవలం తాత్కాలికంగా నిలిపివేసింది. భవిష్యత్‌లో పాకిస్తాన్ ఎటువంటి దాడి చేసినా భారత్ తిరిగి తీవ్రమైన ప్రతీకారం తీర్చుకుంటుంది. ఎవరి ప్రమేయం లేకుండా భారత్ స్వంత నిర్ణయం తీసుకుని పాక్‌కు బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. అణు హెచ్చరికలతో బెదరించలేరని కూడా అన్నారు. తాజాగా రాజధాని ఢిల్లీలోనే పాక్ ప్రేరిత ఉగ్రవాదులు దాడులు చేశారు. కాబట్టి ఎలాంటి చర్యలు ఉంటాయన్న విషయంలో ప్రజల్లో చర్చ సాగుతోంది. అందువల్ల ఉగ్రవాదులకు బుద్ధి చెప్పే విషయంలో కఠిన వైఖరితోనే ఉండాలి. భారత్ గడ్డపై ఉగ్రవాద చర్యలకు పాల్పడితే అంతే సంగతులు అన్న హెచ్చరిక ఉండాలి. భారత్‌తో పెట్టుకోలేమని గట్టిగా బుద్ధి చెబితే తప్ప ఈ రాక్షసకాండ ఆగదు. పాక్ విసయంలో మనం నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇస్లామిక్ తీవ్రవాదంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిందే.





# ఆత్మాహుతి దాడిలో మరో కారు

**గుర్తించిన కారు కోసం గాలింపు**

**న్యూఢిల్లీ, నవంబర్ 12:** ఎర్రకోట దగ్గర పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరమైంది. ఈ ఆత్మాహుతి దాడి ఘటనలో ముష్కరులు మరో కారును కూడా ఉపయోగించినట్టు నిఘా సంస్థలు కనిపెట్టాయి. వీరు ఉపయోగించినట్టు భావిస్తున్న ఎరుపురంగు ఎకోస్పోర్ట్ కారు కోసం పోలీసులు ప్రస్తుతం గాలిస్తున్నారు. ఈ కారు డాక్టర్ ఉమర్ పేరుతో రిజిస్టర్ అయిందని, కారు నెంబర్ డిఎల్ 10సికె 0458 అని నిఘా సంస్థలు గుర్తించాయి. దీంతో అన్ని పోలీస్ స్టేషన్లు, పోలీస్ పోస్టులు, బోర్డర్ చెక్‌పాయింట్లను పోలీసులు అప్రమత్తం చేశారు. ఢిల్లీ పేలుడు ఘటనతో సంబంధం ఉన్న జైష్ మాడ్యూల్ నుంచి పోలీసులు రాబట్టిన సమాచారం ప్రకారం టెర్రర్ ఆపరేటివ్స్ అయిన డాక్టర్ ఉమర్, అమీర్‌లు ఢిల్లీ నుంచి మరో రెండు కార్లు సేకరించినట్టు బయటపడింది. ఉగ్ర కుట్రలో ఈ కార్లను ఉపయోగించినట్టు అనుమానిస్తున్నారు.

# వరుస దాడులతో ఉక్కిరి బిక్కిరి

**ఒత్తిడి తట్టుకోలేకే ఎర్రకోట వద్ద పేలుళ్లు**

**న్యూఢిల్లీ, నవంబర్ 12:** ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటనపై ప్రాథమిక దర్యాప్తులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఢిల్లీ–ఎన్సీఆర్, జమ్మూకశ్మీర్ పుల్వామాలోని పలు ప్రాంతాలలో భద్రతా సంస్థలు ఇటీవల దాడులు జరిపి భారీఎత్తున పేలుడు పదార్థాలను పట్టుకున్నాయి. దీంతో ఉగ్రవాదుల్లో ఒత్తిడి మరింత అధికమైంది. ఈ ఒత్తిడిని ఎదుర్కోలేకనే అనుమానితుడు తొందరపడి బ్లాస్టర్ చేశారని అధికారులు వెల్లడించారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో ఈ నెల 9, 10 తేదీల్లో అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో దాదాపు 3000 కిలోల పేలుడు పదార్థాలు, డిటోనేటర్లు, టైమర్లు సహా పలు బాంబు తయారీ సామగ్రినీ స్వాధీనం చేసుకున్నారు. భద్రతా సంస్థలు వాటిని పట్టుకోవడానికి జరిపిన దాడుల కారణంగా భయాందోళన, నిరాశ కారణంగా పేలుడు సంభవించిందని నిఘా వర్గాలు ప్రాథమికంగా అంచనా వేశాయి. ఈ నేపథ్యంలో బాంబును పూర్తిగా తయారు చేయకుండానే పేలుడుకు పాల్పడినట్టు నిర్ధారణ అవుతోంది. అయితే.. ఈ ఘటనలో పేలుడులో వినియోగించిన పదార్థాలేవో ఇంకా గుర్తించలేదని పోలీసులు తెలిపారు. అనుమానిత మాడ్యూళ్లపై నిఘా వర్గాలు దృష్టి సారించి అరెస్ట్ చేయడం వల్ల ఓ పెద్ద పెను ప్రమాదం తప్పిందంటూ అంచనా వేశారు.

# మా సోదరుడు అమాయకుడు

**ఎవరో అతడిని ఉగ్రకుట్రలో ఇరికించారు**

**డాక్టర్ సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్ సోదరుడి వెల్లడి**



**హైదరాబాద్, నవంబర్ 12:** దేశంలో పెను విధ్వంసం సృష్టించేందుకు కుట్ర పన్నారనే ఆరోపణలపై హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్‌ను గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ ఏటీఎస్ పోలీసులు ఆదివారం గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలో అరెస్టు చేసారు. మొహియుద్దీన్ అరెస్టుపై కుటుంబ సభ్యులు స్పందించారు. మొహియుద్దీన్ సోదరుడు ఒమర్ ఫారూఖీ మాట్లాడుతూ.. తన సోదరుడు మంచోడని, ఎవరో కావాలనే కుట్రలో ఇరికించారని ఆవేదన వ్యక్తం చేశాడు. తన సోదరుడికి ఉగ్రవాద కార్యకలాపాలతో లింక్స్ ఉన్నట్లు తెలియదని చెప్పాడు. ఒకవేళ తమ సోదరుడు తప్పు చేస్తే కఠినంగా శిక్షించండని ఒమర్ ఫారూఖీ అన్నాడు. చార్మినార్‌లోని రెహమానియా మదర్సాలో మౌలనాగా పనిచేస్తున్న ఒమర్ ఫారూఖీ మాట్లాడుతూ 'మా సోదరుడు మొహియుద్దీన్ ఎవరో ట్రాప్ చేసి ఈ కుట్రలో ఇరికించారు. మా బ్రదర్‌కు ఉగ్రవాద కార్యకలాపాలతో లింక్స్ ఉన్నట్లు మాకు తెలియదు. 9న ఏటీఎస్ వారు నాకు ఫోన్ చేసి మీ సోదరుడికి ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయని, అరెస్ట్ చేశాం అని చెప్పారు. మొహియుద్దీన్ నివాసాన్ని ముట్టొద్దు, 2 రోజుల్లో వచ్చి ఆయన రూమ్‌లో ఉన్న సామగ్రి స్వాధీనం చేసుకుంటాం అని ఏటీఎస్ పోలీస్ చెప్పారు. ఇంటికి ఏటీఎస్ పోలీసులు వచ్చారు, సామాన్లు సీజ్ చేసి తీసుకువెళ్లారు. ఏటీఎస్ అరెస్టు చేసినవారిలో మరో ఇద్దరు ఆజాద్ సులేమాన్ షేక్, మొహమ్మద్ సుహైల్ వారితో మాకు ఎలాంటి లింక్స్ లేవు' అని అన్నాడు. మొహియుద్దీన్ ఫోన్లో లొకేషన్ ఆఫ్ చేసి, చాటింగ్ టెలిగ్రామ్ ద్వారా మాత్రమే ఇదంతా చేశాడా అన్నది మాకు తెలియదు. ఇంట్లోనే రెసిన్ తయారీ ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు ఏటీఎస్ పోలీస్ తెలిపారు. సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా మొయి నుద్దీన్ తిరిగిన మార్గాలపై పోలీస్ ఫోకస్ పెట్టారేమో. కేంద్రం పూర్తి విచారణ జరపాలన్నాడు.

# పేలుడు ఘటనపై ముమ్మర దర్యాప్తు

**29న కారును కొన్న డాక్టర్ నబీ.. 11 రోజులుగా అండర్ గ్రౌండ్‌లో కారు**

**న్యూఢిల్లీ, నవంబర్ 12:** దిల్లీ పేలుడు ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోంది. ఎర్రకోటకు అతి సమీపంలో పేలిన ఐ20 కారును డాక్టర్ ఉమర్ నబీ.. బ్లాస్ట్‌కు పది రోజుల ముందు కొనుగోలు చేశాడని దర్యాప్తు చేస్తున్న వర్గాలు వెల్లడించాయి. అక్టోబర్ 29న దానిని కొనుగోలు చేసిన అతడు.. వెంటనే దానికి కాలుష్య నియంత్రణ ధ్రువపత్రాన్ని తీసుకున్నాడు. ఆ తర్వాత అతడు అండర్‌గ్రౌండ్‌కు వెళ్లిపోయాడని, అప్పటినుంచి కారు ఎక్కడ ఉందో కచ్చితంగా తెలియడం లేదు. సోషల్ మీడియాలో మాత్రం అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయం వద్ద ఉన్నట్లు ప్రచారం జరిగింది. కానీ, ఫరీదాబాద్ పోలీసుల వాదన దీనికి భిన్నంగా ఉంది. కారు గత 10–11 రోజులుగా అక్కడలేదని వారు చెబుతున్నారు. ఇక కాలుష్య నియంత్రణ ధ్రువీకరణపత్రం తీసుకునే సమయంలో ముగ్గురు వ్యక్తులు కారు నుంచి బయటకు వచ్చారు. వారు ఎవరనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. మరోవైపు, వరుసగా తన సహచరులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఆందోళనకు గురైన ఉమర్ నవంబర్ 10న ఆ కారు తీసుకొని, దిల్లీ వైపు వెళ్లాడని ఆ వర్గాలు పేర్కొన్నాయి. జాతీయ దర్యాప్తు సంస్థ, నేషనల్ సెక్యూరిటీ గార్డ్ సహా పలు సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నాయి. దీనిలో భాగంగా కారు యజమాని సల్మాన్‌ను గురుగ్రామ్‌లో ఇప్పటికే అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. 2014, మార్చి 18న సల్మాన్ పేరిట దీనిని కొనుగోలు చేశారు. తర్వాత అతడు దానిని దేవేంద్ర అనే వ్యక్తికి అమ్మేశాడు. అనంతరం సోనుకు.. అక్కడి నుంచి పుల్వామాకు చెందిన తారిక్ చేతికి చేరింది. ఈ వాహనం పలువురు చేతులు మారినా.. యాజమాన్య బదిలీకి సంబంధించి ప్రభుత్వం వద్ద ఎలాంటి రిజిస్ట్రేషన్లు లేకపోవడం గమనార్హం. కొనుగోళ్లు, విక్రయాల సమయంలో నకిలీ పత్రాలను ఉపయోగించారని తెలుస్తోంది.

# 26/11 ముంబై దాడుల తరహా పేలుళ్లకు కుట్ర

- భారీగా పేలుడు పదార్థాలు సిద్ధం చేస్తున్న ఉగ్రవాదులు
- ఢిల్లీ ఎర్రకోట పేలుడుతో తవ్వుతున్నకొద్దీ పలు విషయాలు వెల్లడి


**న్యూఢిల్లీ, నవంబర్ 12:** ఎర్రకోట వద్ద పేలుడు ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగుతోంది. దిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు ఘటనలో తవ్వే కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పేలుడుకు కారణమైన వైద్యుల టెర్రర్ మాడ్యూల్ వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. దిల్లీలో వరుస పేలుళ్ల కోసం ఉగ్రవాదులు జనవరి నుంచి పథక రచన చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు సమాచారం. 26/11 ముంబయి దాడుల తరహాలో దేశ రాజధానిలో వరుస పేలుళ్లకు ఉగ్రవాదులు కుట్ర పన్నినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వీరి టార్గెట్ లిస్ట్‌లో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్ వంటి ఇతర ప్రముఖ కట్టడాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందుకోసం భారీగా బాంబులను కూడా తయారుచేస్తున్నట్లు పేర్కొన్నాయి. దిల్లీ పేలుడు కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఇందుకోసం 10 మంది సభ్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసింది. జమ్మూకశ్మీర్, దిల్లీ, హరియాణా పోలీసుల నుంచి కేసు డైరీలను తీసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతోంది. నిందితుల కార్యకలాపాలు, వారికి



అందిన ఆర్థిక సహకారం గురించి ఆరా తీస్తోంది. ఇందులోభాగంగానే పలు అనుమానితులు, నిందితులను విచారించి వారి నుంచి కూపీ లాగుతున్నారు. ఈ టెర్రర్ మాడ్యూల్ అత్యంత శక్తిమంతమైన 200 ఐఈడీలను సిద్ధం చేసే పనిలో ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. దిల్లీలోని ఎర్రకోట, ఇండియా గేట్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం సహా దేశవ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లు, షాపింగ్ మాల్స్ వద్ద పేలుళ్లకు పాల్పడాలని వీరు కుట్ర పన్నుతున్నట్లు తెలిపాయి. ఈ టెర్రర్ మాడ్యూల్‌పై ఇటీవల జమ్మూకశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక, దిల్లీలో పేలుడు జరిగిన ప్రాంతం నుంచి 40 నమూనాలను ఫోరెన్సిక్ అధికారులు సేకరించారు. ఇందులో కూడా అమ్మోనియం నైట్రేట్ ఆనవాళ్లతో పాటు అత్యంత శక్తిమంతమైన మరో పేలుడు పదార్థం కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారు.

# అసలు హిమోగ్లోబిన్ అంటే ఏమిటి..?

## ఇది ఏం చేస్తుంది..? ఏమేం ఆహారాలను తినాలి..?



రక్త పరీక్షల్లో భాగంగా సీబీపీ (కంప్లీట్ బ్లడ్ పిక్చర్) అనే టెస్ట్ చేసినప్పుడు రిపోర్టులో మనకు హిమోగ్లోబిన్ లెవల్స్‌ను కూడా ఇస్తారు. హిమోగ్లోబిన్‌తోపాటు రక్త కణాలు సరైన స్థాయిలో ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఈ టెస్టు ద్వారా తెలుసుకుంటారు. అయితే రక్త కణాల గురించి అందరికీ తెలుసు. కానీ హిమోగ్లోబిన్ అంటే ఏమిటి, ఇది మన శరీరంలో ఎక్కడ ఉంటుంది, ఏం చేస్తుంది అన్న విషయాలు చాలా మందికి తెలియవు. హిమోగ్లోబిన్ అనేది ఒక రకమైన ప్రోటీన్. ఇది మన శరీరంలో ఎర్ర రక్త కణాల్లో ఉంటుంది. హిమోగ్లోబిన్ వల్లే ఎర్ర రక్త కణాలు ఆ రంగులో ఉంటాయి. హిమోగ్లోబిన్ అనేది మన ఊపిరితిత్తుల నుంచి ఆక్సిజన్‌ను శరీరంలోని కణాలకు చేరవేస్తుంది. శరీర కణాలలో ఉత్పత్తి అయ్యే కార్బన్ డయాక్సైడ్‌ను తిరిగి ఊపిరితిత్తులకు పంపిస్తుంది. దీంతో ఊపిరితిత్తుల ద్వారా కార్బన్ డయాక్సైడ్ ముక్కు నుంచి బయటకు వస్తుంది. ఇలా హిమోగ్లోబిన్ విధులను నిర్వహిస్తుంది. అయితే హిమోగ్లోబిన్ లోపించినా, తక్కువగా ఉన్నా మన శరీరం పలు లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది.

**హిమోగ్లోబిన్ తగ్గితే..**

మన శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలు తక్కువగా ఉంటే పలు రకాల జీవక్రియల నిర్వహణకు ఆటంకం ఏర్పడుతుంది. శరీర కణాలకు ఆక్సిజన్‌ను చేర వేసే పనికి ఆటంకం కలుగుతుంది. దీంతో కణాలకు ఆక్సిజన్ సరిగ్గా లభించదు. ఫలితంగా తీవ్రమైన అలసట, నీరసం ఉంటాయి. అలాగే ఛాతిలో నొప్పి వస్తుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతుంటాయి. తలనొప్పిగా ఉంటుంది. ఆకలిగా అనిపించదు. ఆహారం తినాలనిపించదు. ఇలా హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న వారిలో పలు లక్షణాలు, సమస్యలు కనిపిస్తాయి. అయితే ఈ లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోవాలి. హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటే వైద్యులు మందులను ఇస్తారు. వాటిని క్రమం తప్పకుండా వాడాలి. అలాగే రోజు వారి ఆహారంలోనూ పలు మార్పులు చేసుకుంటే ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు.

**ఐరన్, విటమిన్ బి12 ఉండే ఆహారాలు..**

శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలు తక్కువగా ఉన్నవారు ఐరన్, విటమిన్ బి12 ఉండే ఆహారాలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. దీని వల్ల హిమోగ్లోబిన్ ఉత్పత్తి అవుతుంది. ఇది అనారోగ్య సమస్యలను తగ్గిస్తుంది. ఐరన్ అధికంగా ఉండే పాలకూరను రోజూ తింటుంటే హిమోగ్లోబిన్ స్థాయిలను పెరిగేలా చేయవచ్చు. పాలకూర జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో తాగుతుంటే ఉపయోగం ఉంటుంది. దీని వల్ల ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. దీంతో సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. అలాగే అవిసె గింజలు, గుమ్మడి విత్తనాలు, చియా సీడ్స్‌ను తింటున్నా ఫలితం ఉంటుంది. ఈ విత్తనాల్లో మెగ్నిషియం, ఐరన్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే హిమోగ్లోబిన్ స్థాయిలను సైతం పెరిగేలా చేస్తాయి.

**ఇవి కూడా ముఖ్యమే..**

శరీరంలో హిమోగ్లోబిన్ లెవల్స్ పెరిగేందుకు గాను బ్రోకలీ కూడా ఎంతో దోహదం చేస్తుంది. ఇందులో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది ఐరన్‌ను అధికంగా శోషించుకుంటుంది. దీని వల్ల హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. అలాగే బ్రోకలీలో ఫైబర్, ప్రోటీన్లు, క్యాల్షియం, సెలీనియం, మెగ్నిషియం వంటి పోషకాలు సైతం అధికంగా ఉంటాయి. ఇవన్నీ రక్తహీనతను తగ్గిస్తాయి. హిమోగ్లోబిన్ స్థాయిలు పెరిగేలా చేస్తాయి.

దీని వల్ల ఆరోగ్యంగా ఉంటారు. అలాగే ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. డార్క్ చాకొలెట్‌లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అలాగే వీటి ద్వారా మెగ్నిషియం, ఐరన్‌లు కూడా లభిస్తాయి. వీటి వల్ల శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బీపీ తగ్గుతుంది. ఇలా ఆయా ఆహారాలను తీసుకుంటే హిమోగ్లోబిన్ స్థాయిలను చాలా సులభంగా పెంచుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

# అలసందలను తినకుండా పక్కన పెడుతున్నారా..?

**అయితే ఈ లాభాలను మీరు కోల్పోయినట్లే..!**



మనకు అనేక రకాల ఆకుకూరలు, కూరగాయలు అందుబాటులో ఉన్న విషయం విదితమే. ఈ క్రమంలోనే అందరూ తమకు నచ్చిన లేదా తమకు అందుబాటులో ఉన్న కూరగాయలు లేదా ఆకుకూరలను వండుకుని తింటుంటారు. అయితే కొన్ని రకాల కూరగాయలను మాత్రం చాలా మంది అంతగా పట్టించుకోరు. కానీ అలాంటి కూరగాయలు అద్భుతమైన పోషకాలను కలిగి ఉంటాయి. అలాంటి కూరగాయల్లో అలసందలు కూడా ఒకటి. ఇవి బీన్స్ జాతికి చెందినవి. కానీ బీన్స్ కన్నా కాస్త మృదువుగా ఉంటాయి. తేలిగ్గా ఉడుకుతాయి. త్వరగా జీర్ణం అవుతాయి. అలసంద కాయలతో అనేక రకాల వంటలను చేస్తుంటారు. వీటితో వేపుడు లేదా టమటా కూర చేస్తారు. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. అయితే అలసందలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఇవి మనకు అనేక పోషకాలను అందిస్తాయి.

**షుగర్ ఉన్నవారికి..**

అలసందల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. అలసందల్లో ఉండే ఫైబర్ కారణంగా బరువు తగ్గడం తేలికవుతుంది. వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారు వీటిని రోజూ తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. షుగర్ ఉన్నవారికి కూడా ఇవి ఎంతో మేలు చేస్తాయి. ఈ కాయలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. అందువల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ కాయలను తింటే అధిక మొత్తంలో విటమిన్ సి ని పొందవచ్చు. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తుంది. కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల చర్మం సురక్షితంగా ఉంటుంది. గాయాలు, పుండ్లు త్వరగా నయమవుతాయి.

**గర్భిణీలకు..**

అలసందల్లో విటమిన్ బి9 (ఫోలేట్) అధికంగా ఉంటుంది. ఇది గర్భిణీలకు ఎంతో మేలు చేస్తుంది. శిశువు ఎదుగుదల సరిగ్గా ఉండేలా చేస్తుంది. శిశువుల్లో పుట్టుక లోపాలు రాకుండా అడ్డుకుంటుంది. శిశువుల ఆరోగ్యం మెరుగు పడుతుంది. అలసందల్లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ప్రత్యుత్పత్తి వ్యవస్థ పనితీరును క్రమబద్ధీకరిస్తుంది. దీని వల్ల స్త్రీ, పురుషులు ఇద్దరిలోనూ సంతాన లోపం సమస్య తగ్గుతుంది. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. అలసందల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తం వృద్ధి చెందేలా చేస్తుంది. దీని వల్ల రక్తహీనత తగ్గుతుంది. అలాగే శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలు సైతం పెరుగుతాయి. నీరసం, అలసట తగ్గుతాయి. ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. బద్ధకం పోతుంది.

**అనేక రకాల బి విటమిన్లు..**

అలసందల్లో అనేక రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇవి శరీరంలో అనేక జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేందుకు సహాయం చేస్తాయి. శరీరానికి శక్తి అందేలా చూస్తాయి. ఈ కాయల్లో ఫ్లేవనాయిడ్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇలా అలసందలు మనకు ఎంతో మేలు చేస్తాయి. వీటిని రోజూ ఒక కప్పు మోతాదులో తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. వీటిని జ్యూస్‌లా తయారు చేసి తాగవచ్చు. లేదా సలాడ్ రూపంలోనూ తీసుకోవచ్చు. ఇతర కూరగాయలు, పండ్లతోనూ కలిపి తినవచ్చు. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.




# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..?

## అయితే మీలో విటమిన్ డి లోపం ఉన్నట్లే.. ఏయే ఆహారాలను తీసుకోవాలంటే..?

మన శరీరంలో ఎముకలు ఆరోగ్యంగా ఉండాలన్నా, రోగ నిరోధక శక్తి పెరగాలన్నా అందుకు విటమిన్ డి ఎంతగానో దోహదం చేస్తుందన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే కేవలం ఇవే కాదు, ఇంకా అనేక రకాల జీవక్రియలకు విటమిన్ డి అవసరం అవుతుంది. అయితే ప్రస్తుతం చాలా మంది విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. దీర్ఘకాలిక రోగాలకు మందులను వాడడం, ఎల్లప్పుడూ సూర్య రశ్మి తగలకుండా ఇంట్లోనే ఉండడం లేదా కార్లు, ఆఫీసుల్లో గడపడం, శారీరక శ్రమ చేయకపోవడం, ఒత్తిడి, ఆందోళన వంటి అనేక కారణాల వల్ల చాలా మందికి విటమిన్ డి లోపం వస్తోంది. విటమిన్ డి లోపం ఉన్నవారికి పలు వ్యాధులు కూడా వస్తున్నాయి. అయితే విటమిన్ డి లోపం ఉంటే మన శరీరం మనకు పలు లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది. వాటిని గమనించడం ద్వారా విటమిన్ డి లోపం ఉందన్న విషయాన్ని అర్థం చేసుకోవచ్చు.

**విటమిన్ డి లోపం ఉంటే కనిపించే లక్షణాలు..**

విటమిన్ డి లోపం వల్ల రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది. తరచూ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. ముఖ్యంగా తరచూ దగ్గు, జలుబు బారిన పడుతుంటారు. ఒక పట్టాన ఇవి తగ్గవు. ఎల్లప్పుడూ నీరసంగా, అలసటగా అనిపిస్తుంది. చిన్న పని చేసినా విపరీతంగా అలసిపోయినట్లు ఫీలవుతారు. ఎముకలు బలహీనంగా మారుతాయి. చేతులు, కాళ్లు, వెన్ను భాగాల్లో ఉండే ఎముకలు నొప్పిగా ఉంటాయి. ఒత్తిడి, ఆందోళన ఉంటుంది. కొందరు డిప్రెషన్ బారిన పడతారు. గాయాలు, పుండ్లు త్వరగా మానవు. కొందరికి ఎముకలు మరీ బలహీనంగా మారి చిన్న దెబ్బలకే విరిగిపోయే అవకాశాలు ఉంటాయి. అలాగే జుట్టు రాలుతుంది. శిరోజాలు అంద విహీనంగా మారుతాయి. కండరాల నొప్పులు ఉంటాయి. ఎవరిలో అయినా ఈ లక్షణాలు అన్నీ కనిపిస్తుంటే వారిలో విటమిన్ డి లోపం ఉన్నట్లు అర్థం చేసుకోవాలి. వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని అవసరం అయితే చికిత్స తీసుకోవాలి. విటమిన్ డి లోపం ఉన్నవారికి వైద్యులు ట్యాబ్లెట్లను ఇస్తారు. వాటిని క్రమం తప్పకుండా తీసుకోవాలి. అలాగే ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకుంటే ఈ లోపం నుంచి సులభంగా బయట పడవచ్చు.

**ఎంత అవసరం..?**

విటమిన్ డి రోజువారి అవసరం సాధారణంగా వయస్సును బట్టి మారుతుంది. అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఏడాది వయస్సు ఉన్నవారికి రోజుకు 400 ఐయూ వరకు విటమిన్ డి అవసరం అవుతుంది. 1 ఏడాది నుంచి 18 ఏళ్ల వయస్సు ఉన్నవారికి రోజుకు 600 ఐయూ మోతాదులో విటమిన్ డి కావాలి. 19 ఏళ్లకు పైబడిన వారికి, 70 ఏళ్ల లోపు ఉన్నవారికి రోజుకు 600 ఐయూ, 70 ఏళ్లకు పైబడిన వారికి రోజుకు 800 ఐయూ మోతాదులో విటమిన్ డి కావల్సి ఉంటుంది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు రోజుకు 800 ఐయూ మోతాదులో విటమిన్ డి లభించేలా చూసుకోవాలి. దీని వల్ల విటమిన్ డి లోపం రాకుండా చూసుకోవచ్చు. అయితే విటమిన్ డి లోపం ఉన్నవారికి రోజుకు కావల్సిన మోతాదు కన్నా ఎక్కువగానే తీసుకోవాలని వైద్యులు ట్యాబ్లెట్లను ఇస్తారు. వాటిని క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది.


**ఏమేం తీసుకోవాలి..?**

విటమిన్ డి మనకు సాధారణంగా సూర్య రశ్మి ద్వారా లభిస్తుంది. రోజు ఉదయం 8 గంటల లోపు సూర్య రశ్మిలో కనీసం 20 నిమిషాల పాటు గడిపితే దాని వల్ల చర్మం కింద భాగంలో విటమిన్ డి దానంతట అదే తయారవుతుంది. ఇది శరీర అవసరాలకు సరిపోతుంది. విటమిన్ డి లోపం ఉన్న వారు పలు ఆహారాలను కూడా తీసుకోవచ్చు. ఇది మనకు ఎక్కువగా పాలు, పెరుగు, చీజ్, కోడిగుడ్లు, చేపలు, రొయ్యలు, పుట్ట గొడుగులు, పచ్చి బఠానీలు, పాలకూర వంటి వాటిల్లో లభిస్తుంది. ఈ ఆహారాలను రోజూ తీసుకుంటే విటమిన్ డి పుష్కలంగా లభిస్తుంది. దీంతో విటమిన్ డి లోపం నుంచి సులభంగా బయట పడవచ్చు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..





# అర్ధరాత్రి రాజన్న ఆలయం మూసివేత

## భీమేశ్వరాలయంలో మొక్కులు చెల్లించేలా ఏర్పాట్లు

## ఆలయ తూర్పు ద్వారం వద్ద ఎల్ఈడీ స్క్రీన్

## ప్రచార రథంలో రాజన్న దేవతామూర్తుల దర్శనం

**నేటి సాక్షి, వేములవాడ:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మొక్కులను అధికారులు మంగళవారం అర్ధరాత్రి నుంచే నిలిపివేశారు. గతంలో ఇదే మాదిరిగా మొక్కులను నిలిపివేయడంతో బీజేపీ ఆధ్వర్యంలో భారీ నిరసన చేయగా స్పందించిన అధికారులు రాజన్న ఆలయాన్ని తెరిచారు. కాగా, బుధవారం మరోసారి రాజన్న ఆలయాన్ని మూసివేసి భీమేశ్వరాలయంలో రాజన్నకు మొక్కులు చెల్లించే విధంగా భక్తులకు ఏర్పాట్లు చేశారు. గురువారంతో కార్తీక మాసం చివరి రోజు కావడంతో పలు జిల్లాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో హాజరై భీమేశ్వరాలయంలో రాజన్నకు మొక్కులు చెల్లించుకుంటున్నారు. మరోవైపు రాజన్న ఆలయ తూర్పు ద్వారం వద్ద ఎల్ ఈడీ స్క్రీన్, ప్రచార రథంలో రాజన్న దేవతామూర్తుల దర్శనం కల్పిస్తూ ఏర్పాట్లు చేశారు.



# అంగన్‌వాడీ కేంద్రంలో ఆర్జేడీ తనిఖీ

**నేటి సాక్షి, తిమ్మాపూర్:** కరీంనగర్ కార్పొరేషన్ పరిధి అలుగునూర్ గ్రామ అంగన్ వాడీ-2 కేంద్రాన్ని బుధవారం ఆర్జేడీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారంతో పాటు హాజరు శాతాన్ని పరిశీలించారు. బాలింతలతో పాటు గర్భవతులకు పౌష్టికాహారం అందుతున్నదా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీలత, అంగన్‌వాడీ టీచర్ బీ శ్రీలత, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఈ-టెక్నోలో 'ఖేల్ ఉత్సవ్'

- క్రీడా స్ఫూర్తిని, నైపుణ్యాన్ని పెంచాలని నరేందర్ రెడ్డి పిలుపు



**నేటి సాక్షి, కరీంనగర్ :** విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంచాలని, వారిని స్పోర్ట్స్ లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో నిర్వహించిన "ఖేల్ ఉత్సవ్" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు వారి ఇష్టమైన క్రీడలలో శిక్షణ ఇప్పించాలని, ఆయా క్రీడల్లో నైపుణ్యం సాధించేలా ప్రోత్సాహం అందించాలని తెలిపారు. పాఠశాలలో నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులచే విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తూ, వివిధ స్థాయిల్లో నిర్వహించే క్రీడా పోటీలకు వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అలాగే, ప్రాథమిక శిక్షణలో ఇచ్చిన ప్రోత్సాహాన్ని కొనసాగిస్తూ, విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు. వార్షిక ప్రణాళికలో భాగంగా ఇప్పటికే విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా బహుమతి ప్రదానం చేసినట్లు ఆయన ప్రకటించారు. 'ఖేల్ ఉత్సవ్'లో భాగంగా ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, త్రో బాల్, నెట్బాల్, ఖోఖో, కబడ్డి, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్ తదితర క్రీడలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా, క్రీడా స్ఫూర్తితో ఈ పోటీలలో పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# శరవేగంగా రాజన్న ఆలయ అభివృద్ధి పనులు

## భక్తులకు ఇబ్బంది కలగకుండా భీమేశ్వరాలయంలో అర్జిత సేవలు

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**నేటి సాక్షి, వేములవాడ:** రూ. 150 కోట్లతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా కొనసాగుతున్నాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఆలయ అభివృద్ధి పనులను అకస్మాత్తుగా తనిఖీ చేసి, అధికారుల నుంచి పురోగతి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయాభివృద్ధిపై ప్రత్యేక చొరవ తీసుకుని అవసరమైన నిధులను మంజూరు చేశారని చెప్పారు. శృంగేరి జగద్గురు విధిశేఖర భారతి స్వామివారి సూచనల మేరకు ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల స్వామివారు స్వయంగా వచ్చి ఆలయ పరిశీలన చేసి పలు సలహాలు ఇచ్చారని గుర్తుచేశారు. ఆలయ నిర్మాణ పనుల కారణంగా భక్తులకు ఇబ్బంది కలగకుండా భీమేశ్వర ఆలయంలో ఆర్జిత సేవల కోసం తగిన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. స్వామివారి కల్యాణం, కోడెమొక్కులు, కుంకుమ పూజ, సత్యనారాయణ వ్రతం వంటి అన్ని సేవలు అక్కడ నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్టు వివరించారు. రాజన్న ఆలయం ఎదుట ఉన్న రావిచెట్టు వద్ద భక్తులకు దర్శన సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రజలు, భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయాభివృద్ధి జరుగుతోందని, అందరి సలహాలు.. సూచనలను పరిగణలోకి తీసుకుంటున్నామని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. రాజన్న భక్తులు, వేములవాడ ప్రజలు ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా విప్ కోరారు.



# కొత్త చెరువు ఆవరణ శుభ్రంగా ఉండాలి

- డంప్ యార్డులో తడి, పొడి చెత్త వేరుచేయాలి
- అవసరమైన యంత్రాలు, పరికరాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**నేటి సాక్షి, సిరిసిల్ల:** సిరిసిల్ల పట్టణంలోని కొత్త చెరువు ఆవరణ శుభ్రంగా ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని కొత్త చెరువును బుధవారం ఆమె పరిశీలించారు. చెరువు కట్టపైకి వెళ్లి పరిసరాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. చెరువు పరిసరాలు మొత్తం శుభ్రం చేయాలని, చెత్తాచెదారం, చెట్లు తొలగించాలని సూచించారు. ఇక్కడ అవసరమైన యంత్రాలు, సామగ్రిపై ప్రతిపాదనలు పంపాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పట్టణ ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ వద్దకు వెళ్లి తడి, పొడి చెత్త వేరుచేసే విధానం, ఆవరణ పరిసరాలను పరిశీలించారు. నిర్వహణ సక్రమంగా చేపట్టాలని సూచించారు. కంపోస్ట్ షెడ్ ను పరిశీలించి కంపోస్ట్ తయారీ వివరాలను ఆరా తీశారు. డంపింగ్ యార్డుకు కావాల్సిన యంత్రాలు, పరికరాలకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

## రైతు బజార్‌లోనే విక్రయాలు చేయాలి

సిరిసిల్ల పట్టణంలోని రైతు బజార్ లో చికెన్, మటన్, చేపలు, కూరగాయల విక్రయాలు పూర్తి స్థాయిలో ఇక్కడే చేసేలా ఏర్పాట్లు చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ ఆదేశించారు. రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కూరగాయల షెడ్ ను పరిశీలించారు. స్లాటర్ హౌస్ నిర్మించి, చికెన్, మటన్, చేపలు విక్రయాల పూర్తి స్థాయిలో చేసేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇన్‌చార్జి కలెక్టర్ వెంట సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీవీహెచ్ఓ రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ మహేశ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం మేరకు బ్యాంకులు రుణాలివ్వాలి



**నేటి సాక్షి, సిరిసిల్ల:** జిల్లాలోని అన్ని బ్యాంకులు ప్రభుత్వ లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలని డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ చైర్మన్, ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశాన్ని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం నిర్వహించారు. ముందుగా వ్యవసాయ, గృహ, విద్య రుణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు పై బ్యాంకుల వారీగా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని బ్యాంకులు తమకు కేటాయించిన లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. వ్యవసాయ, విద్య రుణాలు ప్రస్తుతం 50శాతం పూర్తి చేయాలని, ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా 100 శాతం చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం రుణం ఇవ్వాలని ఆదేశించారు. బ్యాంకుల్లో వినియోగంలో లేని ఖాతాల వివరాలు ఖాతాదారులకు తెలపాలని, కేవైసీ అప్డేట్ చేయించాలని సూచించారు. వచ్చేనెల 31వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. బ్యాంకుల్లో అందించే సేవలపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని, ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక మోసాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. 1930 / 1945 టోల్ ఫ్రీ నంబర్ పై వివరించాలని, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, స్వానిధి అమలు, పురోగతి పై సమీక్ష చేశారు. నాబార్డ్ అందించే వివిధ రుణాలపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్, డీఆర్డీఓ శేషాద్రి, ఎల్‌డీఎం మల్లికార్జున రావు, ఆర్బీఐ ఏజీఎం రాములు సహావత్, నాబార్డ్ డీడీఎం దిలీప్, యూబీఐ డీజీఎం అపర్ణ రెడ్డి, ఎస్బీఐ ఏజీఎం వెంకటేశ్, ఆయా బ్యాంకుల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
గురువారం 13 నవంబర్ 2025 కరీంనగర్


# మరో ఐసీసీ టోర్నీలో ఆడనున్న కోహ్లీ, రోహిత్..?




భారత క్రికెట్ అభిమానులకు శుభవార్త! క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ బ్యాటింగ్ ద్వయంగా పేరొందిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ.. 2027 వన్డే ప్రపంచ కప్ తర్వాత కూడా ఒక కీలక ఐసీసీ టోర్నమెంట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంది. ఈ ఇద్దరు దిగ్గజాలు కేవలం 2027 వన్డే ప్రపంచ కప్‌ను మాత్రమే లక్ష్యంగా పెట్టుకున్నారని భావిస్తున్న తరుణంలో, వారి కెరీర్ ప్రణాళికలు అంతకు మించి కూడా కొనసాగవచ్చని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా, ఐసీసీ వన్డే సూపర్ లీగ్‌ను పునరుద్ధరించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంటే, ఐసీసీ వన్డే సూపర్ లీగ్ ప్రారంభించే అవకాశం ఉంది. ఇదే నిజమైతే, రోహిత్, కోహ్లీలు మరో ఐసీసీ టోర్నీలో పాల్గొనే ఛాన్స్ ఉందన్నమాట. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ 50 ఓవర్ల ఫార్మాట్‌పై ఆసక్తిని పునరుద్ధరించడానికి వన్డే సూపర్ లీగ్‌ను తిరిగి ప్రారంభించేందుకు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఐసీసీ ఇటీవలి త్రైమాసిక సమావేశంలో ఈ ప్రతిపాదన చర్చకు వచ్చింది. 2023 ప్రపంచ కప్ తర్వాత నిలిపివేసిన ఈ లీగ్‌ను తిరిగి ప్రవేశపెట్టే దిశగా ఇది మొదటి అడుగు. ముఖ్యంగా, భారతదేశంలో జరిగిన 2023 ప్రపంచ కప్‌కు క్వాలిఫికేషన్ మార్గంగా ఐసీసీ 2020లో వన్డే సూపర్ లీగ్‌ను ప్రారంభించింది. 12 పూర్తి స్థాయి సభ్యులు, నెదర్లాండ్స్‌తో సహా 13 జట్లతో కూడిన ఈ లీగ్, అంతర్జాతీయ కట్టుబాట్ల కారణంగా కేవలం ఒక సైకిల్ తర్వాత నిలిపివేశారు. వన్డే సూపర్ లీగ్ సమయంలో, ప్రతి జట్టు నాలుగు హోమ్, నాలుగు విదేశీ సిరీస్‌లతో సహా మొత్తం ఎనిమిది మూడు మ్యాచ్‌ల సిరీస్‌లు ఆడాల్సి ఉంటుంది. టాప్ ఏడు జట్లు 2023 ప్రపంచ కప్‌నకు నేరుగా అర్హత సాధించగా, మిగిలిన జట్లు అదనపు క్వాలిఫైయర్స్‌లో పోటీపడతాయి. అయితే, టీ20 క్రికెట్ వృద్ధి, ఫ్రాంచైజీ లీగ్‌ల ఆధిపత్యం పెరగడం వల్ల అంతర్జాతీయ క్యాలెండర్‌లో ఇతర ఫార్మాట్‌లకు తక్కువ స్థానం లభించింది. ఐసీసీ కొత్తగా సూపర్ లీగ్‌ను పునరుద్ధరించాలని యోచిస్తోంది. సవరించిన ఫార్మాట్‌లో, టీ20 టోర్నమెంట్‌లతోపాటుగా విండోలను సర్దుబాటు చేయవచ్చు. ఇది అన్ని దేశాలకు మరింత సమతుల్యమైన ఆట వాతావరణాన్ని అందిస్తుంది. ముఖ్యంగా, పునరుద్ధరించిన ఈ లీగ్‌ను 2031 వన్డే ప్రపంచ కప్‌నకు నేరుగా క్వాలిఫికేషన్ మార్గంగా ఉపయోగించే అవకాశాన్ని కూడా ఐసీసీ పరిశీలిస్తోంది. వన్డే సూపర్ లీగ్‌ను పునరుద్ధరించాలనే ఐసీసీ ప్రతిపాదనలో ఎన్ని జట్లు పాల్గొంటాయనే దానిపై ఇంకా స్పష్టత లేదు. అయితే, ఈ లీగ్ 2028 నుంచి తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఈ చొరవ 50 ఓవర్ల క్రికెట్‌కు పూర్తిగా ప్రత్యామ్నాయం కాకుండా, దానికి బలమైన నిర్మాణాన్ని అందించడం ద్వారా దాని ఔచిత్యాన్ని పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకుందని ఒక అధికారి తెలిపారు. ఈ చర్చలు జరుగుతున్నప్పటికీ, పాలక మండలి ప్రస్తుతం ప్రపంచ కప్ ఫార్మాట్‌ను 14 జట్లకు మించి విస్తరించడాన్ని పరిశీలించడం లేదు. గత ఎడిషన్లలో కేవలం 10 జట్లు మాత్రమే పాల్గొన్నాయి.రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత్, వన్డే ప్రపంచ కప్ 2023లో రన్నరప్‌గా నిలిచింది. గ్రూప్ దశలో అద్భుతంగా ఆడి, నాకౌట్ దశకు అజేయంగా చేరుకుంది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను 70 పరుగుల తేడాతో ఓడించింది. అయితే, అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పాట్ కమిన్స్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా చేతిలో జట్టు ఓటమి పాలైంది. ఈ టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన తొలి రెండు స్థానాల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ నిలిచారు. కోహ్లీ 11 మ్యాచ్‌లలో 95.62 సగటు, 90.32 స్ట్రైక్ రేట్‌తో 765 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు ఉన్నాయి. అతను 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డును కూడా గెలుచుకున్నాడు. రోహిత్ 11 మ్యాచ్‌లలో 54.27 సగటు, 125.95 స్ట్రైక్ రేట్‌తో 597 పరుగులు చేశాడు. అతని పేరిట ఒక సెంచరీ ఉంది.

# రెండో పెళ్లి చేసుకున్న రషీద్ ఖాన్!



అఫ్గానిస్థాన్ క్రికెటర్ రషీద్ ఖాన్ ప్రస్తుతం క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారాడు. ఇటీవల రషీద్ ఖాన్ ఓ ఈవెంట్?కు హాజరయ్యాడు. ఆ సమయంలో అతడి పక్కన ఓ అమ్మాయి కనిపించింది. ఆ ఆమ్మాయితో రషీద్ చాలా చనువుగా ఉన్నట్లు కనిపించాడు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో ఆ ఆమ్మాయి ఎవరా? అని నెటిజన్లు ఇంటర్నెట్?లో సెర్చ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రషీద్ ఖాన్ స్వయంగా ఓ పోస్ట్ చేశాడు. ఈవెంట్?లో అతడి పక్కన కనిపించింది తన భార్యేనని రషీద్ ఖాన్ తాజా పోస్ట్?లో చెప్పుకొచ్చాడు. '2025 ఆగస్టు 02న నా జీవితంలో ఓ అర్థవంతమైన అధ్యాయం ప్రారంభమైంది. నేను ఆశించే ప్రేమ, ప్రశాంతత లభించిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాను. అయితే రీసెంట్?గా ఓ ఛారిటీ ఈవెంట్?ను నేను నా భార్యను తీసుకొని వెళ్లాను. ఇంత చిన్న విషయంపై ఏవేవో ఊహాగానాలు చేయడం దురదృష్టకరం. అయితే దాచడానికి ఏమీ లేదు. ఆమె నా భార్య. మాకు మద్దతుగా నిలుస్తూ, అర్థం చేసుకుంటున్న ప్రతీ ఒక్కరికీ థాంక్యూ' అని రషీద్ రాసుకొచ్చాడు.ఇక్కడే అసలు కన్?ఫ్యూజన్ మొదలైంది. అది కొత్త అనుమానాలకు దారి తీస్తుంది. తాజా పోస్టులో రషీద్ తనకు 'ఈ ఏడాది ఆగస్టులో పెళ్లి జరిగింది' అని రాసుకొచ్చాడు. కానీ, వాస్తవానికి గతేడాది అక్టోబర్ 03నే రషీద్?కు పెళ్లి జరిగింది. అఫ్గాన్ రాజధాని కాబుల్?లోని ఓ ప్రైవేటు హోటల్?లో రషీద్, తన కజిన్ అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. అంతేకాదు రషీద్‌తో పాటు అతడి ముగ్గురు సోదరులు జకియుల్లా, రజా ఖాన్, అమీర్ ఖలీల్ కూడా అదే రోజు వివాహం చేసుకున్నారు. అయితే అప్పుడు తన భార్య ఫొటో మాత్రం బయటకు రాలేదు.దీంతో ఇప్పుడు రషీద్ చెబుతున్నది తన రెండో వివాహం గురించే కావొచ్చని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. దీనిపై ఒక్కొక్కరు ఒక్కో రకంగా స్పందిస్తున్నారు. తొలి వివాహం 2024 అక్టోబర్?లో అయితే, తాజాగా 2025 ఆగస్టులో పెళ్లి అని చెప్పడంతో అభిమానులు కన్?ఫ్యూజ్ అవుతున్నారు. కొంతమంది నెటిజన్లు అయితే, రషీద్ రెండో వివాహం చేసుకున్నాడని పోస్టులు షేర్ చేస్తున్నారు. '10 నెలల గ్యాప్?లోనే రెండు పెళ్లిళ్లా' అని షాక్ అవుతున్నారు. కానీ, అతడు మొదటి భార్యకు విడాకులు ఇచ్చి, ఆగస్టులో రెండో వివాహం చేసుకున్నాడా? లేదా తొలి వివాహాన్ని కొనసాగిస్తూనే, ఈ పెళ్లి చేసుకున్నాడా అనేది తెలియాల్సి ఉంది.27 ఏళ్ల రషీద్ ఖాన్ ప్రస్తుతం ఆఫ్గానిస్థాన్ T20 జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. 2015లో అంతర్జాతీయ క్రికెట్?లోకి ఎంట్రీ ఇచ్చిన అతడు ఇప్పటిదాకా 6 టెస్టులు, 117 వన్డేలు, 108 T20 మ్యాచ్‌లలో ఆడాడు. టెస్టుల్లో 45 వికెట్లు, 920 పరుగులు చేయగా, వన్డేల్లో 210 వికెట్లు, 4127 రన్స్ సాధించాడు. ఇక టీ20ల్లో 182 వికెట్లు పడగొట్టిన అతడు, 2492 పరుగులు నమోదు చేశాడు.

# నితీష్ స్థానంలో జురెల్ బరిలోకి దిగుతాడు

## టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే




సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరగనున్న రెండు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమవుతోంది.కోల్‌కతా వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న తొలి టెస్ట్‌లో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) 2025-27 సైకిల్‌లో భాగంగా జరుగుతున్న ఈ సిరీస్‌లో విజయమే లక్ష్యంగా ఇరు జట్లు సన్నద్దమవుతున్నాయి. ఈ సిరీస్‌లో గెలిచిన జట్లకు డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు మెరుగవనున్నాయి. దాంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఇంగ్లండ్ పర్యటనలో గాయపడిన వైస్ కెప్టెప్ రిషభ్ పంత్ ఈ సిరీస్‌తో రీఎంట్రీ ఇవ్వనున్నాడు. దాంతో తుది జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రిషభ్ పంత్ గైర్హాజరీలో ధ్రువ్ జురెల్ మెరుగ్గా రాణించాడు. వెస్టిండీస్‌తో సెంచరీ చేయడంతో పాటు సౌతాఫ్రికా-ఏతో రెండో అనధికార టెస్ట్‌ల్లో రెండు శతకాలు నమోదు చేశాడు. ప్రస్తుతం ధ్రువ్ జురెల్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. తుది జట్టులోకి తీసుకోవాలని ఫ్యాన్స్‌తో పాటు మాజీ క్రికెటర్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇద్దరు వికెట్ కీపర్లతో బరిలోకి దిగితే తుది జట్టులో నుంచి ఎవర్ని తప్పించాలనేది చర్చనీయాంశంగా మారింది. సాయి సుదర్శన్‌ను పక్కన పెట్టాలనే డిమాండ్ వ్యక్తమైంది. కానీ టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే మాత్రం నితీష్ కుమార్ రెడ్డి స్థానంలో ధ్రువ్ జురెల్ బరిలోకి దిగుతాడని హింట్ ఇచ్చాడు. తొలి టెస్ట్ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన డస్కాటే.. నితీష్ కుమార్ రెడ్డి తొలి టెస్ట్ ఆడే అవకాశం లేదన్నాడు. 'నితీష్ కుమార్ రెడ్డి విషయంలో మా వైఖరి మారలేదు. ఆస్ట్రేలియా పర్యటనలో అతనికి అవకాశం దక్కలేదు. కానీ సౌతాఫ్రికాతో సిరీస్ నేపథ్యంలో నెలకొన్న పోటీ కారణంగా అతనికి తుది జట్టులో ఆడే అవకాశం దక్కదని నేను భావిస్తున్నాను. బ్యాటింగ్ డెప్త్, స్పెషలిస్ట్ బౌలర్లతో జట్టును సమతూకంగా ఉంచుకోవడం కీలకం. కేవలం ఒక ఆల్‌రౌండర్ కోసం స్పెషలిస్ట్ ప్లేయర్‌ను పక్కనపెట్టాలని మేం అనుకోవడం లేదు. ధ్రువ్ జురెల్‌ను తుది జట్టులో ఆడుతాడు. అతను సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ధ్రువ్ జురెల్, రిషభ్ పంత్ ఇద్దరూ బరిలోకి దిగుతారు. ఈ ఇద్దరిలో ఒకరు లేకపోయినా నేను ఆశ్చర్యపోతాను.'అని ర్యాన్ టెన్ డస్కాటే చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటనలో వన్డే సిరీస్ ఆడిన నితీష్ కుమార్ రెడ్డి పక్కటెముకల గాయంతో టీ20 సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు.

# జడేజా,శాంసన్ ట్రేడ్‌కు బ్రేకులు వేసిన ఐపీఎల్ రూల్




ఐపీఎల్ 2026 రిటెన్షన్ దగ్గర పడుతున్న నేపథ్యంలో, మినీ వేలానికి ముందు తమ స్క్వాడ్‌లలో మార్పులు చేయడానికి ఫ్రాంచైజీలు ఇప్పటికే ట్రేడ్ చర్చల్లో ఉన్నాయి. నవంబర్ 15 రిటెన్షన్‌లకు చివరి రోజు కావడంతో, బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా ట్రేడ్ నియమాలను అర్థం చేసుకోవడం చాలా కీలకం. ఈ వ్యవస్థ జట్లను ఫ్రాంచైజీల మధ్య ఆటగాళ్లను ట్రేడ్ చేయడానికి అనుమతిస్తుంది. అయితే నిష్పాక్షికత, ఆటగాడి సమ్మతి, ఆర్థిక పారదర్శకతను ఇది నిర్ధారిస్తుంది. ఫ్రాంచైజీలు తాము ఆసక్తి ఉన్న ఆటగాళ్లపై వివిధ ఫ్రాంచైజీలతో చర్చలలో పాల్గొనడానికి స్వేచ్ఛగా ఉన్నప్పటికీ, ఆటగాడి సమ్మతి తప్పనిసరి. ఉదాహరణకు, ఒక ట్రేడ్ డీల్‌లో సంజు శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్‌లో చేరడానికి వీలవుతుంటే, రవీంద్ర జడేజా రాజస్థాన్ రాయల్స్‌లో చేరడానికి ఇష్టపడకపోతే, అతన్ని బలవంతం చేయలేరు. 2026 ట్రేడ్ ఫ్రేమ్‌వర్క్, ఇందులో పాలుపంచుకునే అన్ని పార్టీలకు సమానంగా ఉంటుంది. విదేశీ ఆటగాళ్లకు ఏదైనా ట్రేడ్‌కు ముందు వారి స్వదేశీ బోర్డుల నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ (%చీూజ%) అవసరం. ఫిట్‌నెస్, ఫీజు సమ్మతి: ఆటగాళ్లు వైద్యపరంగా ఫిట్‌గా ఉండాలి. ట్రేడ్ ఆమోదించడానికి ముందు రెండు ఫ్రాంచైజీలు అన్ని లీగ్ ఫీజులను పరిష్కరించాలి. అధికారిక ట్రేడింగ్ విండోలో జట్లు అపరిమిత ట్రేడ్‌లను చేయవచ్చు. %దీజజ×% పర్యవేక్షణ: బోర్డు ఖరారైన అన్ని ట్రేడ్‌లను నిర్ధారిస్తుంది, ప్రకటిస్తుంది, పారదర్శకతను నిర్వహిస్తుంది. ఒక సీజన్‌కు ఒక ట్రేడ్: ఒక ఆటగాడిని ఒక నిర్దిష్ట సీజన్‌లో ఒక్కసారి మాత్రమే ట్రేడ్ చేయవచ్చు. ట్రేడ్ విండో కాలపరిమితి: ట్రేడ్ విండో ఐపీఎల్ సీజన్ ముగిసిన వెంటనే తెరుచుకుంటుంది. వేలానికి ఒక వారం ముందు వరకు కొనసాగుతుంది. ఆటగాడు అధికారిక సమ్మతి పత్రంపై సంతకం చేయకుండా ట్రేడ్ జరగదు. అమ్ముతున్న, కొనుగోలు చేస్తున్న ఫ్రాంచైజీలు ట్రేడ్‌కు, దాని నిబంధనలకు పరస్పరం అంగీకరించాలి. ప్రతి ట్రేడ్‌కు అది చెల్లుబాటు కావడానికి ముందు బీసీసీఐ అధికారిక ఆమోదం అవసరం. కొనుగోలు చేసే ఫ్రాంచైజీ మొదట మరొక జట్టు నుంచి ఆటగాడి కోసం బీసీసీఐకి 'ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్' పంపుతుంది. ఆ తర్వాత బీసీసీఐ ఆటగాడి ప్రస్తుత ఫ్రాంచైజీకి తెలియజేస్తుంది. దానికి స్పందించడానికి 48 గంటల సమయం ఉంటుంది. అంగీకరించినట్లయితే, ఆటగాడికి సమ్మతి పత్రం పంపబడుతుంది. ఒకసారి సంతకం చేసి, బీసీసీఐ కి సమర్పించిన తర్వాత, ట్రేడ్ చర్చలు అధికారికంగా ప్రారంభమవుతాయి. కొత్త జట్టు అధిక జీతం ఆఫర్ చేస్తే, అదనపు మొత్తం ఆటగాడు, అమ్ముతున్న ఫ్రాంచైజీ మధ్య విభజించబడుతుంది. జీతం కోత ఉంటే, ఆటగాడు రాతపూర్వకంగా అంగీకరించాలి. బీసీసీఐ ఆమోదం అవసరం. మొత్తం లీగ్ ఫీజును సమయానికి చెల్లించాలి. పెండింగ్‌లో ఉన్న ఏవైనా మొత్తాలు ట్రేడ్‌ను నిరోధించవచ్చు. నిబంధనల ఉల్లంఘనలు, ఆసక్తి వైరుధ్యాలు లేదా అక్రమాలను కనుగొంటే బీసీసీఐ ట్రేడ్‌లను రద్దు చేయవచ్చు లేదా తిరస్కరించవచ్చు. వేలం సమతుల్యతను కొనసాగించడానికి ప్రతి ట్రేడ్ తర్వాత ఫ్రాంచైజీ పర్స్ విలువ దానికి అనుగుణంగా సర్దుబాటు చేయబడుతుంది.




# చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లు లేనట్లేనా!

2026 ఐపీఎల్ ప్రారంభానికి ఐదు నెలల సమయం ఉన్నా, రోజుకో కొత్త వార్త బయటకు వస్తోంది. ఇన్ని రోజులు ఆటగాళ్ల రిటెన్షన్, ట్రేడింగ్ గురించి వార్తలు రాగా తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు హోం గ్రౌండ్ మ్యాచ్?లకు సంబంధించి ఓ ప్రచారం జరుగుతోంది. వచ్చే సీజన్?లో ఆర్సీబీ తమ హోం గ్రౌండ్? మ్యాచ్?లను బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆడడానికి అనుమతి లభించకపోవచ్చని సమాచారం.ఆర్సీబీ విజయోత్సవాల సందర్భంగా, 2025 జూన్? 04న బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 10 మంది మృతి చెందారు. దీంతో స్టేడియం సామర్థ్యం, ప్రేక్షకుల భద్రతపై అనేక అనమానాలు తలెత్తాయి. అప్పట్నుంచి చిన్నస్వామిలో అంతర్జాతీయ మ్యాచ్?లు ఒక్కటి కూడా నిర్వహించలేదు. అంతేకాకుండా వచ్చే ఏడాది భారత్, శ్రీలంక సంయుక్త వేదికలుగా జరగనున్న టీ20 వరల్డ్?కప్?లోనూ చిన్నస్వామి స్టేడియాన్ని పరిగణలోకి తీసుకోలేదు.దీంతో ఐపీఎల్ నిర్వాహకులు కూడా వచ్చే సీజన్?కు చిన్నస్వామిలో మ్యాచ్?లు నిర్వహించేందుకు అనుమతి నిరాకరించారని తెలుస్తోంది. ఐపీఎల్ అనగానే ప్రతీ మ్యాచ్?కూ స్టేడియం హౌస్?ఫుల్ అవుతుంది. అందుకే ప్రేక్షకుల భద్రతా దృష్ట్యా నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉందట. దీంతో ఆర్సీబీ తమ హోం గ్రౌండ్ మ్యాచ్?లను వేరే స్టేడియానికి షిఫ్ట్ చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.వచ్చే సీజన్?లో ఆర్సీబీ హోం గ్రౌండ్ మ్యాచ్?లన్నీ పుణె స్టేడియంలో ఆడే ఛాన్స్ ఉంది. మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీల మధ్య చర్చలు జరిగాయి. ఈ మేరకు ఎమ్?సీఏ సెక్రటరీ కమలేశ్ పిసల్ దీనిపై స్పష్టతనిచ్చారు. అయితే డిసెంబర్?లో జరగనున్న మినీ వేలం తర్వాతే దీనిపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన మీడియాతో తెలిపారు.'ఈ విషయం ప్రస్తుతానికి చర్చల దశలోనే ఉంది, ఇంకా కన్ఫార్మ్ కాలేదు. గత సీజన్?లో తొక్కిసలాట కారణంగా కర్ణాటకలో ఆర్సీబీకి అనుమతి నిరాకరించే ఛాన్స్ ఉంది. అందుకే వాళ్లు ఒక స్టేడియం కోసం వెతుకుతున్నారు. ఈ క్రమంలోనే పుణె స్టేడియంలో హోం గ్రౌండ్ మ్యాచ్?లు నిర్వహించుకునేలా మేం వాళ్లకు ఈ ఆఫర్ ఇచ్చాము. వాళ్లు ఇతర స్టేడియాలను కూడా చూస్తున్నారు. ఇంకా ఏదీ ఫైనలైజ్ కాలేదు. దీనిపై మినీ వేలం ముగిసిన తర్వాతే స్పష్టత వస్తుంది. అయితే అంతా అనుకున్నట్లు జరిగితే, పుణె స్టేడియం ఆర్సీబీ హోం మ్యాచ్?లకు ఆతిథ్యం ఇవ్వడం దాదాపు ఖాయమవుతుంది' అని పిసల్ మీడియాకు వెల్లడించారు. ఇది ఆర్సీబీ ఫ్యాన్స్?ను నిరాశ పర్చే వార్త. ఐపీఎల్?లో అత్యంత ఎక్కువ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న జట్లలో ఆర్సీబీ ఒకటి. అక్కడి ఫ్యాన్స్ అంతా ఆర్సీబీ హోం మ్యాచ్?లకు వేల సంఖ్యలో చిన్నస్వామి స్టేడియానికి వచ్చి ఎంకరేజ్ చేస్తుంటారు. ఒకరకంగా ఆర్సీబీకీ కూడా సొంత అభిమానులే బలం. కానీ ఇప్పుడు పుణెకు మ్యాచ్?లు షిఫ్ట్ అయితే మాత్రం కర్ణాటకలో ఉన్న లోకల్ అభిమానులు మాత్రం నిరాశ చెందడం పక్కా!

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# 36 ఏళ్ల తరవాత శివ రీ రిలీజ్



## ఆర్జీవీ, నాగ్‌లతో సందీప్ వంగా చిట్‌చాట్

నాగార్జున రామ్‌గోపాల్ వర్మకాంబినేషన్‌లో వచ్చిన హిట్ మూవీ 'శివ' 36 ఏళ్ల తర్వాతఈ నెల 14న రీ రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నాగ్, ఆర్జీవీలతో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా చిట్‌చాట్ నిర్వహించారు. 'శివ' 36 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్లలో సందడి చేయ-ుబోతోంది! ఫ్యాన్స్ కోసం ప్రత్యేకమైన సంబరాలు ప్లాన్ చేశారు. ఈ వీడియోలో మూడు జంటల మధ్య సరదా, క్రేజీ ముచ్చట్లు, వెనుకబడిన హిట్ మూవీ రహస్యాలు ఇలా ఫ్యాన్స్‌కి స్పెషల్ ఎమోషనల్ మినిట్స్ పంచుకోబోతున్నారు. ఇది కేవలం ఇంట్రెస్టింగ్ వీడియో మాత్రమే కాదు, నోస్టాల్జిక్ ట్రిప్ కూడా! సందీప్, నాగ్, ఆర్జీవీ మ్యూచువల్ బాండ్, సినిమా మేకింగ్ వెనుక ఉన్న స్టోరీస్, ఫన్ రియాక్షన్స్ చూపించడంతో వీడియో మరింత స్పెషల్ అయింది.



## నాని ప్యారడైజ్ కోసం భారీ సెట్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని దసరా డైరెక్టర్‌తో ది ప్యారడైజ్ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీలో మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే లాంచ్ చేసిన నాని లుక్‌తోపాటు మోహన్ బాబు పోస్టర్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి కీ రోల్ పోషిస్తోంది. సోనాలి కులకర్ణి ఈ చిత్రంలో నాని తల్లిగా కనిపించనుంది. కాగా ది ప్యారడైజ్ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. ఇప్పుడొక ఆసక్తికర వార్త నాని అభిమానుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఇంతకీ విషయమేంటంటే ది ప్యారడైజ్ కోసం హైదరాబాద్‌లో ఏకంగా రూ.7.5 కోట్లతో హౌస్ సెట్ వేస్తున్నారట. ఫలక్‌నుమా ప్యాలెస్‌ను గుర్తుకుతెచ్చేలా ఉండబోతున్న ఈ ఇంటిని అల్యూమినియం ఫ్యాక్టరీలో నిర్మిస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ వార్తతో నాని టీం ఈ సారి ఏదో పెద్ద ప్లానే వేసిందని తెగ చర్చించుకుంటున్నారు. ఇక డిసెంబర్ చివరికల్లా లేదా జనవరి మొదట్లో ఈ మూవీ నుంచి మరో గ్లింప్స్ లాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తుందట. మరి దీనిపై రాబోయే రోజుల్లో మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఈ మూవీలో కిల్ ఫేం రాఘవ్ జుయల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీని ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓ వైపు బ్లాక్ బస్టర్ దసరా కాంబో రిపీట్ అవడం, మరోవైపు జెర్సీ, గ్యాంగ్ లీడర్ తర్వాత నాని-అనిరుధ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ది ప్యారడైజ్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.



## మందాకిని... 'గ్లోబ్ ట్రాటర్' నుంచి ప్రియాంక చోప్రా డైనమిక్ లుక్ విడుదల

సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్... సూపర్ స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రాబోతున్న 'గ్లోబ్ ట్రాటర్' సినిమా నుంచి ఓ అదిరిపోయే అప్డేట్ వచ్చింది. ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తున్న గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రా ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం బుధవారం విడుదల చేసింది. ఈ చిత్రంలో 'మందాకిని' అనే పాత్రలో ప్రియాంక కనిపించనున్నారు. ఆమె వస్తోంది... ఆమే మందాకిని అనే క్యాప్షన్‌తో దర్శకుడు రాజమౌళి తన సోషల్ మీడియా ఖాతాలో ఈ పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ లుక్‌లో ప్రియాంక చోప్రా చీరకట్టులో, హీల్స్ ధరించి, చేతిలో పిస్టల్ తో ఎంతో డైనమిక్‌గా, పవర్‌ఫుల్‌గా కనిపిస్తూ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేశారు. ఈ పోస్టర్ విడుదలైన క్షణాల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మహేశ్-రాజమౌళి సినిమా కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ఈ అప్డేట్ కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. చిత్రం తర్వాత రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై అంతర్జాతీయ స్థాయిలో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఆఫ్రికన్ అడవుల నేపథ్యంలో సాగే గ్లోబల్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. మహేశ్ బాబు కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో, పాన్-వరల్డ్ స్థాయిలో ఈ సినిమాను శ్రీ దుర్గా ఆర్ట్స్ పతాకంపై నిర్మిస్తున్నారు.సినిమాలో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కుంభ అనే క్రూరమైన విలన్ పాత్ర పోషిస్తున్నారు. ఇక రాజమౌళి ఆస్థాన సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.





## ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి సమంత

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యాపార రంగంలో కూడా తనదైన ముద్ర వేస్తోంది. కొంతకాలం ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత కారణాలతో సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, ఇప్పుడు మళ్లీ పూర్తి స్థాయిలో ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి వచ్చింది. వరుసగా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ, నిర్మాతగా కూడా కొత్త ప్రయోగాలు చేస్తోంది. తాజాగా సమంత తన సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' కింద 'మా ఇంటి బంగారం' అనే సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా పూజా కార్యక్రమం ఇటీవలే ఘనంగా జరిగింది. ఇందులో సమంతతో పాటు దిగంత్, గుల్షన్ దేవయ్య ప్రధాన పాత్రల్లో నటించగా, సీనియర్ నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాను రాజ్ నిడుమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి సమంత నిర్మిస్తున్నారు. ఇక సినిమాలతో పాటు సమంత వ్యాపార రంగంలో కూడా వేగంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే ఆమె క్లాతింగ్ బ్రాండ్‌ను విజయవంతంగా నడుపుతోంది. ఆ తర్వాత పెర్ఫ్యూమ్ బిజినెస్‌లో అడుగు పెట్టిన సామ్, ఇప్పుడు మరోసారి కొత్త వెంచర్‌ను ప్రారంభించింది. తాజాగా సమంత మరో కొత్త క్లాతింగ్ బ్రాండ్‌ను లాంచ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ప్రమో వీడియోను షేర్ చేసింది. వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖులు సమంతకు శుభాకాంక్షలు తెలుపుతూ .. 'సామ్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా సక్సెస్ అవ్వాలి,ఎప్పుడూ యూనిక్‌గా ఉంటుంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. కొత్త వ్యాపార ప్రయాణం మొదలెట్టిన సమంత ఇప్పుడు నిజంగానే ఒక హ్యాపీ మోడ్‌లో ఉన్నట్టుంది!



## బెడ్ సీన్స్ చేసేప్పుడు నలిగిపోక తప్పదు

### మళయాల బ్యూటీ దివ్య స్వీయానుభవం

ఇప్పటి సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో రొమాన్స్‌కి బదులుగా లిప్‌లాక్‌లు, బెడ్‌సీన్స్ ఎక్కువవుతున్నాయి. ప్రేక్షకులు ఏమి కోరుకుంటే అదే చూపిస్తున్నామని మేకర్స్ అంటున్నారు. అయితే ఇవి నటించడం అంత ఈజీ కాదని నటి దివ్య పిళ్ళై స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్స్ జాబ్ నుంచి సినిమా రంగంలోకి అడుగుపెట్టిన ఈ మలయాళ బ్యూటీ, తెలుగు ప్రేక్షకులకు 'తగ్గేదేలే' సినిమాలో హీరోయిన్‌గా గుర్తుంది. ఆ సినిమాలో లిప్‌లాక్ సీన్ చేసిన దివ్య, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ అనుభవం గురించి చెప్పింది. తాను మొదటగా మలయాళంలో 'కళాపురుష్' సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్ చేశా. ఫస్ట్ నో చెప్పా చుట్టూ కెమెరాలు, జనం ఉన్నప్పుడు అసౌకర్యంగా అనిపించింది. కానీ దర్శకుడు కట్ చెప్పే వరకు నటించాల్సిందే. ఆ సమయంలో ఏం చేసినా భరించాల్సిందే.. కెమెరా ఆన్ అయిన తర్వాత నటుడు, నటి ఇద్దరూ క్యారెక్టర్‌లో లీనం కావాలి. లిప్‌లాక్ లేదా బెడ్‌సీన్ చేస్తున్నప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా, ఆ ఫీలింగ్ ఫేస్‌లో కనిపించకూడదు. సీన్ పూర్తయ్యేవరకు సహ నటుడు ఏం చేసినా కూల్‌గా ఉండాలి. ఎందుకంటే ప్రేక్షకుడు చూస్తే అది ఫేక్‌గా కాకుండా నేచురల్‌గా కనిపించాలని చెప్పుకొచ్చింది దివ్య. అలాగే, 'నేను గ్లామర్ రోల్స్ చేసినా, స్క్రిప్ట్‌కి తగ్గట్టు చేస్తాను. ఎప్పుడూ లిమిట్స్ దాటను. ప్రేక్షకులు నన్ను నటిగా మాత్రమే చూడాలని కోరుకుంటానని తెలిపింది. కాగా ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో.. కొందరు నెటిజన్లు ఆమె ప్రొఫెషనలిజాన్ని ప్రశంసిస్తుంటే, మరికొందరు ఇలాంటి సీన్స్ అవసరమా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దివ్య ప్రస్తుతం రెండు మలయాళ సినిమాలు, ఒక తెలుగు వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
12 నవంబర్ 2025



# రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేద్దాం

- హలో మాల - చలో ఢిల్లీ....
- జాతీయ మాల మహానాడు రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్..



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాతీయ మాల మహానాడు చందుర్తి మండల అధ్యక్షులు ఆశీనిపర్తి యేసుకుమార్ అన్నారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్లా జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ గారికి పూలమాల వేసి ఢిల్లీలో జరిగే రాజ్యాంగ హక్కుల సాధన సభ బుధవారం కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు.ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్, చందుర్తి మండల అధ్యక్షులు ఆశీనిపర్తి యేసుకుమార్, ఉపాధ్యక్షులు నీరటి. ప్రసాద్,చందుర్తి మాల సంఘం అధ్యక్షులు బత్తుల. శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు పాటి జ్యోతికుమార్, మూడపల్లి మాల సంఘం అధ్యక్షులు నీరటి. సురేష్, కార్యవర్గ సభ్యులు,బండ శ్రీనివాస్ ఆశీనిపర్తి సురేష్ బత్తుల అశోక్, బత్తుల ప్రభాకర్, రాగుల సుబ్రహ్మణ్యం, బత్తుల వసంత్, తదితరులు పాల్గొన్నారు.

# అపోలో మెడికల్ కాలేజీలో ఘనంగా వైట్ కోట్ వేడుక



వైద్య వృత్తిలోకి తొలి అడుగు...

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, నవంబర్ 12ః వైద్య వృత్తి పట్ల గౌరవం, సేవాభావం, నిబద్ధతతో ముందుకు సాగాలనే సంకల్పంతో ది అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఏఐఎంఎస్ఆర్), చిత్తూరులో 2025 బ్యాచ్ ఎంబీబీఎస్ విద్యార్థుల వైట్ కోట్ వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు. వైద్య విద్యార్థుల జీవితంలో వైద్య వృత్తిలోకి తొలి అడుగుగా భావించబడే ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా ది అపోలో యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ ప్రధాన అతిథిగా, సిఎంసి వేలూరు ప్రముఖ వైద్య నిపుణురాలు డా. మార్గరెట్ శాంతి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఏఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె. అగస్టిన్, అసోసియేట్ డీన్లు డాక్టర్ రమ్యా రామకృష్ణన్, డాక్టర్ ఉషా అదిగా హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. డా. ఉషా అదిగా స్వాగత ప్రసంగంలో మాట్లాడుతూ వైట్ కోట్ అనేది కేవలం వస్త్రం కాదు, వైద్య వృత్తి విలువల ప్రతీక అని పేర్కొన్నారు. అనంతరం విశిష్ట అతిథి డా. మార్గరెట్ శాంతి మాట్లాడుతూ "మనసులో దయ, చేతుల్లో నైపుణ్యం కలిగినవారే నిజమైన వైద్యులు. రోగి నమ్మకాన్ని కాపాడటం వైద్య విద్యార్థుల ప్రధాన కర్తవ్యం" అని అన్నారు. వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ, వైట్ కోట్ వేడుక విద్యార్థి జీవితంలో పవిత్రమైన మలుపు అని అన్నారు. ఇది కేవలం జ్ఞానానికి ప్రతీక మాత్రమే కాకుండా, బాధ్యతకు కూడా సూచిక అని ఆయన పేర్కొన్నారు. అపోలో గ్రూప్ ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యరంగంలో అగ్రగామిగా నిలిచిందని, 75 ఆసుపత్రులు, 12,000 పడకలు, 6,000కు పైగా ఫార్మసీలతో అపోలో గ్రూప్ ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలో విశిష్ట స్థానాన్ని సంపాదించిందని వివరించారు. అంతర్జాతీయ గుర్తింపు పొందిన ఈ సంస్థలో మీరు నేర్చుకునే ప్రతి పాఠం, ప్రతి అనుభవం మీ వైద్య జీవనానికి పునాది అవుతుంది. ఇక్కడి శిక్షణ పూర్తిచేసిన ప్రతి వైద్యుడు సేవాభావం, నైతికత, కరుణతో నిండిన వైద్యుడిగా ఆదర్శంగా నిలవాలి," అని ఆయన కోరారు.తరువాత విశిష్ట అతిథులు, విభాగాధిపతులు విద్యార్థులకు వైట్ కోట్లను అందజేశారు. అనంతరం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. బి.జి. రంగనాథ్ ఆధ్వర్యంలో విద్యార్థులు హిపోక్రాటిక్ ప్రమాణం చేశారు. వైద్య సేవ పట్ల కట్టుబాటు, మానవతా విలువల పట్ల నిబద్ధతతో ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అనాటమీ డిసెక్షన్ హాల్‌లో డా. టెరెసా రాణి మార్గదర్శకత్వంలో విద్యార్థులు క్యాడావరిక్ ఓత్ చేశారు. "శరీర దాతల వల్లే మానవ శరీర నిర్మాణం లోతుగా అర్థం చేసుకోవచ్చు. ఆ దాతల పట్ల గౌరవం చూపడం ప్రతి విద్యార్థి మొదటి బాధ్యత" అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు డా. అశోఖ్ కుమార్‌రెడ్డి, డా. రమ్యా ఆర్, డా. సవిత సెల్వం, డా. శ్రావణ దీప్తి, సుప్రియ, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నవభారత నిర్మాణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర

- జాతీయ సమైక్యవాదిగా పటేల్ స్ఫూర్తి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది
- 'యువత' ఆ మహనీయుని బాటలో నడిచి దేశం సేవకు అంకితం కావాలి
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**నేటి సాక్షి తిరుపతి(బాదూరు బాల) చిత్తూరు :** స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారతదేశ మొదటి ఉప ప్రధానమంత్రి, హెూం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నవభారత నిర్మాణంలో కీలకపాత్ర పోషించి , ప్రపంచానికే స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయితోత్సవాలను పురస్కరించుకొని, బుధవారం చిత్తూరులోని గాంధీ విగ్రహం కూడలి వద్ద నిర్వహించిన ఏక్తాదివస్ కార్యక్రమానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్య అతిథులుగా హాజరు కాగా.., జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,నగర మేయర్ కుమారి అముద, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా వారు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పుష్పాలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలు జాతీయ పతాకాన్ని చేత బూని, ఏక్తాదివస్ ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిత్తూరులోని గాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీలో విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ ర్యాలీ నగర పురవీధుల గుండా సాగింది. వందేమాతరం నినాదలతో మారుమ్రోగింది.ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ.భారత్ ఏకీకరణ కోసం దేశంలోని సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశం సమగ్రతను కాపాడడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిది కొనియాడారు. దీనికి గుర్తింపుగా, ఆయనకు "భారతదేశపు ఉక్కు మనిషి" అనే బిరుదు లభించిందన్నారు. ఈ నేపథ్యంలోనే అక్టోబర్ 31ని "జాతీయ ఐక్యత దినోత్సవం"గా జరుపుకుంటునామని తెలియజేశారు. ముఖ్యంగా యువత.. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో దేశ సేవకు అంకితం కావాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో.. చిత్తూరు టీడీపీ పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు జగదీష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వయంభు శ్రీ వైష్ణవిదేవికి ప్రత్యేక పూజలు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 12 :** చౌడేపల్లి మండలం పుదిపట్ల గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో అష్టమి సందర్భంగా అమ్మవారికి ,అభయాంజనేయ స్వామికి, నాగ భైరవ స్వామికి ఉదయ-ంమే ఆలయ అర్చకురాలు శ్రావణి పంచామృత అభిషేకం చేసి ,అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కుజదోషం ,సర్పదోషం, పెళ్ళికాను వారు నాగ భైరవ స్వామికి అష్టమి రోజున పంచదీపారాధన సమర్పించుకుంటారు. చౌడేపల్లి ,పుంగనూరు , ఇటుక నెల్లూరు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈరోజు ఉభయదారులుగా ఇటికినెల్లూరుకు చెందిన వెంకటరమణారెడ్డి దంపతులు, పుదిపట్లకు చెందిన మహేష్ రెడ్డి ధర్మపత్ని భారతీ వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా 14/11/2025 శుక్రవారం అమ్మవారికి 108 కళశాలతో అభిషేకము సౌందర్యలహరి పారాయణం, మరియు సుహాసిని పూజ జరుగును. ఈ కార్యక్రమం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు జరుగును. అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ జరుగును కావున భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గుడి నిర్మాతలు కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన..

కాంగ్రెస్ మరియు బిజెపి నాయకులు



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్ ):** గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసుకు ఉపేందర్ రెడ్డి వివాహము31,10,2025 శుక్రవారం నాడు వివాహము తిరుమల తిరుపతి దేవస్థానం లో వివాహము జరగగా తేదీ 12/11/2025 బుధవారం నాడు సాయిరాం గార్డెన్ అంగరంగ వైభవంగా రిసెప్షన్ వేడుకలు ఘనంగా జరిగాయి ముఖ్య అతిథిగా బిజెపి నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జువ్వాడి మన్మోహన్ రావు కొమ్మిరె రవీందర్ రెడ్డి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి చిట్కూరి అనంతరెడ్డి బుర్ర మల్లయ్య గౌడ్, టి యు డబ్ల్యూ జె ( ఐ జె యు) గన్నేరువరం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మేదరి శీను వాస్ సభ్యులు బుర్ర అంజయ్య గౌడ్ బుర్ర కోటేష్ గౌడ్ బుర్ర రాజ కోటి గౌడ్ తుమ్మ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ఆలయ అభివృద్ధికి రూ, 50 వేల రూపాయల విరాళం



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 12 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గలశ్రీశ్రీశ్రీ జల లింగేశ్వర ఆలయ అభివృద్ధి కోసం రూ, 50 వేల రూపాయలను మరికల్ పట్టణానికి చెందిన అడ్వకేట్ అయ్యప్ప గారు వీరశైవ సమాజం పట్టణ అధ్యక్షుడు శ్రీ గొబ్బూరు జగదీశ్వర్ గారికి పెద్దలు శ్రీ బసవరాజు, శ్రీ పొగాకు శివప్రసాద్ గారికి అందజేయడం జరిగింది.

# విజయవంతమైన వైద్య శిబిరం

హాజరైన మంత్రి వాకిటి శ్రీహరి.....



**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 12 :** బి కే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి,నేరెడ్గమ్ మఠం పంచమసిద్ధ లింగేశ్వరస్వామి ఈ క్యాంప్ లో 7 రకాల ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది మానవ సేవే మాధవ సేవ అని బి.ఆర్.కే ఫౌండేషన్ నిరూపిస్తుంది. ఇలాంటి క్యాంప్స్ మరిన్ని ఏర్పాటు చేసి ప్రజలకు మరింతా సేవ చేయాలన్నారు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ ఎమ్మెల్యే కుమారుడు ప్రత్యేక పూజలు

శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో



**నేటిసాక్షి శంకర్‌పల్లి: నవంబర్ 12:** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో బుధవారం మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారుడు (క్యాబినెట్ హెూదా) బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కుమారుడు రజిత్ రెడ్డి, కీర్తి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే కుమారుడిని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రమోద్, కమిటీ సభ్యులు ఉన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## మాజీ సర్పంచ్ కృష్ణయ్య మృతికి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నివాళులు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** పాకాల మండలం, గానుగ పంట పంచాయతీ మాజీ సర్పంచ్ వీరిశెట్టికృష్ణయ్య మృతికి చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నివాళులు అర్పించారు. గానుగపెంట పంచాయతీ చిన్న పాపయ్య గారి పల్లి గ్రామనికి చెందిన కృష్ణయ్య బుధవారం ఆకస్మికంగా మరణించారు. ఆ విషయం తెలుసుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆ ఇంటికి చేరుకుని కృష్ణయ్య పార్థివదేహానికి నివాళులు అర్పించారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డితో పాటు పాకాల మండల పార్టీ అధ్యక్షుడు నంగా నరేష్ రెడ్డి, ఎంపీపీ లోకనాథం, మునీర్ బాయ్, కపిలేశ్వర్ రెడ్డి, మునిరత్నం రెడ్డి, పవన్‌కుమార్, యతీష్‌రెడ్డి, చంటి, గురుదేవ్, గంగులు, వెంకటరమణారెడ్డి, రవి, నాగభూషణం, గిరిధర్‌లు నివాళి అర్పించిన వారిలో వున్నారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే తిరుపతి రూరల్ మండలం కుంట్రపాకం హరిజనవాడకు చెందిన ఎంపీటీసీ రెడ్డెయ్య తండ్రి వెంకటముని రెండు రోజుల క్రితం మరణించారు. ఆ విషయం తెలుసుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో కుంట్రపాకం సర్పంచ్ శుభ పద్మనాభరెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు కరమలవల్లీ, రఫిక్చె భాషాలు వున్నారు.

## గాలికుంటు టీకా నివారణ



**నేటి సాక్షి గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్):** మండల కేంద్రమైన గన్నేరువరం గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు టీకా నివారణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్ రెడ్డి జేవివో అభిషేక్ రెడ్డి విజయభాస్కర్ రెడ్డి బుర్ర దేవరాజ్ అజయ్ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు

## హరిణి కి ప్రశంస పత్రం

**కరీంనగర్ జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పతి చేతుల మీదుగా**



**నేటి సాక్షి గన్నేరువరం, బుర్ర అంజయ్య గౌడ్:** మండలంలోని జంగా పెల్లి గ్రామానికి చెందిన తాడూరి రవిచంద్ర రెడ్డి సునీత గారి దంపతుల కుమార్తె హరిని తెలంగాణ రాష్ట్ర అర్చరి పోటీలు స్టేట్ ఛాంపిన్ షిప్ లో మెడల్ సాధించిన జూనియర్ నేషనల్ కి సాధించిన సందర్భంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పతి గారు ప్రశంస పత్రంతో పాటు ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అభినందించారు

## హెల్మెట్ తప్పనిసరి గా పెట్టుకోవాలి

**కర్లపాలెం ఎస్సై రవీంద్ర**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** వాహనం నడిపేవాళ్ళు కు హెల్మెట్,కారు నడిపే డ్రైవర్ తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలి అని ఎస్సై రవీంద్ర అన్నారు.కర్లపాలెం బాపట్ల జాతీయ రహదారిలో వాహన తనిఖీనిర్వహించారు.వాహనాలకు సంబంధించిన పత్రాలు లేకపోతే వారికి అపరాధ రుసుం విధించారు.ప్రతి రోజు వాహనాల తనిఖీ వుంటుందన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయరాదని వాహనదారులకు అవగాహన కల్పించారు.ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు

# వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై నిరసన 'గళం'..!

- తిరుచానూరులో నిరసన ర్యాలీ చేపట్టిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా తరలి వచ్చిన నేతలు
- రెండేళ్లలో 2450 ఎంబీబీఎస్ సీట్లు కోల్పోయిన విద్యార్థులు
- చంద్రబాబు ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డ యువత



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** గత ప్రభుత్వంలో కట్టించిన వైద్య కళాశాలలను ప్రభుత్వం తరపున నిర్వహించకుండా పీపీపీ పద్ధతిలో ప్రైవేటీకరణ చేయడానికి ప్రభుత్వం సంకల్పించడంతో అందుకు వ్యతిరేకంగా వైఎస్ఆర్‌సీపీ నేతలు నిరసన గళం వినిపించారు. కేంద్ర పార్టీ కార్యాలయం ఇచ్చిన ఆదేశాల మేరకు చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరుచానూరు ఘంటశాల విగ్రహం నుంచి పంచాయతీ కార్యాలయంకు వరకు భారీ ర్యాలీ జరిగింది. అమ్మవారి సన్నిధిలో జరుగుతున్న నిరసన ర్యాలీకి చంద్రగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు తరలివచ్చారు. తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు గ్రామలలోని ఘంటశాల విగ్రహం వద్దకు చేరుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రభుత్వ తీరును ఎండగడుతూ నిరసనలను హోరెత్తించారు. చంద్రబాబు ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెట్టారు. ప్రభుత్వం తరపున మెడికల్ కాలేజీలను నిర్వహించడం చేతకాకుండా ప్రైవేటీకరణ చేయాలని చూడటం వారి"చేతకాని తనానికి నిదర్శనమని మండిపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వం పేదలకు వైద్య విద్య, మెరుగైన వైద్యాన్ని దూరం చేయడానికి కంకణం కట్టుకుందని, అందులో భాగమే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయమని పార్టీలోని పలువురు ముఖ్య నేతలు ఆరోపించారు. ముందుగా చంద్రగిరి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరినీ పలుకరించి ర్యాలీకి సన్నద్ధం చేశారు. అనంతరం ఘంటశాల విగ్రహం నుంచి బయలుదేరిన ర్యాలీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లకార్డులు చేతబట్టుకుని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ అమరావతి నిర్మాణం చేయడానికి లక్షల కోట్లు అప్పులు చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం కేవలం 5వేల కోట్లు ఖర్చు పెట్టి వైద్య కళాశాలలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేరా..? అని ప్రశ్నించారు. అదేమీ పెద్ద సమస్య కాదని, పేదలకు వైద్య విద్యను దూరం చేయడానికి చంద్రబాబు ప్రభుత్వం చేసిన కుట్రలో భాగమే ప్రైవేటీకరణ అంశమన్నారు. కమీషన్ల కోసం ప్రభుత్వ నిధులతో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి పెడుతున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంపై రాజకీయ కక్షలు పెట్టుకుని ఆ ప్రభుత్వంలో వైఎస్ జగన్ నిర్మించిన మెడికల్ కాలేజీలను అలాగే వదలేశారని, ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారన్నారు. అలా చేయడం వల్ల రెండేళ్లలో 2450 ఎంబీబీఎస్ సీట్లును ఏపీకి చెందిన విద్యార్థులు కోల్పోవాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సరైన భవనాలు లేకున్నా అనుమతులు తెచ్చుకుని మెడికల్ కాలేజీలను నిర్వహిస్తుంటే ఏపీలో వున్న భవనాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారన్నారు. తక్షణం ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకుంటే జగనన్న నాయకత్వంలో ప్రజా ఉద్యమన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**ప్రభుత్వ తీరుపై యువత మండిపాటు**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశంపై ప్రభుత్వ తీరును యువత తిరస్కరిస్తూ అనేక రకాల విమర్శలతో మండిపడ్డారు. సీఎం డౌన్.. డౌన్.. ప్రైవేటీకరణను వెంటనే ఆపాలి.. మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలి.. చేతకాని సీఎం డౌన్..డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టడం వల్ల పోలీసులు అప్రమత్తమై సర్దుబాటు చేసే ప్రయత్నం చేసినప్పటికీ నాయకులు, కార్యకర్తలు వినిపించుకోక మరింత గట్టిగా అరుస్తూ ముందుకు కదిలారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంకు చేరుకుని అక్కడ విధులు నిర్వహించే పంచాయతీ ఈఓ మణికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గొర్రెల పెంపకందారులను పరామర్శించిన మాజీ మంత్రి



- నేటి వరకు 62 గొర్రెలు చనిపోయాయని మాజీ మంత్రి కొప్పులతో తమ గోడు వెళ్లబోసుకున్న బాధిత గొర్రెల పెంపకం దార్లు

**నేటి సాక్షి, ధర్మారం (నవంబర్ 12) :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పెర్కపల్లి గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం విషాహారం తిని పదుల సంఖ్యలో గొర్రెలు మరణించగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బాధిత గొర్రెల పెంపకం దారులతో చరవాణిలో మాట్లాడి పరామర్శించారు. అధైర్య పడద్దని వారిలో మనోధైర్యం నింపి త్వరలోనే గ్రామానికి వచ్చి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. అన్నట్లుగానే బుధవారం పెర్కపల్లి గ్రామానికి మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెళ్లి గొర్రెల పెంపకం దారులను పరామర్శించి జరిగిన సంఘటన గురించి తెలుసుకొన్నారు. విషాహారం తిని నేటి వరకు 62 గొర్రెలు మరణించయాని బాధిత గొర్రెల పెంపకం దారులు వాపోయారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి మాకు ఎలాంటి సహాయం అందలేదని కనీసం అనారోగ్యం పాలైన వాటికి మందులు కూడా ఇస్తలేరని తమ గోడు వెళ్లబోసుకున్నారు. అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండల పశు వైద్యాధికారి, పెద్దపల్లి జిల్లా పశు వైద్యాధికారితో ఫోన్లో మాట్లాడి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా చర్యలు తీసుకుని నష్ట పరిహారాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ... విషాహారం తిని 62 గొర్రెలు చనిపోతే ప్రభుత్వానికి గాని, ఇక్కడి మంత్రికి గానీ చలనం వస్తలేదని మండి పడ్డారు. బాధితులను అదుకునే కనీస సోయి కూడా వారికి లేదని విమర్శించారు. కనీసం అనారోగ్యం పాలైన వాటికి మందులు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో పాలకులు, అధికారులు ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి తక్షణమే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి బాధితులకు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బాధితుల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా క్షేత్రం లో పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గూడు లేని నిరుపేదలను గుర్తించండి..

- సొంతింటి కలను సాకారం చేయండి
- ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పనిచేయండి..
- అధికారులకు దిశా నిర్దేశం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్
- లబ్ధిదారులకు ఇంటి తాళాలను అందజేసిన ఎంపీ, ఎమ్మెల్యేలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు :** గూడు లేని నిరుపేదను గుర్తించి, వారి సొంతింటి కలను సాకారం చేయాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ జిల్లా యంత్రాంగానికి సూచించారు. అదే సమయంలో ప్రభుత్వ ఆశయానికనుగుణంగా పనిచేసి ,కూటమి సర్కార్ ప్రతిష్టను పెంచాలని తెలియజేశారు.రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ కూటమి ప్రభుత్వం కీలక ఘట్టానికి శ్రీకారం చుట్టిన నేపధ్యంలో.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, అధికారంలోకి వచ్చిన 17 నెలల వ్యవధిలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద 3 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించిన విషయం విదితమే.., బుధవారం సామూహిక గృహ ప్రవేశాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చంద్రబాబు అన్నమయ్య జిల్లా నుంచి వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్తూరు అర్బన్, తిమ్మసముద్రంలో నిర్వహించిన నూతన గృహాలకు సంబంధించి , లబ్ధిదారులకు తాళాలు అప్పజెప్పే కార్యక్రమానికి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,నగర మేయర్ కుమారి అముద, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు,చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత తదితరులు హాజరై.., లబ్ధిదారులకు స్వయంగా తాళాలను అందజేశారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో చిత్తూరు ఎం.పి. దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడారు.నిరుపేదల కడగండ్లను తీర్చడమే కూటమి సర్కార్ లక్ష్యం అన్నారు. అధికారి యంత్రం కూడా ఆ దిశగా పనిచేయడం అభినందనీయమన్నారు. అర్హులైన నిరుపేదల సొంతింటి కలను సహకారం చేసే దిశగా తమ వంతు కృషి చేస్తామన్నారు. మరి ముఖ్యంగా అధికారులు ప్రభుత్వ ఆశయాన్ని గుర్తించి, అందుకు అనుగుణంగా తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించాలని వారు సూచించారు. అప్పుడే ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు టీడీపీ పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బాబు, కార్పోరేటర్ అశోక్, నగర టిడిపి అధ్యక్షుడు నరేష్, నాయకులు గోపాల కృష్ణ,,రాణెమ్మ, రాజశేఖర్ నాయుడు, కూటమి నాయకులు,కార్యకర్తలు, జిల్లా హౌసింగ్ శాఖ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# బిజెపి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా యం. పుష్పరెడ్డి



- బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషీధరాజు అభినందన సభలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన పుష్పరెడ్డి
- నిషీధరాజు అభినందన సభలో పుష్ప రెడ్డికి అభినందనల వెల్లువ

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి రూరల్,నవంబర్ 12:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నియమితులైన సందర్భంగా తిరుచానూరులో బుదవారం ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు బిజెపి నేతలు హాజరై నిషీధ రాజుకు పెద్ద ఎత్తున సన్మానం చేసి అంభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో తిరుచానూరుకు చెందిన విజయ గణపతి ఆలయ ధర్మకర్త,బిజెపి నాయకురాలు పుష్పరెడ్డి, తిరుపతి రూరల్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా నియమితులైన సందర్భంగా వారు హాజరైన పార్టీ ప్రముఖులను, నాయకులను కలిసి తనకి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా నియమిం చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నిషీధ రాజుకు పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నిషీధరాజు, పుష్పరెడ్డి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ , తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్,టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలాఆనంద్ ,శ్రీకాళహస్తిరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యురాలు కోలా విశాలాక్షి , బిజెపి సీనియర్ మహిళా నాయకురాలు గాలి పుష్ప లత,తిరుచానూరు బిజెపి నాయకులు విజయ్ కుమార్, ఇంద్రా రెడ్డి,రూపేష్ కుమార్ ,నాగరాజు రెడ్డి,రమణ తదితరులను తన భర్త టాక్ ఆఫ్ ది టౌన్ పత్రిక అధినేత మునిరామ్ రెడ్డి దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పుష్ప మునిరామ్ రెడ్డి దంపతులను అభినందిస్తూ, పార్టీ కోసం,హిందూ ధర్మం కోసం,సమాజం పట్ల మీరు చేస్తున్న సేవలకు తగిన గుర్తింపు లభించిందని కొనియాడారు.

# వైభవంగాశ్రీ మృత్యుంజయ కాళభైరవ హెూమం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల ) రామచంద్రపురం :** మండలంలోని రాయల చెరువు లో వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో బుధవారంశ్రీ కాలభైరవ నవరాత్రుల ఉత్సవాల లో భాగంగా శ్రీ కాలభైరవ జయంతి సందర్భంగా కుర్తాళం సిద్దేశ్వరీ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి వారి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో శ్రీ కాలభైరవ స్వామి కి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శత సహస్ర మాషచక్ర (లక్ష మినప గారెలతో) నిర్వహిస్తున్న హెూమలలో భాగముగా ఎనిమిదవ రోజు 11,116 మాషచక్ర ములతో కాల, అకాల మృత్యుగండములను తొలగించి దీర్ఘాయువును ప్రసాదించే శ్రీ మృత్యుంజయ కాల భైరవ హెూమము నిర్వహించారు. పూజ్య మాతాజీ వారు, పూజ్య స్వామివారికి 500 కేజీల వివిధ రకాల పుష్పాలతో పుష్పాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరూ భక్తుల చేత పుష్పాలను సమర్పించే మహాభాగ్యాన్ని కల్పించడం విశేషం. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేసారు

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



- పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ
- రైతుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతానన్న ఎమ్మెల్యే


**నేటి సాక్షి, బెజ్జంకి :** బెజ్జంకి మండలంలోని ముత్తన్నపేట గ్రామంలో ఉన్న మణికంఠ పత్తి మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ సంవత్సరం ప్రకృతి వైపరీత్యాలతో తీవ్రంగా నష్టపోయారని, విత్తినప్పుడు అనావృష్టి, కోత సమయంలో అతివృష్టి కారణంగా పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు .రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మిల్లర్లు, సీసీఐ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే తడిసిన వరి ధాన్యాన్ని సొసైటీ, ఐకేపీ సెంటర్ల ద్వారా మిల్లర్లకు వేగంగా తరలించాలని అధికారులను ఆదేశించారు. ఎకరాకు పత్తి కొనుగోలు పరిమితిని గతంలో 12 క్వింటాళ్లుగా ఉంచగా, కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు 7 క్వింటాళ్లకు తగ్గించిందని చెప్పారు. దీనిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పాత విధానం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు & మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొరం వేశారు....మరమ్మత్తులు చేయడం మరిచారు



**నేటి సాక్షి నారాయణపేట, నవంబర్12 :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న గ్రౌండ్లో గ్రౌండ్ మరమ్మతు పనుల కోసం మరమ్మత్తులు చేయడం మరిచారని ప్రజాసంఘాల నాయకులు యువకులు క్రీడాకారులు అధికారుల పనితీరుపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న పలు క్రీడాకారులు ప్రాక్టీసులు చేయడానికి ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న గ్రౌండ్ మరమ్మతు పనులు పూర్తిచేయాలని క్రీడాకారులు నారాయణపేట జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

# మాదాసి కురువ సంఘం ఆధ్వర్యంలో ఆర్డిఓ కు వినతి




**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్12 :** మదాసి కురువ సంఘం ఆధ్వర్యంలో ఆర్డిఓ గారి కి వినతి పత్రం ఎస్సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్పష్టమైన సర్కార్ గెజిట్ ఎస్సీకమిషన్ మెమో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికి మదాసి కురువ మదారి కురువలకు ఎస్సీ కులపత్రాలు జారీ చేయకుండా రెవెన్యూ అధికారులు రాజ్యాంగ విరుద్ధంగా మరియు అమానవీయంగా వ్యవహరిస్తున్నారని సంఘం తీవ్రంగా ఆక్షేపించింది మదాసి కురువ మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం విజ్ఞప్తిచేస్తూ రెవెన్యూ అధికారులు ఇకనైనా ముఖ్యమంత్రి గారి మాటలకు గౌరవం ఇచ్చి మదాసి కురువ మదారి కురువలకు ఎస్సీ కులపత్రాలు తక్షణం జారీ చేయాలని కోరుతున్నారు అలాగే కులపత్రాల జారీని కోనసాగించకపోతే మదాసి కురువ మదారి కురువ సంఘం ఉద్యమం మరింత ఉదృతం చేస్తుందని హెచ్చరించింది లేనిచో ఈ నిర్లక్ష్యం వలన రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానికి మచ్చ తెచ్చే ప్రమాదం రెవెన్యూ అధికారుల పెనే మిగులుతుందని సంఘం స్పష్టం చేసింది మదాసి కురువ మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి హెూదాలో కొల్లాపూర్ సభలో రెవెన్యూ అధికారులు కలెక్టర్లు సభా వేదిక పైనే ఉన్న సమయంలో మదాసి కురువలు మదారి కురువలు విద్యలో జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలి అని తమ ఆకంక్షను వ్యక్తం చేసిన విషయం అందరికి తెల్సిందే అయితే ముఖ్యమంత్రి గారి ఈ ఆశయానికి విరుద్ధంగా రెవెన్యూ అధికారులు మౌనం ప్రదర్శించడంఆందోళనకర విషయం స్పష్టమైన సర్కార్ గెజిట్ ఎస్సీ కమిషన్ మెమో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పోరాటానికి సిద్ధంగా ఉన్న మదాసి కురువ సంఘాలు నారయణ పెట జిల్లా అధ్యక్షలు వెంకటయ్య జిల్లా ప్రధాన కర్యదర్శి గడ్డం తిప్పణ్ణ నారాయణ పెట .య కే రములు .నియోజకవర్గం అధ్యక్షులు సింగారం కె హన్మంతు ఉపృధ్యక్షులు మాలె నర్సింహా గౌరవ అధ్యక్షులు వెంకటప్ప ప్రధాన కార్యదర్శి సిందు అమ్మ కోళ్ళ నర్సిమ్మా మడల అధ్యక్షలు భైయిరం కోండ వెంకటప్ప గ్రామ అధ్యక్షులు రమేష్ అది రెడ్డి మలెష్ కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం

**కలెక్టర్ సత్యప్రసాద్.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**నేటి సాక్షి, కొడిమ్యాల నవంబర్ 12:** బుధవారం కొడిమ్యాల మండలం.నాచుపల్లి (కొండగట్టు) జేఎన్టీయూ గెస్ట్ హౌస్ లో బుధవారం. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్, బి. సత్యప్రసాద్, సమక్షంలో జె. యన్. టి. హెచ్. ఇంజనీరింగ్ కళాశాలలో మల్యాల- కొడిమ్యాల మండలానికి, చెందిన. ప్యాడీ ప్రొక్యూర్ మెంట్ ( వరి ధాన్యం కొనుగోల్లు) పై సమీక్ష సమావేశం నిర్వహించారు. తదుపరి ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్ళల్లో వరి ధాన్యం త్వరగా తూకం వేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తూకంలో వడ్లు నాసిరకం ఉన్నాయని మిల్లర్లు తూకం వేయడం ఆపినందున రెండు మండలాల రైస్ మిల్లు యజమాను నిర్ణయం తీసుకున్నందు వలన ఇట్టి సమావేశానికి మల్యాల కొడిమ్యాల మండలాలకు చెందిన పార్టీ ప్రెసిడెంట్లు, AMC చైర్మన్లు. సింగిల్ విండో చైర్మన్లు సంబంధిత అధికారులు నాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేర్చుతోంది

- చంద్రన్న పాలనలో...పేదల సొంతింటి కల సాకారం...
- పేదల గృహ కలకు నేడు నూతన ఊపిరి
- సెంటు పట్టా పేరుతో జగన్ భారీ దోపిడీ
- 16 నెలల్లో 3 లక్షల ఇళ్లు చారిత్రాత్మక ఘట్టం
- 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** పేదల సొంతింటి కల సాకారమవుతున్న ఈరోజు చారిత్రాత్మకమని,ఎన్టీఆర్ 'ప్రతి పేదవాడికి సొంతిల్లు' అనే ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేర్చుతోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కేవలం 16 నెలల్లోనే 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి తాళాలు పేదలకు అందజేయడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం సంకల్పబలం కోల్పోలేదని, ఇళ్ల నిర్మాణంలో ఎక్కడా జాప్యం జరగకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడం పేదల పట్ల ప్రభుత్వ అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం12 లక్షల గృహాలను పూర్తి చేసి పేదలకు అందించిందని, అదే పద్ధతిలో ఇప్పుడు కూడా ప్రభుత్వం వేగంగా ఇళ్లు నిర్మిస్తోందన్నారు. జగన్ రెడ్డి పాలనలో పేదల కలలు ధ్వంసమయ్యాయని ఆయన విమర్శించారు. పేదలందరికీ ఇళ్లు ఇస్తానని చెప్పి, సెంటు పట్టా పేరుతో జగన్ రెడ్డి ముఠా రూ.7,500 కోట్ల దోపిడీకి పాల్పడిందని ఆరోపించారు. పేదవాడి ఇంటికి సెంటు ఇచ్చి తాను మాత్రం కోట్ల విలువైన ప్యాలెస్‌ల్లో సేదతీరాడని, ఇసుక, భూమి, చదును పేర్లతో భారీ అవినీతికి పాల్పడ్డాడుని ఏలూరి విమర్శించారు. గత ప్రభుత్వం పేదల కలలకు తాళం వేసిందని, నేటి కూటమి ప్రభుత్వం గృహ నిర్మాణాన్ని వేగం చేసి తాళం తెరిచి గౌరవంగా సొంతిల్లు ఇస్తోందని ఆయన పేర్కొన్నారు.

## సమగ్ర గృహ నిర్మాణం-సమగ్ర అభివృద్ధి:

గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు కేటాయిస్తూ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి స్థలం కల్పిస్తోందని, సొంత స్థలం ఉన్నా ఇల్లు నిర్మించుకోలేని వారికి కూడా రూ.4 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని ఆయన వివరించారు. రాష్ట్ర వాటా 40%( రూ.1.50 లక్షలు), కేంద్ర వాటా 60%( రూ.2.50 లక్షలు)గా ఉండడం వల్ల ఈ పథకం మరింత బలపడిందని అన్నారు. 2029 నాటికి రాష్ట్రంలోని ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడం చంద్రబాబు నాయుడు ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ రోజు పేదల ఇళ్ల కలలు నిజమవుతున్నాయని, ఇళ్లు మాత్రమే కాదు,గౌరవం కూడా ఇస్తున్నామని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# మా స్వప్నం గ్రామీణ సౌభాగ్యం

**డి సి సి బి మంబోజిపల్లి బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ రాజు**



**నేటి సాక్షి ( భూమయ్య ) మెదక్ జిల్లా కొల్చారం :** వరిగుంతం గ్రామంలోసహకార కేంద్ర బ్యాంక్ మా స్వప్నం గ్రామీణ సౌభాగ్యం ప్రజల అవసరాలకు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నుండి వ్యవసాయ, వ్యవసాయేతర రుణాలు, చిన్న తరహా వ్యాపార రుణాలు, గ్రామీణ ప్రాంతాలలో గృహ రుణాలు, వాహన రుణాలు, మహిళా సంఘాలకు రుణాలు మా బ్యాంకు ద్వారా అందించే రుణాలు అని కేడిసిసిబి మంబోజిపల్లి బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ రాజు తెలిపారు. మంగళవారం కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో డిపాజిట్ల సేకరణ మా సోత్సవం కార్యక్రమం నిర్వహించారు.స్వర్ణ నిధి డిపాజిట్ 444 రోజుల ఫిక్సడ్ డిపాజిట్ పై అధిక వడ్డీ పొందవచ్చు అని ఆయన తెలిపారు. బంగారంపై అత్యధికంగా గ్రాముకి 7,400 రుణము అని తెలిపారు. లాకర్ సౌకర్యం కూడా ఉన్నది. మీ అన్ని ఆర్థిక అవసరాలకు ఉపయోగకరంగా ఉంటుందని డిసిసిబి ఫీల్డ్ ఆఫీసర్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి స్టాఫ్ అసిస్టెంట్ ఆస్మా, సొసైటీ చైర్మన్ చిన్నారావు ప్రభాకర్, మాజీ చైర్మన్ అచ్చన్న పల్లి నర్సింలు, ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, ముత్యం గారి సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ అక్కం గారి శ్రీధర్, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఆరోగ్య కేంద్ర నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలి

**బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని నిర్మాణ పనులు వేగవంతంగా నిర్వహించాలి అని బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి అన్నారు.పురపాలక సంఘం పరిధిలోని 11 వ వార్డు ప్యాడిసన్ పేట లే-అవుట్ నందు నిర్మాణంలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కమీషనర్ జి.రఘునాథ రెడ్డి పరిశీలించారు. గౌరవ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఇచ్చిన సూచనలను అనుసరించి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అలాగుననే నిర్మాణం నాణ్యతలో ఎటువంటి రాజీ వద్దని కాంట్రాక్టర్ కి సూచించారు.అనంతరం 23వ వార్డులోని వివేకానంద కాలనీ మునిసిపల్ పార్కును ఆయన పరిశీలించారు.తదుపరి సుందరీకరణ పనుల పురోగతిని గురించి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యస్.యస్.అర్.కృష్ణారెడ్డి ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. మిగిలిన పనులను కూడా సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయాలని డి.ఈ ని ఆదేశించారు.

# పోస్టల్ కార్యాలయంలో ఏటిఎం సదుపాయం...



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని హెడ్ పోస్ట్ కార్యాలయంలో ఆవరణలో ఏటిఎం సదుపాయం ఉన్నదని పోస్ట్ ఆఫీస్ పోస్ట్ మాస్టర్ బాణావత్ ప్రతాప్ నాయక్ తెలిపారు. బుధవారం స్థానిక పోస్టలో కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, పోస్ట్ ఆఫీస్ ఖాతాదారులు, వివిధ బ్యాంకులా ఖాతదారులు ఏటిఎంను సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. ఇతర బ్యాంకుల ఏటిఎం ఏ విధంగా ఉపయోగపడుతుందో పోస్ట్ ఆఫీస్ ఏటిఎం కూడా అదేవిదంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఏటిఎం కార్డును బట్టి రోజుకు రూ.20వేలు, నుండి రూ.40వేలు, వరకు డబ్బులు తీసుకోవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోలని సూచించారు.

# కస్టమర్లకు కేతకేశ్వర మొబైల్ బంపర్ బహుమతులు




**నేటి సాక్షిశంకర్‌పల్లి: నవంబర్ 12 :** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ప్రధాన చౌరస్తాలో గల కేతకేశ్వర మొబైల్ షాప్ వారు దసరా, దీపావళి కస్టమర్లకు లక్కీ డ్రా లో గెలుపొందిన విజేతలకు సీఐ శ్రీనివాస్ గౌడ్ బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ఎలక్ట్రిక్ స్కూటీ, రెండవ బహుమతి సైకిల్, మూడవ బహుమతి 10 సౌండ్ స్పీకర్లను, 10 ఇయర్ బర్డ్స్ లను, 40 మంది విజేతలకు నెక్ బ్యాండ్స్ లను, అన్ని రకాల బహుమతులను హెూప్ ఫౌండేషన్ చైర్మన్, గోల్డ్ మాన్ కొండ విజయ్ కుమార్ తో కలిసి సిఐ అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన ఫోన్ లను తక్కువ ధరలకు వినియోగించాలని సూచించారు. షాపు యజమాని దారం రాఘవేందర్ ను.. సీఐ శ్రీనివాస్ గౌడ్, కొండ విజయ్ అభినందించారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించండి

- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.. ఎమ్మెల్యే గిత్త జయసూర్య కి వినతి పత్రం అందించిన సిపిఐ.. రమేష్ బాబు



**నేటి సాక్షి జూపాడుబంగ్లా నవంబర్ 12 :** జూపాడు బంగ్లా మండలంలో ప్రజా సమస్యలు ఎక్కడివక్కడ తిష్ట వేశాయని పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామాల్లో పర్యటించడం లేదని మండలంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కరించాలని బుధవారం జూపాడు బంగ్లా మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఎమ్మెల్యే గిత్త జయసూర్య కు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. రమేష్ బాబు,మండల నాయకులు మాగబుల్ బాషా, రాజు, రమణ, నాగన్న లు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారుమాంచల గ్రామంలో దళితుల కాలనీ కి స్మశాన వాటిక కు స్థలం కేటాయించాలని, మండలం లో సిసి రోడ్లు లేక బురద మాయం తో దుర్వసన తో ప్రజలు జీవిస్తున్నారని, చాబోల్, బన్నూర్ గ్రామ గిరిజనులకు జూపాడు బంగ్లా గ్రామం లో ఇళ్ల స్థలాలు ఇవ్వడం లో నిర్లక్ష్యం జరుగుతుందన్నారు,భాస్కరపురం నుండి మండ్లిమ్ వరకు %చీనాూ×% వారు రోడ్డు ధ్వంసం చేసారని వారు అన్నారు. సిద్దేశ్వరం, మిట్టకండలా రోడ్డు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ ఎస్సి ఫారం అధికారులు సమయపాలన పాటించడం లేదని, సచివాలయ ఉద్యోగులు గ్రామాల్లో పర్యటించడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని వారి పై చర్యలు తీసుకోవాలని వారన్నారు.. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు..

# ఘనంగా విద్య విద్యాసంస్థల 100 రోజుల వేడుకలు



- విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకే యాక్టివిటీ కార్యక్రమాలు దోహదం
- విద్యాసంస్థల డైరెక్టర్
- నారె పెళ్ళ ప్రకాష్ రావు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** ఈ నెల 5 ,7, 11 తేదీలలో వ ఎం. జె. ఆర్ ఎన్. పి .ఆర్.. కి డ్జ్ మన విద్యా సంస్థలలో నిర్వహించిన 100 రోజుల వేడుక కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థ డైరెక్టర్ యన్.ప్రకాష్ రావు. మెగా స్టడీ సర్కిల్,,, మన విద్యా స్కూల్ ప్రిన్సిపాల్ సుభాని,పాల్గొన్నారు .అనంతరం జరిగిన సభ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఎన్ ప్రకాష్ రావు మాట్లాడుతూ దూర దృష్టితో ఆలోచించి విద్యాసంస్థలలో నెక్స్ట్ ఎడ్యుకేషన్ విధానాన్ని ప్రవేశపెట్టామని అన్నారు.40 సంవత్సరాలుగా విద్యారంగంలో విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్న విద్యా విద్యా సంస్థలకు ప్రత్యేకత ఉందని గుర్తు చేశారు ఆదిశగా నెక్స్ట్ ఎడ్యుకేషన్ విధానాన్ని ప్రవేశపెట్టామని అందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.మూడు పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు

**ప్రవర్తన, వ్యక్తిత్వ వికాసం**

ఇది వృత్తాలుగా తీసుకొని పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.అనంతరం విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి డైరెక్టర్ నారె పెళ్ళ ,,ప్రకాశరావు ప్రసంగించారు.కార్యక్రమంలో విద్యా విద్యా సంస్థల డైరెక్టర్ నారి పెళ్ళ. ప్రకాశ రావు మన విద్యా స్కూల్ ప్రిన్సిపాల్ సుభాని,, ఎం. జె. ఆర్ విద్యా స్కూల్ ప్రిన్సిపాల్ రాధా కుమారి, ఎన్. పి.ఆర్ విద్యా.స్కూల్ ప్రిన్సిపా ల్ ఆలీ సాహెబ్,, వైస్ ప్రిన్సిపాల్ , జాక్సన్ MJR వైస్ ప్రిన్సిపాల్,స్నేహలత, మనవిద్యా వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి ,కోఆర్డినేటర్లు రాజేశ్వరి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రంలో రైతులను ఇబ్బంది పెట్టకూడదు

- పత్తివరి కొనుగోలు కేంద్రంలో తేమ శాతం పేరుతోరైతులను ఇబ్బంది పెట్టకూడదు
- ఏఐయుకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బి రాము....



**నేటి సాక్షి నారాయణపేట నవంబర్ 12 :** నారాయణపేట జిల్లా మక్తల్ మండలం లో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం బుధవారంనాడు స్థానిక ఐబి లో జరిగినది. ఏ ఐ యుకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు ఈ సమావేశానికి అధ్యక్షత వహించగా ముఖ్య వక్తలు అఖిలభారత ఐక్యరైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బి రాము హాజరై మాట్లాడుతూ పత్తి కొనుగోలు సిసిఐ కేంద్రంలో తేమ శాతం పేరుతోరైతులను మోసం చేస్తున్నారు కేంద్ర ప్రభుత్వం క్వింటాల్ పత్తికి 8100 నిర్ణయించగా తేమ పేరు తోటి కోతలు పెడుతున్నారు అదే రకంగా వరి కొనుగోలు కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఐకెపి సెంటర్లు ప్రారంభించారు కానీ నారాయణ పేట్ జిల్లాలో ఒక్క సెంటర్లో కూడా 50 టన్నులు కొనుగోలు చేయలేదుఅధిక వర్షాల వల్ల చలి విపరీతంగా పెరగడం వల్ల వడ్లు ఆరడం లేదు తేమశాతం పేరుతో రైతుల కోత పెడుతున్నారుతడిసిన ధాన్యంము క్కువయిన వడ్ల సైతం ఒక్క గింజ కూడా వదలకుండా కొనుగోలు చేస్తాం అని చెప్తున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతులను మోసం చేస్తున్నారు పత్తి కింటాలుకు 8100 రూపాయలకు కొనుగోలు చేస్తున్నాము అని చెప్పడం కె పరిమితమైనది దీనికి ఒక ఎకరాకు 12 కింటాలు కొనుగోలు చేస్తామని 7 క్వింటాలకు పరిమితం చేస్తూ సిసిఐ కేంద్రాలకు ఆర్డర్ జారీ చేసింది ఇది రైతులను మోసం చేయడమే ఎకరాకు 12 క్వింటాలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అదే రకంగా వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 15 రోజులైనా ఈరోజుకు ఎక్కడ కొనుగోలు చేయడం లేదు తేమ పేరు తోఆరబెట్టుకొని ఐకెపి కేంద్రాల దగ్గరకు తీసుకురావాలని అని చెప్పుతున్నారు గత వర్షాకాలము రబీ పంటలు రైతులు ఆరాబెట్టుకొని డైరెక్ట్ గా బార్దాన్ సంచులు తీసుకొని పంపించేవారు కానీ ఇప్పుడు పొలంలో కోతలు కోసి అక్కడ నుండి ఆరబెట్టే ఐకెపి.సెంటర్కు తీసుకొచ్చి వరకు ఒక క్వింటాల్కు 500 రూపాయలు ట్రాన్స్పోర్టు అమలు ఖర్చు అవుతుందిఇట్లా రైతులు నష్టపోతున్నారు ఇది ప్రభుత్వం భరించాలి అధికారులు ఐకెపి సెంటర్లో పరిశీలన చేసి కొనుగోలు చేయాలని సూచన చేసే వరకు రైతులు అనేక ఇబ్బందులు పడతారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం రెండు కలిసి రైతులను దగా చేయడమే వ్యవసాయానికి దూరం చేయడమే అమ్మబోతే అడివాయ కొనబోతే కొరివాయ అన్నచందంగా ఉంది రైతు దుక్కి నుండి మొక్క నాటిన నుండి కోత కోసి వరకు అనేక ఆటుపోట్లను ఎదుర్కొని పంట పండిస్తాడు కానీ అలసట కాదు కానీ అమ్మడం కోసము నాకు ధర రావడం లేదు అని నిరాశకు గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు కాబట్టి ప్రభుత్వాలు రైతులు పండించిన పంటలు తక్షణమే పత్తి వరి మొక్కజొన్న కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినారు ఈ సమావేశానికి అఖిలభారత ఐక్య రైతు సంఘం కార్యదర్శి యాదగిరి ఉపాధ్యక్షులు కొండ నర్సింలు కృష్ణ నారాయణ ఆనందు చంద్రములు రాజు పాల్గొన్నారు.

# జిల్లా క్లూస్ టీంకు కేటాయించిన వాహనాలను పరిశీలన



**బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్**

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** నేర స్థలంలో సాక్ష్యాలను సేకరించడానికి క్లూస్ టీమ్ ఎంతో ప్రాధాన్యత కలిగినదని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. జిల్లాకు కేటాయించిన మూడు మారుతి ఎర్టిగా వాహనాలు, వాటిలో ఉన్న సాంకేతిక పరికరాలను ఎస్పీ బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో స్వయంగా పరిశీలించి, అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, ఐపీఎస్ మాట్లాడుతూ నేరస్థలంలోని భౌతిక సాక్ష్యాల సేకరణ ఆధారంగా ముద్దాయిలను గుర్తించడంలో, వారికి శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవడంలో సాంకేతిక బృందం పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. రాష్ట్ర పోలీస్ శాఖ జిల్లాకు కేటాయించిన ఈ మూడు మారుతి ఎర్టిగా వాహనాలను, వాటిలో ఉన్న పరికరాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ వాహనాల ఆధారంగా సాంకేతిక బృందం వేగంగా నేర స్థలానికి చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ వాహనాల్లో రక్తపు నమూనాలను సేకరించడానికి, వేలు ముద్రలను తీయడానికి, నేర స్థలాన్ని భద్రపరచడానికి, సేకరించిన సాక్ష్యాలను పరిరక్షించడానికి, ఫోటోలు తీయడానికి, డ్రాయింగ్ వేయడానికి ఉపయోగపడే పరికరాలతో పాటు ఇతర అనేక రకాల పరికరాలున్నాయన్నారు. ఇవి జిల్లాకు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఎస్పీ ఇన్‌స్పెక్టర్ జి.నారాయణ, అడ్మిన్ ఆర్ఐ షేక్.మౌలుద్దీన్, క్లూస్ టీమ్ ఎస్ఐ వెంకటేశ్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
12 నవంబర్ 2025


# ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



- వికలాంగులైన మాజీ సైనికుల పిల్లలకు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షులు తాండ సాంబశివరావు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** వికలాంగులైన మాజీ సైనికుల పిల్లలకు ప్రతి నెలా సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం పాత నందాయ పాలెం గ్రామానికి చెందిన మాజీ సైనికుడు చీరాల నాగేంద్ర రెడ్డి కుమారుడు శశి కిరణ్ రెడ్డి 90 శాతం అంగవైకల్య ధృవీకరణ పత్రాలతో బాదపడుతూ ఇంటికే పరిమిత మవ్వగా, విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు వికలాంగుడైన మాజీ సైనికుని కుమారునికి ఆర్థిక సహాయం కోసం గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారిని గుణ షీలా కు విషయాన్ని తెలియ జేయగా, బుధవారం పాత నందాయా పాలెం గ్రామానికి తన సిబ్బందితో సహా వచ్చి పత్రాలను పరిశీలించి తగు ఆర్థిక సహాయం ప్రతి నెలా రూ " 2500/బి (రెండువేల ఐదు వందల రూపాయలు) వచ్చే విధంగా చేస్తామని హామీ ఇచ్చిన ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణ షీలా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ధన్యవాదములు తెలియజేశారు. మాజీ సైనికుల తో ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణ షీలా మాట్లాడుతూ, అంగవైకల్యం కలిగిన మాజీ సైనికుల పిల్లల గురించి తెలియ జేస్తే వెంటనే పరిశీలించి సహాయం చేసే దిశగా తగు చర్యలు తీసుకుంటాము అని తెలియ జేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, 50 శాతం పై బడి ధృవీకరణ పత్రాలు కలిగిన మాజీ సైనికుల పిల్లలకు సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని అర్హులైన మాజీ సైనికులు సద్వినియోగం చేసుకోవాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసు సూపరింటెండెంట్ ఆనందరావు, సుబ్రహ్మణ్యం, రాజేష్ మొదలగు కార్యాలయ సిబ్బంది, APRMSSS రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు మరియు MK రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే టిడబ్ల్యూజేఎఫ్ ధ్యేయం



- వర్కింగ్ జర్నలిస్టులకు అండగా ఫెడరేషన్
- హక్కుల సాధనకు ఉద్యమంలా పోరాడుదాం
- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేరిబాయి గణేష్, యం. సైదులు
- జిల్లా పూర్తిస్థాయి కమిటీ ప్రకటన

**నేటి సాక్షి శంకర్‌పల్లి: నవంబర్ 12:** జర్నలిస్టుల సంక్షేమమే టిడబ్ల్యూజేఎఫ్ ధ్యేయం అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేరిబాయి గణేష్, మైల సైదులు అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని శంకర్‌పల్లి మండల కేంద్రంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలో తీసుకున్న తీర్మానాలను జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ప్రధాన ఎజెండా అంశాలుగా చేర్చుకొని సుదీర్ఘంగా వాటిపై చర్చించారు. మహాసభ తీర్మానాలపై జర్నలిస్టులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వర్కింగ్ జర్నలిస్టుగా పని చేస్తున్న వారికి దక్కాల్సిన అక్రిడేషన్ కార్డులు పక్కదారి పట్టకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. జర్నలిస్టులకు ఎలాంటి ఆపద ఉన్న సరైన సమయంలో స్పందించి యూనియన్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల పిల్లలకు రాయితీతో కూడిన విద్య అందించేందుకు మరింతగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ముఖ్యంగా ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు సమస్యలను పరిష్కరించే దిశగా భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం 43 మందితో జిల్లా పూర్తి స్థాయి కమిటీని జిల్లా కార్యదర్శి మైల సైదులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం కోశాధికారి శ్రీనివాస్ చారి, చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు సిహెచ్ రాజు, ప్రధాన కార్యదర్శి జై చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాజశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు ఉన్నారు.


# సకాలంలో డబ్బులు అందేలా చర్యలు- కలెక్టర్



- ధాన్యం దిగుమతి చేయడంలో మిల్లర్లు వేగం పెంచాలి.
- తాసిల్దార్లు తరచూ రైస్ మిల్లును తనిఖీ చేయాలి.
- కొల్చారం మండలంలో సత్య సాయి రైస్ మిల్, వరిగుంతం ప్యాక్స్ కొనుగోలు కేంద్ర పరిశీలనలో కలెక్టర్ వెల్లడి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**నేటి సాక్షి (భూమయ్య)మెదక్ జిల్లా. కొల్చారం :** వడ్లు అమ్మిన రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు జమ అయ్యేవిధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. కొల్చారం మండలంలో బుధవారం విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ముందుగా సత్యసాయి రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల ధాన్యం పంపించారు, వాటిని ఎప్పుడు దిగుమతి చేసుకున్నారు వంటి అంశాలను ఆయన క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఈ తనిఖీలో ధాన్యం సేకరణ, నిల్వ ప్రక్రియలపై ఆయన ఆరా తీశారు. రైస్ మిల్లులో ధాన్యం దించుకుంటున్న విధానాన్ని పరిశీలించారు. ఏ లారీ కూడా 24గంటలకు మించి వెయిటింగ్ లో ఉండకూడదని అందుకు తగ్గట్టు గా రైస్ మిల్లర్లు హమాలీలని ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం వరిగుంతం ప్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి కొనుగోలు నిర్వహణ తీరు సంబంధిత వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 82 వేల 481 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని21,277 మంది రైతులకు గాను 54 కోట్ల 52 లక్షల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. రైతులు అహర్నిశలు కాయ కష్టం చేసి పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించడం జరుగుతుందని మిల్లర్లు సహకరించి త్వరితగతిన ధాన్యాన్ని దిగుమతి చేసుకొని వెంటనే లారీలను పంపించాలని సూచించారు. వడ్లు అమ్మిన రైతుకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చాక నిబంధనల ప్రకారం.. తేమ, తాలు చూసుకొని వెంటనే తూకం చేయాలని సూచించారు. అంతేకాకుండా రైతులు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని వివరాలు సేకరించి వాటి ఆధారంగా రైతుకు సంబంధించిన ధాన్యం వివరాలు ఆన్లైన్ లో అప్లోడ్ చేసి త్వరగా డబ్బులు అకౌంట్ లో పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు నాణ్యమైన ధాన్యం విషయంలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# పేదల ఇంటి కలను నెరవేర్చడమే ప్రభుత్వం కృషి



బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** ప్రతి పేదవాడి ఇంటి కల సహకారానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది అని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల మండలం గోపాపురం గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ అర్బన్ పథకం ద్వారా నిర్మించిన గృహల ప్రవేశ కార్యక్రమం అధికారులు చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ పాల్గొని నూతన గృహ ప్రవేశ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణం మంచిరు పత్రాలు అందజేయడం సంతోష దాయక మన్నారు. గత వైసిపి పాలనాలో పేదల ఇంటి కలలను నిర్రీర్యం చేశారని అన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలు మరల నూతన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని పుట్టి మీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం సంక్షేమ పథకాలకు నిలువత్తు రూపంగా ఉందని అన్నారు. ఇంకా పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి. ఈ శ్రీనివాసరావు,బాపట్ల తాసిల్దార్ సలీమా,హౌసింగ్ అధికారి బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆశీర్వాదం,బీజేపి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీరామయ్య మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# "సోషియల్ అవేర్‌నెస్ అండ్ యాక్షన్ ఆన్ న్యుమోనియా"

కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పోస్టర్ ఆవిష్కరణ జిల్లా కలెక్టర్ డాక్టర్ వి .వినోద్ కుమార్



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి :** ప్రపంచ న్యుమోనియా దినోత్సవం సందర్భంగా "సోషియల్ అవేర్‌నెస్ అండ్ యాక్షన్ ఆన్ న్యుమోనియా" కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లోని వి సి హల్ నందు సోషియల్ అవేర్‌నెస్ అండ్ యాక్షన్ ఆన్ న్యుమోనియా పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. న్యుమోనియా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చిన్నారుల్లో న్యుమోనియా మరణాలను తగ్గించేందుకు టీకాలు, శుభ్రత, సమయానుకూల వైద్యం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డి యం & హెచ్ ఓ డాక్టర్ విజయమ్మ, వైద్య శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

అర్బన్ సిడిపిఓ మమత



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి బుధవారం ఎగ్ బిర్యానీ పెట్టాలనే ఆదేశాల మేరకు మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని ఇస్లాంపురం సెక్టర్ పరిధిలోగల విద్యానగర్.1 అంగన్వాడి కేంద్రంను బుధవారం అర్బన్ సిడిపిఓ రేఖల మమత అంగన్వాడి కేంద్రంలోని ఎగ్ బిర్యానీ భోజనాన్ని పరిశీలించి, పిల్లలకు తానే స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రతి బుధవారం గర్భిణీ బాలింతలకు మరియు ప్రీస్కూల్ పిల్లలకు, ఎగ్ బిర్యానీ భోజనాన్ని పెట్టాలని తెలియజేశారు. ధీని వలన లబ్ధిదారుల సంఖ్య పెంచుకోవచ్చుని, అలాగే లబ్ధిదారులు కూడా ఎంతో ఆనందిస్తారని తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాలలో అందించే పోషకాహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ నాగమణి, బ్లాక్ కో-ఆర్డినేటర్ కవిత, అంగన్వాడీ టీచర్ నర్మద, అంగన్వాడి సహాయకురాలు చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఈ నెల 17న సోమవారం జిల్లా కేంద్రం నాగార్జున కళాశాలలో జరగనున్న యాదవ సదరం సమ్మేళనం కార్యక్రమంను విజయవంతం చేయాలని, సమ్మేళనం నిర్వహకులు యాదవ బలగం జిల్లా అధ్యక్షులు మేకల యాదన్న యాదవ్, కార్యనిర్వాహకులు దొంగరి శివ కుమార్ యాదవ్ లు కోరారు. బుధవారం స్థానిక బీసీ భవన్ లో సదరం సమ్మేళనం వాల్ పోస్టర్లు ఆవిష్కరించి, మాట్లాడారు. యాదవ సంస్కృతి, సంప్రదాయాలు వివరించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో యాదవ సోదరులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేగొండి మురళి యాదవ్, దా సరాజు జయరాజు, చింతలచెరువు లింగయ్య యాదవ్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాలోత్ దశరథ నాయక్, డాక్టర్ రాజు సామాజికవేత్త, చిర్ర మల్లయ్య, జవాజి సత్యనారాయణ, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చిరంజీవి, ఊరీబండి శీను యాదవ్, చి మట శ్రీనివాస్ యాదవ్, కొండా రాంబాబు,పట్టణ అధ్యక్షులు క్రాంతి, దారం మల్లేష్, బిక్షం, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాల కళా ఉత్సవ్ అవార్డు"కార్యక్రమానికి "మూసా అలీ ఖాన్" ను ఆహ్వానం

- 'ఆత్మీయ అతిథి అవార్డు అందుకోనున్న మూసా అలీ ఖాన్"

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** శిఖరం ఆర్ట్ థియేటర్స్ "చిల్డ్రన్స్ డే బాల కళా ఉత్సవ్ అవార్డుల కార్యక్రమానికి మిర్యాలగూడ నటుడు సామాజికవేత్త మూసా అలీఖాన్ కు ఆత్మీయ అతిథిగా అవార్డు కు ఆహ్వానం అందినట్లు తెలిపారు. ఉభయ రాష్ట్రాలలో తనకంటూ గుర్తింపు పొందిన నటుడు సామాజికవేత్త మూసా అలీ ఖాన్ ను గురువారం 13వ తేదీన త్యాగరాయ గాన సభలో సినీ సెలబ్రిటీలు, నిర్మాతలు, దర్శకులు, రాజకీయ నాయకులు, సమాజ సేవకులు, పత్రికా ప్రతినిధులు, యూట్యూబ్ ఛానల్స్ అభిమానులు, కళాకారులు, పాల్గొంటున్న గొప్ప కార్యక్రమంలో శిఖరం ఆర్ట్ థియేటర్స్ కార్యక్రమ నిర్వాహకులు శ్రీ గొల్ల కృష్ణ ఘనంగా సన్మానిస్తున్నారని అన్నారు. ఆత్మీయ అతిథి అవార్డు గ్రహీత మూసా అలీఖాన్ మాట్లాడుతూ, నన్ను ఆత్మీయ అతిథిగా ఆహ్వానించి అవార్డులతో సన్మానిస్తున్న శిఖరం ఆర్ట్ నిర్వాహకులు గొల్ల కృష్ణ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోవు రోజుల్లో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయటానికి నాపై ఇంకా బాధ్యత పెరుగుతుందని, సినిమా రంగంలో కొత్త సినిమాలకు నా వంతు ప్రమోషన్ చేస్తూ సినిమా ఆడియో ట్రైలర్ లాంచ్ పోస్టర్, లాంచ్ ఫ్రీ రిలీజ్ ఈవెంట్ లలో పాల్గొంటూ, మీ అందరి ఆశీర్వాదాలు పొందుతూ వెన్నంటి ప్రోత్సహిస్తున్న ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, మరియు యూట్యూబ్ ఛానల్స్ వారికి, ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్ లలో ఆశీర్వదిస్తున్న ప్రతి ఒక్కరికి మూసా అలీ ఖాన్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.




# రామన్నపేటలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్సై రమేష్..

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** చందుర్తి మండలం రామన్నపేటలో ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. గ్రామస్తులు భారీగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రజలకు సైబర్ నేరాల ప్రమాదాలు మరియు వాటి నివారణపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో ATM మోసాలు, OTP ఆధారిత ఫ్రాడ్లు, ఆన్‌లైన్ స్కామ్‌లు ఎక్కువవుతున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకుండా, తెలియని నంబర్లకు %ాూ%లు చెప్పరాదని, ఆర్థిక లావాదేవీల్లో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని, అలాగే మొబైల్ దొంగతనం లేదా సిమ్ మిస్ అయినప్పుడు CEIR పోర్టల్ ద్వారా ఫోన్ బ్లాక్, ట్రేస్ చేసే అవకాశాలు ఉన్నాయని ప్రజలకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అదేకాక ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తూ తమ భద్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవాలనే సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రశ్నలు అడిగి అవగాహన పొందారు.

# బాదినేని రాజేందర్ జన్మదినోత్సవం సందర్భంగా ...

## ఘనంగా సన్మానించిన డా. పేట భాస్కర్



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** తెలంగాణ ఉద్యమ నాయకుడు మాజీ జడ్పీటిసి, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బాదినేని రాజేందర్ జన్మదినోత్సవం సందర్భంగా తన నివాసంలో ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, టిఎస్జెయూ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పేట భాస్కర్ ఘనంగా సన్మానించారు. బుధవారం జగిత్యాలలోని తన నివాసంలో కలిసిన పేట భాస్కర్ నాయకులతో కలిసి శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించారు, బాదినేని రాజేందర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు నిర్వహించాలని అభిలషించారు. ఈ వేడుకలో టిఎస్జెయూ జిల్లా ఉపాధ్యక్షులు దీకొండ మురళి, తనుగుల అజేయ్, బి మల్లారెడ్డి, కార్యదర్శి కోయాల్కర్ నరేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొమ్మేన శ్రీహరి, జిల్లా నాయకులు మాడపతి ప్రమోద్, జెంజురు గంగాధర్ , పి కుమార స్వామి, గంగాధర మధు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన...



## టీఎస్ జె యు జిల్లా నూతన కమిటీ.

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ( టిఎస్జెయూ ) జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా. పేట భాస్కర్, ప్రధాన కార్యదర్శి జోరిగే శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లాలో నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా కమిటీ నాయకులతో కలిసి జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి పూల బొకే అందజేశారు. ఈసందర్భంగా జర్నలిస్ట్ లకు సంబందించిన పలు అంశాలపై, సమస్యలపై విన్నవించగా ఎస్పీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దీకొండ మురళి, తనుగుల అజేయ్, బి మల్లారెడ్డి, కార్యదర్శి కోయాల్కర్ నరేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొమ్మేన శ్రీహరి, జిల్లా నాయకులు మాడపతి ప్రమోద్, జెంజురు గంగాధర్ , పి కుమార స్వామి, గంగాధర మధు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకొనేది మన కూటమి ప్రభుత్వం



## ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**నేటి సాక్షి:జూపాడుబంగ్లా నవంబర్ 12 :** జూపాడుబంగ్లా మండల కార్యాలయ లో ఈరోజు జరిగిన ప్రజా వేదిక కార్యక్రమం జరుపడమైనది. జూపాడుబంగ్లా మండల అధికారి ఎంపిడిఓ, గోపి కృష్ణ గారి ఆధ్వర్యంలో ప్రజా వేదిక కార్యక్రమం జరుపడమైనది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా నందికొట్కూరు శాసన సభ్యులు ఎమ్మెల్యే గిత్త. జయసూర్య పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, కార్యక్రమంలో గిత్త జయసూర్య వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలతో మమేకమయ్యారు .ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు .సమస్యలపై ఇచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. మరియు ఇటీవలే మంతా తుఫాన్ కారణంగా నష్టపోయిన మొక్కజొన్న ప్రతి రైతులకు, ఏలాంటి ఇబ్బందులు లేకుండా మన కూటమి ప్రభుత్వం అందరికీ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తుఫాన్ దాటికి నష్ట పోయిన ప్రతి రైతు నీ దృష్టిలో పెట్టుకొని ఎక్కడ ఎవరికి నష్టం జరిగిందో వారికి తగిన న్యాయం చేయాలి అన్నారు. కాబట్టి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను త్వరలోనే ఏర్పాటు చేసి రైతులను ఆదుకుంటామని తెలియజేయడమైనది. ఎమ్మెల్యే గిత్త జయసూర్య. ఈ కార్యక్రమంలో, స్టేట్ యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు గారు, మండల కన్వీనర్ మోహన్ రెడ్డి గారు, సింగిల్విండో చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు , తత్తూరు రమణారెడ్డి గారు, పారుమంచాల శివరామిరెడ్డి , లింగాపురం వేణుగోపాల్ రెడ్డి , జూపాడుబంగ్లా జంగాలి పెద్దన్న , ప్రసన్నా రెడ్డి గారు, అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ వద్ద గంజా విక్రయం

## కోరుట్లలో ఇద్దరు యువకుల అరెస్ట్

- 210 గ్రాముల గంజా, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** రైల్వే స్టేషన్ సమీపంలో గంజా విక్రయిస్తున్న ఇద్దరు యువకులను కోరుట్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సీసీఎస్ సీఐ ఎం.శ్రీనివాస్, ఎస్సై ఎం.చిరంజీవి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం రైల్వే స్టేషన్ వద్ద ఆకస్మికంగా దాడి చేపట్టారు. ఈ దాడిలో ఇద్దరు ప్రభుత్వ పంచుల సమక్షంలో, గంజా విక్రయిస్తున్న ఇద్దరిని పట్టుకొని వారి వద్ద నుండి 210 గ్రాముల గంజా, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఘటన సమయంలో మరో వ్యక్తి అక్కడి నుంచి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పట్టుబడినవారు షేక్ అమన్ అలియాస్ ఫైజు రజా (21) కార్ మెకానిక్, ఆరఫత్పూర్, కోరుట్లకు చెందినవాడు, మరియు ఎం.డి. ముఖీం అలియాస్ ముక్తదర్ (21) డిగ్రీ విద్యార్థి, ఆరఫత్పూర్, కోరుట్లకు చెందినవాడు. వీరిద్దరూ గంజా విక్రయం చేస్తున్న సమయంలో పట్టుబడ్డారు. గంజా ఎక్కడి నుండి తెచ్చారు, ఎవరికీ సరఫరా చేయాలనుకున్నారు అన్న అంశాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు. మరో సహచరుడు మాత్రం దాడీ సమయంలో పరారైనట్లు తెలిసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.



## గంజా వ్యాపారంపై కఠిన చర్యలు- కోరుట్ల సీఐ హెచ్చరిక

ఈ సందర్భంగా కోరుట్ల సీఐ బి. సురేష్ బాబు మాట్లాడుతూ.. గంజా తాగే, అమ్మే, రవాణా చేసే వారిపై ఎలాంటి కనికరం లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి నేరాల్లో పాల్పడిన వారిపై భవిష్యత్తులో పిడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మత్తు పదార్థాల వ్యాపారాన్ని అరికట్టేందుకు ప్రత్యేక దళాలు కృషి చేస్తున్నాయని, ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ



- బండి సంజయ్ కానుక.. విద్యార్థుల కండల్లో ఆనందం..

**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** ప్రధాని మోదీ కానుకగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ అందిస్తున్న ఉచిత సైకిళ్లను రుద్రంగి మండలం మానాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రుద్రంగి బిజెపి మండల అధ్యక్షుడు కర్ణావత్తుల వేణు, చందుర్తి మండల బీజేపీ అధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్ హాజరై పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కనుకగా పంపిన సైకిళ్లను విద్యార్థులకు అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మోదీ జన్మదినం సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కానుకగా సహాయాన్ని అందించినట్టు తెలిపారు. పది వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన కోసమే ఎంపి బండి సంజయ్ ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దీంతో పాటు ఎక్కువశాతం విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పని చేసి జీవనాన్ని కొనసాగించేవారు ఎక్కువ ఉన్నారని అలాంటి వారు తమ పిల్లలకు పరీక్ష ఫీజు కూడా చెల్లించే పరిస్థితి లేదని తెలుసుకున్న బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించాలని విద్యార్థుల పరీక్ష ఫీజు ఆ మొత్తాన్ని తన వేతనం నుండి చెల్లించాలని నిర్ణయించుకున్నట్లు ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి సంజయ్‌కుమార్‌కు రిటర్న్‌గిఫ్ట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏం ఇవో, ప్రధానో ఉపాధ్యాయులు రామక్రిష్ణ, ఉపాధ్యాయులు స్వప్న, వెంకట లక్ష్మి, జయ శ్రీ, పాఠశాల చైర్మెన్ పిడుగు రజిత, బీజేపీ నాయకులు తూం రమేష్, తూం గంగాధర్, బుక్య నరేష్, అల్లూరి గోవర్ధన్, మండలోజీ సాగర్, దర్శనం లింగం, చెదలు నవీన్, బదావత్ గంగాధర్, రెంగుట నర్సయ్య గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిడుగు తాకి గాయపడిన విద్యార్థికి మంత్రి సహాయం



- ఎంత ఖర్చైనా సరే... పిల్లవాడి ప్రాణం ముఖ్యం" సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**నేటి సాక్షి (పూరెళ్ల బాపు) జగిత్యాల టౌన్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపు ఎస్సీ బాలుర వసతిగృహంపై గత సెప్టెంబర్‌లో పిడుగు పడటంతో విద్యార్థి బొల్లె హిమేష్ చంద్ర (8వ తరగతి) తీవ్రంగా గాయపడ్డాడు. టెర్రస్‌పై ఆరేసిన దుస్తులు తీసుకురావడానికి వెళ్లిన హిమేష్ పై ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పిడుగు పడింది. క్షణాల్లోనే మంటలు వ్యాపించి, అతని చేతులు, వెన్ను తీవ్రంగా కాలిపోయాయి.

### అప్రమత్తతో వెంటనే స్పందించిన సిబ్బంది

వసతిగృహ సిబ్బంది వెంటనే బాలుణ్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అనంతరం కరీంనగర్ ఆసుపత్రికి, ఆపై పరిస్థితి విషమించడంతో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. పిడుగు ప్రభావంతో భవనం పైకప్పు, గోడలు పగిలిపోయాయి. స్లాబ్ పెచ్చు లూడి మంచాలపై పడగా, ఆ సమయంలో విద్యార్థులు బయట ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది. మొదట ట్రాన్స్‌ఫార్మర్ పేలిందని భావించిన అధికారులు, విద్యుత్ శాఖ ఏఈడీ జవహర్‌లాల్ నాయక్ పరిశీలనలో ి భవనంపై నేరుగా పిడుగు పడినట్లు తేలింది.

### చలించిన మంత్రి అడ్లూరి :వెంటనే అధికారులకు ఆదేశాలు

ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. ఇప్పటివరకు 5 సార్లు... మంత్రి పరామర్శ. తీవ్ర గాయాలైన పాలైన విద్యార్థి పట్ల మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు దాదాపు 5 సార్లు స్వయంగా తన సిబ్బందిని వెంటబెట్టుకొని ఆస్పత్రి సంబందించి వైద్యులంబిస్తున్న చికిత్సను తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించేలా ఎప్పటికప్పుడు ఆయన వైద్యులకు ఆదేశాలు జారీ చేశారు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్‌కు ఫోన్ చేసి ఆదేశిస్తూ విద్యార్థికి అత్యుత్తమ వైద్యం అందించండి. ఎంత ఖర్చైనా సరే, పిల్లవాడి ప్రాణం ముఖ్యం అని స్పష్టంగా చెప్పారు. దీంతో అధికారులు వెంటనే చర్యలు తీసుకొని, హిమశ్‌కు ప్రత్యేక వైద్యం అందేలా యశోద ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులు నెలరోజులపాటు చికిత్స అందించి, ప్లాస్టిక్ సర్జరీ చేశారు. చికిత్స ఖర్చు దాదాపు ₹18 లక్షలు కావడంతో, సాధారణ కుటుంబం భరించలేని స్థితి ఏర్పడింది. విషయం తెలిసిన మంత్రి అడ్లూరి మానవతా దృక్కోణంతో నిర్ణయం తీసుకున్నారు.

### బాలుడి ప్రాణం కంటే డబ్బు ముఖ్యం కాదు- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

మొత్తం వైద్య ఖర్చును సంక్షేమ శాఖ SCDD నిధుల నుండి చెల్లించాలంటూ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. దాంతో SCDD కమిషనర్ క్షితిజ గారు యశోద ఆసుపత్రికి చెల్లించాల్సిన బిల్లును చెక్కు రూపంలో అందజేశారు.

### కన్నీటి పర్యంతుడైన తండ్రి

హిమేష్ చంద్ర స్వగ్రామం మల్యాల మండలంలోని మద్దుట్ గ్రామం. అతని తండ్రి బొల్లె శ్రీనివాస్, ఉపాధి కోసం గల్ఫ్ దేశంలో కూలీగా పనిచేస్తున్నారు. కుమారుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వార్త విన్న ఆయన కన్నీళ్లు పెట్టుకున్నారు. మంత్రిగారి చొరవతో కుమారుడు కోలుకున్నాడని తెలుసుకున్న తండ్రి భావోద్వేగంతో మాట్లాడుతూ... "నా బిడ్డ ప్రాణం నిలబెట్టింది ప్రభుత్వం. అడ్లూరి లక్ష్మణ్ గారు చూపిన దయ, మానవతా గుణం మా కుటుంబం ఎప్పటికీ మరచిపోలేదు."

### ప్రాణం నిలబెట్టిన మానవతా సహాయం

యశోద ఆసుపత్రిలో నెలరోజుల చికిత్స అనంతరం హిమేష్ చంద్ర పూర్తిగా కోలుకొని ఇంటికి చేరుకున్నాడు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉంది. ఒక చిన్నారి ప్రాణాన్ని రక్షించడంలో మంత్రి అడ్లూరి చూపిన మానవతా స్పందన, దయా హృదయం జగిత్యాల ప్రజల హృదయాలను తాకింది. ప్రజల మధ్య ఇప్పుడు ఒకే మాట వినిపిస్తోంది. మానవత్వమే అసలైన గొప్పతనం. అది చూపించారు అడ్లూరి లక్ష్మణ్ గారు." అని ఈ సంఘటన, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచింది. ఈ ఘటనతో జగిత్యాల జిల్లా ప్రజల అభిమానాన్ని ప్రేమను చూరగొన్నారని జిల్లా వాసులు చెబుతున్నారు.

# కలివి వనం' సినిమా పోస్టర్ ఆవిష్కరణ



- కోరుట్ల కేరళ స్కూల్ లో 'కలివి వనం' సినిమా పోస్టర్ ఆవిష్కరణ
- విద్యార్థుల్లో పర్యావరణ అవగాహన పెంపొందించాలన్న లక్ష్యంతో రూపొందిన చిత్రం

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణంలోని కేరళ హైస్కూల్ ప్రాంగణంలో 'కలివి వనం' సినిమా పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఏ. బారీ చేతుల మీదుగా సినిమా దర్శకుడు రాజ్ నరేంద్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు.

### అడవుల ప్రాముఖ్యతను చాటి చెప్పే సినిమా - సినిమా దర్శకుడు రాజ్ నరేంద్ర

సినిమా దర్శకుడు రాజ్ నరేంద్ర మాట్లాడుతూ, 'కలివి వనం' సినిమా అడవుల సంరక్షణ, ప్రకృతి పరిరక్షణ అనే అంశాల చుట్టూ తిరుగుతుందని, విద్యార్థులు తమ బాధ్యతను గుర్తించేలా తీసిన చిత్రం ఇది అని తెలిపారు. ఈ చిత్రం విద్యార్థులు, పిల్లలు, పెద్దలు అందరూ తప్పనిసరిగా చూడాల్సినదని పేర్కొన్నారు. అడవుల ప్రాముఖ్యతను, వాటి రక్షణ ద్వారా మన జీవవైవిధ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.

### నైతిక విలువలతో కూడిన విద్య అవసరం- కరస్పాండెంట్ ఎం.ఏ. బారీ

పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఏ. బారీ మాట్లాడుతూ, నేటి సమాజంలో విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజం, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థి తీసుకోవాలని పిలుపునిచ్చారు. 'కలివి వనం' సినిమా తెలంగాణ భాష, యాస, మన కళాకారులతో నిర్మించిన చిత్రం అని పేర్కొన్నారు. అడవులను రక్షించడం ద్వారా రాబోయే తరాలకు ఆయువు అందించే వాయువును కాపాడతామన్నారు. ఈ సందర్భంగా నిర్మాతలు మల్లిఖార్జున్ రెడ్డి, కోలాన్ విష్ణువర్ధన్ రెడ్డి, 'అది మనం' సినిమా దర్శకుడు రాజ్ నరేంద్ర, సాంగ్ నిపుణులు, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సెలెన్ బోరీ, చైర్మన్ శ్రీ ఎం.ఏ. హాది, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం



- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- కోరుట్లలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మెం-ంత్తం ₹1,43,16,588 విలువ గల 143 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, అదనంగా కోరుట్ల మండలానికి చెందిన ₹2,98,000 విలువ గల 13 సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

### పేద కుటుంబాలకు బీఆర్ఎస్ ప్రభుత్వమే అండగా నిలిచింది

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, పేద యువతుల వివాహాలకు ఆర్థిక అండగా నిలిచే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సీఎం కేసీఆర్ ప్రజల మేలు దృష్ట్యా ప్రారంభించారని గుర్తుచేశారు. ఈ పథకాల వల్ల వేలాది కుటుంబాలు ఆర్థిక భరోసా పొందుతున్నాయన్నారు. రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ వంటి పథకాలన్నీ బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజాసంక్షేమ దృక్పథానికి ప్రతీకల'ని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

### కాంగ్రెస్ ప్రజలతో మోసం చేస్తోంది ( కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ )

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా ఎమ్మెల్యే సంజయ్ విమర్శించారు. ప్రజలకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదన్నారు. 420 హామీలు నెరవేరుస్తామన్న వాగ్దానాలు కేవలం మాటల్లోనే మిగిలిపోయాయి. అబద్ధాలు, వంచనలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులను నిర్లక్ష్యానికి గురిచేస్తోంది" అని మండిపడ్డారు.

### కేసీఆర్ ఆలోచనలతోనే ముందుకు సాగుతాను

'ప్రజల అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యం. కేసీఆర్ గారి ఆలోచనలతో ముందుకు సాగుతూ, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను'అని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న నలుగురిపై కేసు నమోదు

### మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి




**నేటి సాక్షి మహబూబాబాద్ (భూక్యా రవి నాయక్) నవంబర్12 :** మహబూబాబాద్ పట్టణంలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. టౌన్ ఎస్ఐ టి. అశోక్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, నమ్మదగిన సమాచారం మేరకు పత్తిపాక ప్రాంతంలోని ఒక ఇంటిపై దాడి చేశారు. అక్కడ నలుగురు యువకులు అనుమానాస్పదంగా ఉండి, పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా, వెంటనే పోలీసులు వారిని పట్టుకున్నారు.

### విచారణలో వారి వివరాలు ఇలా గుర్తించారు

మండల సంతోష్ కుమార్ (కోయచెలక గ్రామం, ఖమ్మం), షేక్ షకీల్ (కంకరబోర్డు కాలనీ, మహబూబాబాద్), గుగులోతు అనిల్ (గండి తండా, కొల్లాపూర్, గూడూరు మండలం) ఇస్లావత్ సాయి గణేష్ ఏ గణేష్ (మార్కండేయ టెంపుల్ కాలనీ, మహబూబాబాద్ ఇవాళ్లంతా వేరే ప్రాంతాల నుంచి తక్కువ ధరకు గంజాయి తెచ్చి, స్థానిక యువకులకు ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారు. పోలీసులు వారివద్ద నుండి ఒక కిలో 750 గ్రాముల గంజాయి (విలువ రూ. 85,000) మరియు నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.

# కాలనీ అభివృద్ధిలో నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 12 :** 128 – చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు కలిసి కట్టుగా ఉంటూ కాలనీ లోని సమస్యలను పరిష్కరించుకుంటూ కాలనీ ప్రగతి వైపుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ, నూతన అధ్యక్షులు నరేందర్ గౌడ్, కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, బిసు వెంకటేష్, రామకృష్ణ, వెంకట్ రెడ్డి, శ్రీధర్, నాగభూషణం,శివ పాటిల్, నర్సింహా, కృష్ణ రెడ్డి,ముప్పిడి నర్సింహా, మల్లేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బొంగునూరి కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న..

### కొలన్ హన్మంత్ రెడ్డి, నేతలకు శుభాకాంక్షలు



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 12 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి పుట్టిన రోజు సందర్బంగా, వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి (గోపాల్) పద్మ రావు, అమరా ముత్యం రెడ్డి, 128 డివిజన్ అధ్యక్షులు పండరి రావు, 129 డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, రమేష్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానం

**అందజేసిన నియోజకవర్గం ప్రజలు**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 12 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలు పలు ఆహ్వానాలను అందజేశారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజకు ఆహ్వానిస్తూ ...

**ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు & ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆహ్వానం**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 12 :** ఎమ్మెల్సీ శంభీపూర్ కార్యాలయంలో, ఎమ్మెల్యే కార్యాలయంలో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కు చెందిన శ్రీనివాస్ నగర్ శ్రీ ధర్మ శాస్త్ర ఆలయ ఛైర్మెన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ సర్పంచ్ & మాజీ కౌన్సిలర్ అర్కల అనంత స్వామి,సీనియర్ నాయకులు రమేష్, నాయకులు దశరథ్, రవి, లిబ్యా యాదగిరి మరియు వారి కుమారుడు బ్యా వివేక్ (కన్నె స్వామి)వారు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద కలిసి నిజాంపేట్ అంబేద్కర్ విగ్రహం వద్ద రేపు అనగా 13-11-2025 సా 06:00 గంటలకు జరిగే అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమనికి ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందచేశారు.

# ఐకెపి కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

**రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలో ఐకెపి కేంద్రాన్ని వెంటనే ప్రారంభించి, ధాన్యం కొనుగోలు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నరహరి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షులు మాలోత్ వినోద్ మాట్లాడుతూ, మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి అక్కడ వచ్చిన రైతులకు కనీస అవసరాలు లేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని, తాగునీరు, కరెంటు, అకాల వర్షాలకు ధాన్యం పై కప్పే పట్టాలు సరిపడలేక అదేవిధంగా మార్కెట్ యార్డ్ మొత్తం కూడా కంప చెట్ల, పిచ్చి మొక్కలు, రాళ్లు రప్పలతో రైతులకు ధాన్యం ఎక్కడ పోసుకోవాలో తెలవక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంటాలు వేసిన ధాన్యానికి రావలసిన అమౌంట్ తో పాటు బోనస్ ను కలిపి కూడా వెంటనే వచ్చే విధంగా అధికార యంత్రాంగం ప్రయత్నాలు చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ వసతులు సరిగా లేకపోవడం వలన రైతులు మిల్లర్స్ వద్దకు వెళ్తే మిల్లర్స్ వారందరూ సిండికేట్ ఉండి నిన్న ఒక్కరోజే రూ. 150 నుంచి రూ.200 లు తగ్గించడం జరిగిందని అన్నారు. కాబట్టి ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు వెంటనే మిల్లర్స్ మరియు సహకార కేంద్రాల వారితో మాట్లాడి, రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని అన్నారు. లేని పక్షంలో రైతులందరి సమీకరించి పెద్ద ఎత్తున సమరసిల పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి, దయానంద్, ఖాజా మొహిద్దిన్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు డ్రగ్స్ ఒద్దు బ్రో..అవగాహన కార్యక్రమం

- **రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు డ్రగ్స్ ఒద్దు బ్రో..అవగాహన కార్యక్రమం ఏడాక్టర్. గోవింద రెడ్డి.**



**నేటి సాక్షి: కర్నూలు నవంబర్ 12 :** కర్నూలు లో జరిగిన మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం కి ముఖ్య అతిథిగా డాక్టర్. గోవింద రెడ్డి గారు. విచ్చేయడమైనది. విద్యార్థులు మరియు మరియు ఇతరత్రా సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్.గోవింద రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు చిన్న వయసులోనే మద్యానికి బానిసై, తమ జీవితాలను సగంలోనే నాశనం చేసుకుంటున్నారు. తమ తల్లి తండ్రులు చెప్పిన విధంగా చెప్పినట్టు చదువుకొని మన దేశానికి మన రాష్టానికి మంచి పేరు తీసుకురావాలి అని. చెప్పారు .అంతేకాకుండా శ్రీనివాసులు యాదవ్ గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ డ్రగ్స్. వల్ల చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నారు. మరియు తనువు చాలిస్తున్నారు. అంతేకాకుండా మద్యం, డ్రగ్స్ వలన యాక్సిడెంట్స్ ఎక్కువ గా ప్రమాదాలకు గురు అవుతున్నారు కాబట్టి. చిన్న వయసులోనే మద్యం కి బానిసలు కావద్దండీ మీ జీవితాలు నాశనం చేసుకోవద్దని మరియు చిన్న వయసులో పెళ్లి ళ్ళు చేసుకొని మీరు మద్యానికి బానిసలు అయి ఏదో జరగరానిది జరిగితే చిన్న వయసులో మిమ్మలి నమ్ముకొని వచ్చిన అడకూతురులకు మీరు దూరమై పోతారు. అంతేకాకుండా మీ శరీరంలో డ్రగ్స్ కి బానిస తత్వం అనేది ఒక చెడు అలవాటు దీని వలన శరీరంలో లివర్ డ్యామేజ్ మరియు గుండె సమస్యలు ఇంకా చాలా రోగాల బారిన పడి చనువు చలిస్తారు కాబట్టి. ఈ డ్రగ్స్ ఒద్దు అనే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమిటి అంటే మద్యానికి డ్రగ్స్ కి దూరంగా ఉ ండి.. మీ తల్లి తండ్రులు చెప్పిన విధంగా చదువుకొని మీరు మీ ఉన్నత స్థానం లో ఎదుగుతారని కోరుకుంటున్నాను అని శ్రీనివాసులు యాదవ్ గారు కొన్ని సూచనలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతం గా జరిగింది.

# ఆల్ ఇండియా ఓపెన్ కరాటే పోటీలలో బంగారు పతకాలు



- **జగిత్యాలలో శివవీధి లో గల అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు ఆల్ ఇండియా ఓపెన్ కరాటే పోటీలలో బంగారు పతకాలు**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** క్రీడలు విద్యార్థులకు వినోదాన్ని కలిగిస్తాయని మరియు క్రీడలలో పాల్గొనడం ద్వారా విజయం సాధించే పద్ధతులను తెలుసుకుంటామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక శివవీధిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా ప్రణాళికలను రూపొం దిస్తున్నామని మరియు విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రోత్సాహం అందించడంతోపాటు ప్రోత్సాహకాలను కల్పిస్తున్నామని వారు చెప్పారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులు ఇష్టమైనటువంటి రంగాలలో శిక్షణ ఇప్పించాలని మరియు పట్టు సాధించే విధంగా ప్రోత్సాహం అందించాలని సూచించారు. ఈ క్రమంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రాంగణంలో ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు జయకేతనం ఎగురవేయడమే కాకుండా అత్యధిక బంగారు పతకాలను గెలుచుకున్నారని చెప్పారు. బంగారు పతకాలు గెలుచుకునే విద్యార్థుల వివరాలు కే.విగ్నేష్, చంద్ర ఆదిత్య, మన్నన్, మోక్షప్రద, గణేష్ 8 మంది విద్యార్థులు రజత పతకాలు మరియు 7 విద్యార్థులు కాంస్య పతకాలు సాధించారని హర్షం వ్యక్తం చేస్తూ విజేతలందరికీ పుష్పగుచ్ఛాలను అందజేసి భవిష్యత్తులో నిర్వహించబోయే మరిన్ని పోటీలలో అద్భుతమైన విజయాలు నమోదు చేయాలని ఆకాంక్షించారులి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జెట్టక్కను తరిమికొట్టిన ఖానాపూర్ వాసులు

- **'వెళ్లిపో జెట్టక్క... లక్ష్మీదేవి రా!' అంటూ ర్యాలీతో హర్షాతిరేకం**



**నేటి సాక్షి - ఖానాపూర్ ( రాధారపు నర్సయ్య ) :** వింత ఆచారాలు, వినూత్న సంప్రదాయాల ప్రదర్శనకు వేదికైన నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో బుధవారం సాయంత్రం జెట్టక్కను తరిమికొట్టే వేడుక ఘనంగా జరిగింది. గ్రామంలోని చిన్నా పెద్దా అందరూ పాల్గొని పాత దుస్తులు వేసుకుని, చేతుల్లో చీపుర్లు, చాటలతో ఒకరినొకరు కొట్టుకుంటూ గ్రామ శివార్ల వరకు ప్రదర్శనగా వెళ్లారు. "వెళ్ళిపో జెట్టక్క... రా లక్ష్మీదేవి రా...!" అంటూ హర్షధ్వానాలు చేస్తూ జట్టక్కను గ్రామ పొలిమేర దాటి తరిమికొట్టారు. ఈ కార్యక్రమం అంతటా గ్రామవాసులు ఆనందోత్సాహాలతో నిండిపోయారు.

**వింత ఆచారంలో విశ్వాసం!**

స్థానికుల విశ్వాసం ప్రకారం.. సంవత్సరాంతంలో జట్టక్కను గ్రామం నుంచి తరిమికొడితే ఆ గ్రామానికి పట్టిన దుస్థితులు, వ్యాధులు, ఇబ్బందులు తొలగిపోతాయని, వచ్చే ఏడాది సుఖశాంతులు కలుగుతాయని నమ్మకం. అందుకే ప్రతీ సంవత్సరం గ్రామస్తులు పాత దుస్తులు వేసుకొని, చేతుల్లో చీపుర్లు, చాటలతో జట్టక్కను తరిమే ఆచారం పాటిస్తున్నారు.

**సాంప్రదాయంలో సంబురం - ఆచారంలో ఆనందం**

గ్రామస్థులు ర్యాలీగా గ్రామ పొలిమేర దాకా చేరుకుని, "జట్టక్క వెళ్లిపో... లక్ష్మీదేవి రా" అంటూ నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఆ తర్వాత గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సాంప్రదాయ పూజలు నిర్వహించారు. గ్రామానికి పట్టిన "జెట్టక్క" దూరమై, ఏడాదంతా సుఖశాంతులు నెలకొంటాయని ఆనందోత్సాహాలతో చెప్పుకుంటూ ప్రజలు ఇళ్లకు చేరుకున్నారు.

# న్యాయం కోసం కార్మికుల భిక్షాటన



- **ఎన్నికలపై హైకోర్టు నోటీసులు**
- **యాజమాన్యం మొండి వైఖరిపై కార్మిక సంఘాలు నిరసన**
- **వేడెక్కిన సిర్పూర్ పేపర్ మిల్లు వివాదం**

**నేటి సాక్షి.కొమరం భీం, ఆసిఫాబాద్ ప్రతినిధి నవంబర్ 12** :కాగజ్నగర్ పట్టణంలో. తెలంగాణ పరిశ్రమలకు ప్రతీకగా నిలిచిన సిర్పూర్ పేపర్ మిల్లు రాష్ట్రంలోనే ఏకైక మిల్లు ఇప్పుడు న్యాయం కోసం పోరాడుతున్న కార్మికుల భిక్షాటన వేదికగా మారింది. సిర్పూర్ పేపర్ మిల్లు కార్మికులు మళ్లీ వీధుల్లోకి దిగారు.ఎన్నాళ్లకో ఎదురుచూసిన గుర్తింపు ఎన్నికలు అడ్డంకులు ఎదుర్కొంటుండటంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాజమాన్యం మొండి వైఖరితో హైకోర్టును ఆశ్రయించడంతో, కార్మికుల ఆశలు మరోసారి నీరసించాయి. హైకోర్టు నుంచి కార్మిక సంఘాలకు నోటీసులు రావడంతో మిల్లు పరిసరాల్లో ఉద్రిక్తత నెలకొంది. ఎన్నికల అధికారి, లేబర్ శాఖ డీసీఎల్ రాజేశ్వరి నవంబర్ 3లోగా కార్మికుల జాబితా పంపిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికుల్లో సంతోషం నెలకొంది. కానీ ఇప్పుడు.మూడు నెలలకే యాజమాన్యం మారిన ధోరణి వారిలో నిరాశను కలిగించింది. ప్రస్తుతం మిల్లు కార్మికులు నెలకు రూ.15,000 నుండి రూ.17,000 వేతనాలతో జీవితాన్ని నెట్టుకొస్తున్నారు. అయితే ఎన్నికల వ్యవహారం కోర్టులోకి వెళ్లడంతో వేతనాల చెల్లింపులో జాప్యం తలెత్తిందని కార్మిక సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. తమ హక్కుల కోసం తాము సమకూర్చుకున్న చందాలతోనే కోర్టు వ్యయాలు భరిస్తున్నామని, న్యాయం కోసం చివరి వరకు పోరాడుతామని సంఘ నాయకులు స్పష్టం చేశారు. కోర్టు తమకు న్యాయం చేస్తుందనే నమ్మకం ఉందని తెలిపారు. నిరసనకు గాను కార్మిక సంఘాలు బుధవారం వర్కర్స్ గేట్ ఎదుట భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. కార్మికుల కష్టాలు, హక్కుల కోసం ఈ పోరాటం కొనసాగుతుందని నాయకులు తెలిపారు. ప్రభుత్వం, యాజమాన్యం, లేబర్ శాఖ మూడూ నిశ్శబ్దంగా ఉ ండటం పట్ల కార్మికులు విసుగెత్తుతున్నారు. ఎన్నికలు, హక్కులు, వేతనాలు అన్నీ కోర్టు చుట్టూ తిరుగుతున్న ఈ పరిస్థితిని కాగజ్ నగర్ చరిత్రలో మరో మచ్చ గా కార్మికులు అభివర్ణిస్తున్నారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఈర్ల, సతీష్, నగరం గణపతి, శ్యామ్ రావు, రాజేష్ యాదవ్, రాజమోగాలి, శంకర్, కార్మికులు పాల్గొన్నారు